PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 132 | విజయవాడ, మంగళవారం 13 డిసెంబర్ 2022 | 6 + 8 పేజీలు వెల : 5. 50

Vol No | Vijayawada, Tuesday 13 December 2022 | Rs



తుపాన్ బాధితుల పట్ల ఉదారంగా వ్యవహరించండి

కలెక్టర్లకు సిఎం జగన్ ఆదేశం



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న సిఎం జగన్మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో తుఫాన్ బాధితులపట్ల కలెక్టర్లు ఉదారంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారు. తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో సోమవారం తుపాన్ నష్టాలపై జిల్లాల కలెక్టర్లతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంట నష్టం సర్వేలో అధికారులు మానవతా దృక్పథంతో వ్యవహరించాలన్నారు. సర్వేను తక్షణం ప్రారంభించాలన్నారు. ధాన్యం రంగుమారినా, తడిసినా కొనుగోలు చేయలేదన్నమాట ఎక్కడా రాకూడదని అన్నారు. ధరకూడా తగ్గించకుండా కొనుగోలు చేయాలన్నారు. రైతులు బయట అమ్ముకుంటామంటే వారికి అక్కడ కూడా ధర వచ్చేలా చూడాలన్నారు. దీనికి అధికారులు బాధ్యత తీసుకోవాలన్నారు. పంటలు దెబ్బతిన్నచోట మళ్లీ పంటలు వేసుకునేందుకు 80 శాతం సబ్సిడీతో విత్తనాలు అందించాలని ఆదేశించారు. పంటలు దెబ్బతిన్న ప్రతిరైతుకూ సబ్సిడీ విత్తనాలను అందించాలన్నారు. ఎక్కడైనా ఇళ్లు ముంపునకు గురైతే ఆ కుటుంబాలకు రెండువేల రూపాయలతోపాటు, రేషన్‌ను అందించాలని సూచించారు. ప్రభుత్వం పట్టించుకోలేదనే మాట ఎక్కడా రాకూడదన్నారు. పట్టణాలు, పల్లెలతో సంబంధం లేకుండా ఈ సహాయాన్ని బాధితులందరికీ అందించాలని ఆదేశించారు. వారం రోజుల్లో సహాయక చర్యలు అన్నీ పూర్తికావాలన్నారు. ఎక్కడైనా పశువులకు నష్టం జరిగినా ఆ పరిహారం కూడా సత్వరమే అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, సిఎస్ డాక్టర్ కెఎస్ జవహర్ రెడ్డి, పట్టణాభివద్ధిశాఖ స్పెషల్ సిఎస్ వై.శ్రీలక్ష్మి, సిసిఎల్ఏ జి సాయిప్రసాద్, ఇంధనశాఖ స్పెషల్ సిఎస్ విజయానంద్, జలవనరులశాఖ ముఖ్యకార్యదర్శి శశి భూషణ్‌కుమార్, వైద్య ఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి ఎంటి కృష్ణబాబు, వ్యవసాయశాఖ ముఖ్యకార్యదర్శి వై మధుసూదన్‌రెడ్డి, పౌరసరఫరాలశాఖ కమిషనర్ హెచ్ అరుణ్‌కుమార్, రవాణాశాఖ కార్యదర్శి పిఎస్ ప్రద్యుమ్న, వ్యవసాయశాఖ కమిషనర్ సి హరికిరణ్, డిజాస్టర్ మేనేజిమెంట్ డైరెక్టర్ బిఆర్ అంబేద్కర్ హాజరయ్యారు.



బోగస్ ఓట్లపై కఠిన చర్యలు

- టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓట్ల నమోదులో అవకతవకలు
- కేంద్ర ఎన్నికల కమిషన్‌కు పిడిఎఫ్ ఎమ్మెల్సీల ఫిర్యాదు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్‌లో వచ్చేఏడాది మార్చిలో జరగబోయే ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల ఓట్ల నమోదులో భారీ ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయని పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. సోమవారం కేంద్ర ఎన్నికల సంఘం కార్యాలయంలో డిప్యూటీ ఎన్నికల కమిషనర్ హిరదేశ్ కుమార్‌ను ఎమ్మెల్సీలు విఠపు బాలసుబ్రహ్మణ్యం, షేక్‌సాబ్జీ, కత్తి నరసింహారెడ్డి కలిసి వినతిపత్రం అందజేశారు. బోగస్ ఓట్ల నమోదుకు సంబంధించిన ఆధారాలతో సహా వివరాలను అందించారు. వేలాది బోగస్ ఓట్లు నమోదు చేశారని, వాటిని తొలగించి, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు. నిజాయితీగా పనిచేసిన అనంతపురం, నెల్లూరు డిఇఒలను అకారణంగా బదిలీ చేశారని ఎన్నికల కమిషన్‌కు తెలిపారు. కడప డిఇఒ ఖాళీ సర్టిఫికెట్లపై చేసిన సంతకాలు, రెండు రకాల డిఇఒ సీల్లు, 20 ఏళ్లు, 25 ఏళ్లలోపు వారు, టీచర్లు కానివారిని సైతం ఓటర్లుగా కౌంటర్ సైను చేసివున్న ఆధారాలను సమర్పించారు. ప్రైవేటు ఓట్ల నమోదులో ఇపిఎఫ్, జీతాల చెల్లింపు, యుడైస్, జ్ఞానభూమి, ఎఐటిసి వైబ్‌సైట్‌లోని వివరాలకు భిన్నంగా వేల ఓట్లు నమోదు చేశారని పేర్కొన్నారు. పలు ఆధారాలు పరిశీలించిన మీదట తగిన చర్యలు తీసుకుంటామని ఎన్నికల కమిషన్ అధికారులు హామీ ఇచ్చారు.

తీవ్రమైన దుర్మార్గాలకు పాల్పడుతున్నారు : విఠపు బాలసుబ్రహ్మణ్యం

ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల నమోదులో తీవ్రమైన దుర్మార్గాలకు పాల్పడుతున్నారని, ఆ వివరాలను ఎన్నికల సంఘానికి తెలియజేశామని శాసనమండలి పిడిఎఫ్ పక్షనేత విఠపు బాలసుబ్రహ్మణ్యం తెలిపారు. ఎన్నికల కమిషన్ అధికారులను కలిసిన అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. మూడేళ్ల సర్వీస్ ఉండాలనే నిబంధనతో సంబంధం లేకుండా ఓట్లు నమోదు చేసుకుంటున్నారని చెప్పారు. ఒక్కో ఉపాధ్యాయుడి పేరుతో పది చోట్ల ఓట్లు నమోదు చేస్తున్నారని, ఒక్కో పాఠశాలలో పది మంది ఉపాధ్యాయులుంటే, 60 నుంచి 70 ఓట్లు నమోదు చేశారని విమర్శించారు. ఏ పద్ధతి, ఏ నిబంధన లేకుండా ఓట్లు నమోదు చేస్తున్నారని, అర్హతలు కూడా ఉండకుండా ఓట్లు ఎలా నమోదు చేస్తారని ప్రశ్నించారు. నమోదైన ఓట్లను అధికారులు పరిశీలించటం లేదని విమర్శించారు. ఆన్‌లైన్‌లో తెల్లకాగితాన్ని జతచేసి ఓటు నమోదు చేసినా ఓటరుగా పరిగణిస్తున్నారని అన్నారు. గతంలో ఒక్కో నియోజకవర్గంలో 20 వేల మంది ఉపాధ్యాయులు ఓటర్లుగా ఉంటే, ఇప్పుడు ఏకంగా 35 వేల నుంచి 40 వేల మంది ఓటర్లు నమోదయ్యారని విమర్శించారు. నియోజకవర్గంలో పట్టభద్రులు రెండు లక్షలకు లోపు ఉంటే, ఇప్పుడు ఐదు లక్షలు మిగతా 2లో

మైత్రీ మూవీ మేకర్స్ కార్యాలయాలపై ఐటి దాడులు

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

ప్రముఖ సినీ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ కార్యాలయాలు, భాగస్వాముల ఇళ్లపై ఆదాయపు పన్ను (ఐటి) శాఖ అధికారులు దాడులు చేశారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ వెంకటగిరి ప్రాంతంలోగల కార్యాలయంతోపాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని 15 ప్రాంతాల్లోని మైత్రీ కార్యాలయాల్లో సోమవారం ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. ఉదయం పది గంటల ప్రాంతంలో మొదలైన సోదాలు రాత్రి వరకూ కొనసాగుతూనే ఉన్నాయి. సినీ నిర్మాతలు యలమంచలి రవి, నవీన్ ఎర్నేని నివాసాల్లో కూడా ఐటి సోదాలు నిర్వహించింది. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ గతంలో శ్రీమంతుడు, జనతా గ్యారేజ్, రంగస్థలం, సర్కారు వారి పాట, పుష్ప, రంగస్థలం, ఉప్పెన, డియర్ కామ్రేడ్ వంటి బ్లాక్ బస్టర్ చిత్రాలను నిర్మించింది.

ప్రస్తుతం వాల్తేరు వీరయ్య, వీరసింహారెడ్డి, పుష్ప 2, ఉస్తాద్ భగత్‌సింగ్ వంటి భారీ బడ్జెట్ చిత్రాలను నిర్మిస్తోంది. ఐటి చెల్లింపులకు సంబంధించి భారీ వ్యత్యాసం రావడంతో మైత్రీ మూవీ మేకర్స్‌పై ఐటి అధికారులు దృష్టి సారించినట్లు ప్రచారం జరుగుతోంది. చిత్ర నిర్మాణాలకు సంబంధించిన పన్ను చెల్లింపులు, తదితర అంశాలపై వివిధ పత్రాలను పరిశీలించారు. ఖాతాల నిర్వహణలో సంస్థ భారీగా అవకవతవకలకు పాల్పడినట్లు ఐటి అధికారులు గుర్తించినట్లు తెలిసింది.



విద్య, వైద్య రంగాలకు 6% నిధులు కేటాయించాలి

- పథకాల బడ్జెట్‌లో కోత విధించడం మోడీకి తగదు
- ఆశావర్కర్ల బహిరంగసభలో కెఎస్ లక్ష్మణరావు
- విజయనగరంలో భారీ ప్రదర్శన



విజయనగరంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న ఆశా వర్కర్లు

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ స్థూల జాతీయ ఉత్పత్తి (జిడిపి)లో ఆరు శాతం నిధులను విద్య, వైద్య రంగాలకు కేటాయించాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష అభియాన్, ఎన్ఆర్‌హెచ్ఎం, జాతీయ ఉపాధి చట్టం వంటి పథకాల బడ్జెట్‌లో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కోతలు విధిస్తోందని విమర్శించారు. ఉద్యోగులు, నిరుద్యోగులు, స్కీమ్ వర్కర్లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. వీరందరి సమస్యలపై శాసనమండలిలో చర్చించి వాటి పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతామన్నారు. ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 4వ మహాసభ విజయనగరంలో సోమవారం ప్రారంభమైంది. తొలుత రైల్వేస్టేషన్ నుంచి మయూరి కూడలి, టాంక్‌బండ్ రోడ్డు, బాలాజీ జంక్షన్ మీదుగా గురజాడ కళాక్షేత్రం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. విజయనగరం, శ్రీకాకుళం, విశాఖ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో వర్కర్లు సిఐటియు జెండాలు చేతబట్టి మిగతా 2లో

గ్రామ వార్డు సచివాలయాల శాఖకు చట్టబద్ధత

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గ్రామ వార్డు సచివాలయాలశాఖకు చట్టబద్ధత కల్పిస్తూ సోమవారం రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. ఆర్డినెన్స్ నెంబరు 15/2022కు గవర్నర్ ఈనెల 5న సంతకం చేయగా సోమవారం ప్రభుత్వం గెజిట్ జారీచేసింది. ప్రజలకు ఇంటి వద్దకే ప్రభుత్వ పథకాలందేలా గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ పనిచేస్తోంది. ఇక్కడి సిబ్బంది పంచాయతీ రాజ్, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖల పరిధిలో ఉన్న సచివాలయాల ద్వారా 540 రకాల సేవలందించనున్నారు. మ్యుటేషన్లు, సవరణలు, ల్యాండ్ టైటిల్స్, ఇంటిగ్రేటెడ్, ఇన్‌కమ్, ఫ్యామిలీ మెంబరు సర్టిఫికెట్, కంప్యూటరైజ్డ్ అడంగల్, ఓబిసి సర్టిఫికెట్లు, వ్యవసాయ భూములకు నీటిపన్నుల చెల్లింపులు, ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్, విద్యుత్ బిల్లులు, ఎఫ్‌లైన్ ధరకాస్తులు, రైస్ కార్డుల మంజూరు, సదరం సర్టిఫికెట్లు, ఇసుక బుకింగ్, ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్ల రిజిస్ట్రేషన్స్, వితంతు, వృద్ధాప్య పింఛన్ల పంపిణీ వంటి సేవలతో పాటు సిటిజన్ సర్వీసులను ప్రస్తుతం అందిస్తున్నారు. సచివాలయ వ్యవస్థను 2019 జిఓ ఎంఎస్ నెంబరు 110 పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ తేదీ 19.07.2019 జిఓ ఎంఎస్ నెంబరు 217, జిఓ ఎంఎస్ నెంబరు 217మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ తేదీ 20.07.2019, జనరల్ అడ్మినిస్ట్రేషన్ జిఓ 156 తేదీ 21.12.2019 ద్వారా సచివాలయాల వ్యవస్థను ప్రభుత్వం ప్రవేశపెట్టింది.



హోదా లేదు... పోలవరం కాదు



- పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చేది లేదని, పోలవరం ప్రాజెక్టు ఇప్పుడప్పుడే పూర్తయ్యే అవకాశం లేదని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. సోమవారం నాడు పార్లమెంటులో రెండు వేరువేరు సందర్భాల్లో ఈ విషయాలు ప్రస్తావనకు వచ్చింది. సభ్యులు అడిగిన ప్రశ్నలకు విడివిడిగా సమాధానాలిచ్చిన ఆ శాఖల మంత్రుల ఈ మేరకు స్పష్టం చేశారు. రాజ్యసభలో ఎంపి పిల్లి సుభాష్ చంద్రబోస్ అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో కేంద్ర ప్రణాళిక శాఖ సహాయమంత్రి రావు ఇంద్రజిత్ సింగ్ ప్రత్యేకహోదా అసలు ఉనికిలోనే లేదని చెప్పారు. కొండ ప్రాంతాలు, తక్కువ జనాభా, గిరిజన జనాభా, సరిహద్దు రాష్ట్రాలు, ఆర్థిక, మౌళిక సదుపాయాల్లో వెనుకబాటు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సాధ్యం కాకపోవడం వంటి కారణాలు, ప్రత్యేక పరిస్థితుల రీత్యా గతంలో జాతీయ అభివృద్ధి మండలి (ఎన్‌డిసి) కొన్ని రాష్ట్రాలకు ప్రత్యేక హోదా ఇచ్చిందని తెలిపారు. అయితే 14వ ఆర్థిక సంఘం జనరల్ కేటగిరీ రాష్ట్రాలు, ప్రత్యేక హోదా రాష్ట్రాల మధ్య పన్నుల పంపిణీకి ఎలాంటి వ్యత్యాసం చూపలేదని అన్నారు. 14వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు ప్రత్యేక హెూదా ఉనికిలో లేదని అన్నారు. పోలవరంపై ఎంపిలు కనకమేడల రవీంద్ర కుమార్, పిల్లి సుభాష్ చంద్రబోసు అడిగిన ప్రశ్నలకు జవాబిస్తూ షెడ్యూల్ ప్రకాంం మార్చి పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యే అవకాశ ంలేదనికేంద్ర జలశక్తి సహాయ మంత్రి బిశ్వేశ్వర్ తుడు అన్నారు. పోలవరం ప్రాజెక్టు కోసం ఇప్పటికే రూ. 13,226.04 కోట్లు చెల్లించామని, ఇంకా చెల్లించాల్సిన మొత్తం రూ. 2,441.86 కోట్లు మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు.

అధిక నిర్వహణ వ్యయంతోనే వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు నష్టాలు

అధిక నిర్వహణ వ్యయంతోనే వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు నష్టాలు వస్తున్నాయని కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి ఫగ్గన్ సింగ్ కులస్తే అన్నారు. ఎంపి జివిఎల్ నరసింహారావు అడిగిన ప్రశ్నకు ఇచ్చిన లిఖిత పూర్వక సమాధానంలో తక్కువ అమ్మకాలు, ముడి సరుకు ధర ఎక్కువ, నిర్వహణ పెట్టుబడి లోటు, అధిక వడ్డీల భారం, జాతీయ, అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితుల వల్ల వైజాగ్ స్టీల్‌ప్లాంట్ నష్టాల్లో ఉందని తెలిపారు.

ఎస్ఎఫ్ఐ జాతీయ మహాసభకు సర్వం సిద్ధం




- నేడు పీపుల్స్ ప్లాజా వద్ద బహిరంగసభ
- హాజరు కానున్న మాణిక్ సర్కార్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

హైదరాబాద్‌లో మంగళవారం నుంచి శుక్రవారం వరకు జరగనున్న భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) అఖిల భారత 17వ మహాసభకు హైదరాబాద్ నగరం ముస్తాబైంది. బహిరంగ సభ జరిగే నెక్లెస్ రోడ్, ట్యాంక్‌బండ్ ప్రాంతమంతటినీ సుందరంగా తీర్చిదిద్దారు. మహాసభ వేదికైన ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని ఠాగూర్ ఆడిటోరియంతో పాటు వర్సిటీ అంతటా విద్యార్థి అమరవీరుల ఫొటోలను ఏర్పాటుచేశారు. మంగళవారం ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని ప్రసాద్ ఐమ్యాక్స్ వద్ద విద్యార్థుల ప్రదర్శన, అనంతరం పీపుల్స్‌ప్లాజా వద్ద బహిరంగసభ జరగనుంది. ప్రధాన వక్తగా త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ హాజరవుతారు. ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు విపి సాను అధ్యక్షతన నిర్వహించే ఈ బహిరంగసభలో వక్తలుగా ఎస్ఎఫ్ఐ జాతీయ ప్రధాన కార్యదర్శి మయూక్ బిస్వాస్, జాతీయ గర్ల్స్ కన్వీనర్ దీప్సితా ధర్, ఉపాధ్యక్షులు దీనిత్‌డెంటా, కార్యదర్శివర్గ సభ్యులు నితీష్ నారాయణ్, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, టి నాగరాజు పాల్గొని ప్రసంగిస్తారు. సాయంత్రం ఐదు గంటలకు ఓయూలోని ఠాగూర్ ఆడిటోరియంలో ప్రతినిధుల సభను జస్టిస్ కె చంద్రు ప్రారంభిస్తారు. ఈ మహాసభల్లో విద్యారంగం, విద్యార్థుల సమస్యలు, మోడీ ప్రభుత్వం అనుసరిస్తోన్న విధానాలపై ప్రధానంగా చర్చ జరగనుంది. ప్రతినిధులు వాటిపై చర్చించి పలు తీర్మానాలను చేసి భవిష్యత్తు కార్యాచరణను రూపొందిస్తారు. అమరులను స్మరించుకుంటూ ఏడు భాషల్లో స్వాగత ద్వారాలు, తెలంగాణ సాయుధ పోరాటాన్ని గుర్తు చేస్తూ బురుజును ఆహ్వాన సంఘం ఏర్పాటు చేసింది.

కిడ్నీ కొంటామంటూ 16 లక్షలు స్వాహా

- సైబర్ నేరగాళ్ల మాయాజాలం
- గుంటూరులో మోసపోయిన బాలిక



ప్రజాశక్తి- గుంటూరు జిల్లా ప్రతినిధి

కిడ్నీ పేరుతో ఆన్‌లైన్‌లో జరిగిన భారీ మోసం ఆలస్యంగా వెలుగు చూసింది. పదహారేళ్ల బాలిక అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని ఆన్‌లైన్ చీటర్లు రూ.16 లక్షలు కాజేశారు. సోమవారం జరిగిన స్పందన కార్యక్రమలో బాధితురాలు, ఆమె తల్లిదండ్రులు కలిసి గుంటూరు జిల్లా ఎస్‌పి ఆరీఫ్ హఫీజ్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో, ఈ విషయం వెలుగులోకి వచ్చింది. పోలీసులకు అందిన ఫిర్యాదు ప్రకారం... గుంటూరు జిల్లా ఫిరంగిపురం గ్రామానికి చెందిన యామినీ అనే అమ్మాయి హైదరాబాద్‌లో నర్సింగ్ చేస్తోంది. ఆమె తండ్రి రామ్మోహనరావు తన పొలం అమ్మగా వచ్చిన డబ్బులతో బంగారు ఆభరణాలు చేయించారు. తరువాత ఇల్లు కట్టుకుందామని భావించి వాటిని బ్యాంకులో తనఖా పెట్టి రుణం తీసుకున్నారు. తండ్రి బ్యాంకు ఖాతా ఎటిఎం కార్డు కుమార్తె వద్దనే ఉంది. తల్లిదండ్రులకు తెలియకుండా ఈ కార్డు ద్వారా సుమారు రూ.రెండు లక్షలను యామిని డ్రా చేసి వాడుకుంది. ఈ డబ్బులను తిరిగి అడుగుతారని భావించిన ఆమె ఎలా తీసుకురావాలో తెలియక ఇంటర్‌నెట్‌లో సెర్చ్ చేసింది. కిడ్నీ అమ్మితే ఏడు కోట్ల రూపాయలు ఇస్తామన్న యాడ్ కనిపించింది. ఆ నంబరుకు ఫోన్ చేసింది. దీంతో, ఆన్‌లైన్ మోసగాళ్లు యామినిని ట్రాప్ చేశారు. మొదట పది వేల రూపాయలను ఖర్చుల కోసం ఆమె ఫోన్ పే చేసింది. అనంతరం వారు ఫేక్ ఆన్ లైన్ ఖాతా ఓపెన్ చేసి మూడున్నర కోట్ల రూపాయలను ఆమె ఖాతాలో జమచేసినట్టు స్క్రీన్ షాట్ ఫేక్ మెసెజ్ పంపారు. ఆ డబ్బులు తీసుకోవాలంటే ఇతర ఖర్చులు, పన్నులు చెల్లించాలంటూ వివిధ రూపాల్లో ఆన్‌లైన్ ద్వారా రూ.16 లక్షలను ఆమె నుంచి కొల్లగొట్టారు. అనుమానం రాకుండా ఉండేందుకు జాగ్రత్తలు తీసుకున్నారు. కిడ్నీ ఇవ్వడానికి ఢిల్లీ రావాలని చెప్పారు. దీంతో, యామిని గత నెలలో ఢిల్లీ కూడా వెళ్లింది. అక్కడ సైబర్ నేరగాళ్లు ఆమె కంటపడకుండా ఫోన్‌లోనే మాట్లాడి ఫలానా ఆస్పత్రి వద్ద ఉన్నామని తెలిపారు. ఆ ఆస్పత్రి ఎక్కడో తెలియక రైలులో ఆమె తిరిగి ఢిల్లీ నుంచి వచ్చేసింది. తాను మోసపోయానని ఆ తర్వాత తెలుసుకుంది. వాడుకున్న డబ్బు కోసం యామినిపై తల్లిదండ్రులు ఒత్తిడి చేశారు. దీంతో, తట్టుకోలేక ఇంట్లో నుండి వెళ్లిపోయి తన స్నేహితురాలి ఇంటికి చేరింది. తల్లిదండ్రులు వస్తున్నారని తెలుసుకుని కంచికచర్లలో బస్సు దిగిపోయింది. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కంచికచర్లలో బాలిక మిస్సింగ్ కేసు నమోదైంది. అనంతరం యామిని జాడ తెలుసుకున్న పోలీసులు ఆమెను విచారించారు. దీంతో, అసలు విషయం బయటపడింది. కంచికచర్ల పోలీసుల సూచనల మేరకు తల్లిదండ్రులు యామినిని తీసుకొని గుంటూరు ఎస్‌పి కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. సైబర్ నేరం కింద కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

హైకోర్టు స్టాఫ్‌పై కోర్టు ధిక్కరణ కేసు మూసివేత

ప్రజాశక్తి-అమరావతి

కోర్టు ఆదేశాలను అమలుచేయని హైకోర్టు సిబ్బంది, అధికారులపై సుమోటో కోర్టు ధిక్కార పిటిషన్‌పై విచారణ కేసును హైకోర్టు మూసివేసింది. హైకోర్టు రిజిస్ట్రార్ (జుడీషియల్) ఆలపాటి గిరిధర్, విఆర్ఎస్ పొందిన మరో రిజిస్ట్రార్ ఎన్.మురళీధర్‌రావు. సెక్షన్ ఆఫీసర్లు, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్లు, డిప్యూటీ సెక్షన్ ఆఫీసర్, ఎగ్జామినర్, అసిస్టెంట్‌గా చేసే వారంతా బేషరతుగా క్షమాపణలు చెప్పిందున వారిపై కోర్టు ధిక్కార కేసును మూసేస్తున్నట్లు జస్టిస్ బి.దేవానంద్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఒక ఉద్యోగికి ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేగా పదోన్నతి ఇవ్వాలన్న ఉత్తర్వులు అమలు కాలేదని కమిషనర్ ఆఫ్ సర్వే సెటిల్‌మెంట్ ల్యాండ్ రికార్డ్స్‌పై కోర్టు ధిక్కార పిటిషన్ దాఖలైంది. ప్రతివాదులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది.

రిజిస్ట్రీ ప్రతివాదులకు నోటీసులు పంపకపోవడాన్ని న్యాయమూర్తి తీవ్రంగా పరిగణించి సుమోటో కోర్టు ధిక్కార చర్యగా పరిగణించి విచారణ చేపట్టారు. పలు పోస్టులు ఖాళీగా ఉన్నందున పని ఒత్తిడి ఉందని, జరిగిన పొరపాటుకు క్షమాపణ చెప్పారని, దీంతో కోర్టు ధిక్కార పిటిషన్‌పై విచారణ మూసేస్తున్నట్లు ప్రకటించింది. ఈ తీర్పు ప్రతిని సిజె ముందుంచాలన్నారు.

సిపిఎం నేత నిమ్మగడ్డకు ఘన నివాళి

ప్రజాశక్తి - మంగళగిరి, రూరల్ (గుంటూరు)

గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గంలో సమితి అధ్యక్షులుగా, మండల అధ్యక్షులుగా, ఎమ్మెల్యేగా పనిచేసి మంగళగిరి ప్రాంత అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన నిమ్మగడ్డ రామ్మోహనరావు 15వ వర్ధంతి సభను మంగళగిరి నియోజకవర్గ పరిధిలో ఆయన స్వగ్రామం కృష్ణాయపాలెం, మంగళగిరి, కాజాలో సోమవారం నిర్వహించారు. ఆయన విగ్రహానికి, చిత్రపటాలకు కాజాలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు, కార్యదర్శివర్గ సభ్యులు ఈమని అప్పారావు, మంగళగిరిలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ఎస్ చెంగయ్య, కృష్ణాయపాలెంలో రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మంగళగిరి నియోజక వర్గంలో ప్రాథమిక పాఠశాలల నిర్మాణం, వంతెనలు, రోడ్లు, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం లాంటి ఎన్నో అభివృద్ధి పనులు చేశారన్నారు. పేదల ఇళ్ల స్థలాల కోసం పోరాటాలు నిర్వహించారని తెలిపారు. ఎమ్మెల్యేలుగా ఖరీదైన ప్రాంతంలో ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇస్తే తనకు అవసరం లేదని, వీటిని పేదలకు ఇవ్వాలని త్యాగపూరితంగా వదిలేశారన్నారు. నిమ్మగడ్డ ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని కోరారు.

తుపాన్ బాధిత రైతులను ఆదుకోవాలి : పవన్ కళ్యాణ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మాండౌస్ తుపాన్‌తో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, పండించిన ధాన్యం కళ్లాల్లో తడిసిపోవడంతో నానిపోతుందని గుండె భారంగా మారుతోందని జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తుపాన్ తాకిడితో చిత్తూరు, కర్నూలు, ప్రకాశం, గుంటూరు, కృష్ణ, ఉభయగోదావరి ప్రాంతాల్లో లక్షలాది ఎకరాల్లో వరి పంట నీటిపాలైందని తెలిపారు. గత వ్యవసాయ సీజన్‌కి సంబంధించి ధాన్యం బకాయిలు రూ.320 కోట్లకు పైగా ఉన్నాయని, రైతులు ఆర్థికంగా ఇబ్బందుల పాలవుతుంటే ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని నిలదీశారు. అధికార పార్టీ ప్రజాప్రతినిధులు ఎందుకు పట్టించుకోవడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలని పవన్‌కళ్యాణ్ కోరారు. తేమశాతం పేరుతో రైతులను ఇబ్బందుల పాల్జేస్తుంటే ప్రజాప్రతినిధులు రైతులకు ఎందుకు ధైర్యం చెప్పడం లేదని ఆయన ప్రశ్నించారు.

ప్రమాదంలో మానవ మనుగడ

- పాఠశాల స్థాయి నుండే పర్యావరణంపై అవగాహన
- యార్లగడ్డ శ్రీరాముల స్మారక ఉపన్యాసంలో ఫ్రెడ్రిక్ విలియం ధర్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

భవిష్యత్తరాలను దృష్టిలో వుంచుకొని ప్రకృతిని పరిరక్షించుకునేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని, లేని పక్షంలో మానవ మనుగడ ప్రమాదంలో పడుతుందని, దీనిపై పాఠశాల స్థాయినుండే అవగాహనను పెంపొందించాలని ధర్మవన నేచర్ ఆర్క్ వ్యవస్థాపకులు ఫ్రెడ్రిక్ విలియం ధర్ తెలిపారు. సోమవారం విజయవాడలో జీవ వైవిధ్య పరిరక్షణ, పర్యావరణ పర్యాటకం అనే అంశంపై ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్, మా లక్ష్మి గ్రూప్ ఆధ్వర్యంలో ప్రముఖ విద్యావేత్త నిమ్మల యార్లగడ్డ శ్రీరాముల స్మారకోపన్యాసానికి ఫ్రెడ్రిక్ విలియం ధర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పర్యావరణం ఇప్పటికే దెబ్బతింటున్నది. జీవం, జీవజాలాన్ని నాశనం చేసుకుంటూపోతే భవిష్యత్ తరాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని అన్నారు. ఇప్పుడే మేల్కొనకపోతే మానవ మనుగడే ప్రమాదంలోకి పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నష్టాన్ని నివారించేందుకు ప్రతిఒక్కరూ పర్యావరణంతో నిరంతరం అనుబంధాన్ని కలిగి వుండాలన్నారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ డాక్టర్ కె.హేమచంద్రారెడ్డి, మా లక్ష్మి గ్రూప్ వ్యవస్థాపకులు యార్లగడ్డ హరిశ్చంద్రప్రసాద్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ కార్యదర్శి డాక్టర్ సివి శ్రీరామ్ మాట్లాడారు. వాతావరణ సమతుల్యతను సాధించేందుకు మొక్కలు నాటడమే పరిష్కారమని అన్నారు. ఇందు కోసం విరివిగా మైదానప్రాంతాల్లో చెట్లునాటడంతోపాటు అడవులు నరికివేత జరగకుండా చూడాలన్నారు. హైబ్రీడ్ విత్తనాల అవసరం వున్నప్పటికీ విత్తన పరిరక్షణలో సాంప్రదాయకతను కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజయవాడ మాజీ మేయర్ జంధ్యాల శంకర్, ఫ్లీచ్ ఇండియా సిఇఓ ఈమని శివనాగిరెడ్డి, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ సభ్యులు ఆలపాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఉపాధి బిల్లుల చెల్లింపులపై స్టే

ప్రజాశక్తి, అమరావతి

ఉపాధి హామీ పథకం కింద చేసిన పనుల బిల్లులను 12 శాతం వడ్డీతో చెల్లించాలని సింగిల్ జడ్జి ఉత్తర్వుల అమలును నిలిపివేస్తూ డివిజన్ బెంచ్ స్టే ఆదేశాలు జారీ చేసింది. ఉపాధి పనుల్లో భారీగా అక్రమాలు జరిగాయని, బిల్లుల చెల్లింపుల అంశంపై సమగ్ర విచారణ చేయాల్సివుందని చీఫ్ జస్టిస్ పీకే మిశ్రా, జస్టిస్ ఎన్.జయసూర్యలతో కూడిన డివిజన్ బెంచ్ సోమవారం ప్రకటించింది. ఉపాధి బిల్లుల బకాయిలు చెల్లించేలా ఆదేశాలివ్వాలని సుమారు వెయ్యి రిట్లు దాఖలు అవ్వగా, గత ఏడాది అక్టోబర్‌లో సింగిల్ జడ్జి 12 శాతం వడ్డీతో తక్షణమే బకాయిలు చెల్లించాలని ఆదేశించారు. ఈ ఉత్తర్వులను సమీక్ష చేయాలన్న ప్రభుత్వ రివ్యూ పిటిషన్లను కొట్టేయడాన్ని తప్పుపడుతూ పంచాయతీరాజ్ ముఖ్య కార్యదర్శి అప్పీల్ పిటిషన్ దాఖలు చేశారు. ఉపాధి హామీ పథకం పేరుతో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని, బిల్లులు చెల్లిస్తే చేయని పనులకు బిల్లుల చెల్లింపులు చేసినట్లు అవుతుందని అడ్వొకేట్ జనరల్ ఎస్.శ్రీరామ్, ప్రభుత్వ ప్లీడర్ వి. కిరణ్‌లు వాదించారు. 1800 కేసుల్లో అసలు చెల్లింపులు జరిగాయన్నారు. పనులు చేసేందుకు మెటీరియల్ సరఫరా చేసిన వారు నష్టపోతున్నారని, బిల్లులు చెల్లింపునకు ఉత్తర్వులు ఇవ్వాలని లాయర్ జి. వెంకటేశ్వర్లు ప్రతివాదన చేశారు. వాదనల తర్వాత హైకోర్టు సమగ్ర విచారణ చేయనున్నందున స్టే ఉత్తర్వులు ఇస్తున్నట్లు ప్రకటించింది. విచారణను ఈ నెల 19కి వాయిదా వేసింది.

ఉద్రిక్తంగా డివైఎఫ్ఐ ఆందోళన

- పోలీస్ అభ్యర్థులకు వయోపరిమితి పెంచాలంటూ చలో డిజిపి కార్యాలయానికి పిలుపు
- నాయకుల అరెస్టు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో



డివైఎఫ్ఐ నాయకులను బలవంతంగా అరెస్టుచెస్తున్న పోలీసులు

పోలీస్ శాఖలో పోస్టుల భర్తీకి ఇటీవల విడుదల చేసిన నోటిఫికేషన్‌లో అభ్యర్థుల వయోపరిమితి ఐదేళ్లకు పెంచాలని డిమాండ్ చేస్తూ డివైఎఫ్ఐ, నిరుద్యోగుల ఆధ్వర్యంలో చలో డిజిపి కార్యాలయం ముట్టడి కార్యక్రమం ఉద్రిక్తంగా మారింది. వయోపరిమితి పెంచి అభ్యర్థులకు న్యాయం చేయాలని విజయవాడలోని అప్సర థియేటర్ నుంచి ధర్నా చౌక్‌వద్దకు డివైఎఫ్ఐ నాయకులు, నిరుద్యోగులు ర్యాలీగా బయలుదేరారు. లెనిన్ సెంటర్ బ్రిడ్జిపై ర్యాలీగా వచ్చిన వారిని పోలీసులు అడ్డగించారు. బలవంతంగా అరెస్టులు చేసేందుకు ప్రయత్నించడంతో నాయకులు ప్రతిఘటించారు. దీంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వై రాము, జి రామన్నతో పాటు పలువురిని పోలీసులు బలవంతంగా అరెస్టు చేశారు. వారిని గవర్నర్‌పేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సాయంత్రం విడుదల చేశారు. అరెస్టయిన వారిలో డివైఎఫ్ఐ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి కృష్ణ, ఎన్ నాగేశ్వరరావు, గుంటూరు, కృష్ణాల కార్యదర్శులు కృష్ణకాంత్, టి బాజీ ఉన్నారు. ఈ ఆందోళనకు మద్దతు తెలిపేందుకు వచ్చిన ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పి రాజేంద్రబాబు, ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు గోవిందరాజును కూడా పోలీసులు అరెస్టు చేశారు.

ఈ సందర్భంగా రామన్న, రాము విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 6,510 ఎస్ఐ, కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసిందని, కానిస్టేబుల్ అభ్యర్థులకు వయోపరిమితి 24, ఎస్ఐ అభ్యర్థులకు 27 ఏళ్లకే ఉండటంతో నిరుద్యోగ అభ్యర్థుల్లో ఆందోళన మొదలైందని చెప్పారు. 2018 తరువాత ఇప్పటి వరకు పోలీస్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయలేదని పేర్కొన్నారు. రాష్ట్రప్రభుత్వం వయోపరిమితి ఐదేళ్లు పెంచితే తమకు న్యాయం జరుగుతుందని అభ్యర్థులు కోరుతున్నారని చెప్పారు. ఈ అంశంపై రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్, ఆర్‌డివో కార్యాలయాల ముందు శాంతియుతంగా నిరసన తెలిపి డిమాండ్లతో కూడిన వినతిపత్రాలను అందించామన్నారు. రాష్ట్ర హోంశాఖ మంత్రి తానేటి వనిత, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డికి వినతిపత్రాలు అందించినా ప్రభుత్వం నుంచి స్పందన లేదన్నారు. దీంతో నిరుద్యోగుల్లో ఆందోళన మొదలైందని తెలిపారు. డివైఎఫ్ఐ పిలుపు నేపథ్యంలో డిజిపి కార్యాలయం వద్ద కూడా పోలీసులు పెద్దసంఖ్యలో మోహరించారు. అటువైపు ఎలాంటి వాహనాలను మధ్యాహ్నం వరకు అనుమతించలేదు.

అరెస్టులను ఖండించిన సిపిఎం

వయోపరిమితి ఐదేళ్లు పెంచాలని సామరస్యంగా నిరసన తెలియజేసేందుకు వెళుతున్న నాయకులను, నిరుద్యోగ అభ్యర్థులను అరెస్టు చేయడాన్ని సిపిఎం రాష్ట్ర కమిటీ ఖండించింది. తక్షణమే వారిని భేషరతుగా విడుదల చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు డిమాండు చేశారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో ఉన్నత చదువులు చదువుకుని ఉద్యోగాలు లేక లక్షలాది మంది యువతీ యువకులు నిరుద్యోగులుగా ఉన్నారని పేర్కొన్నారు. అనేక ఏళ్లుగా ప్రభుత్వాలు ఉద్యోగావకాశాలు కల్పిస్తాయనే ఆశతో ఎదురు చూస్తూ వయోపరిమితి కూడా దాటిపోతోందని పేర్కొన్నారు. ఎస్ఐ, కానిస్టేబుల్ వయోపరిమితి ఐదేళ్లకు పెంచాలని ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా అనేక రూపాల్లో నిరసన తెలిపారని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా తగిన న్యాయం చేస్తామని చెబుతూ హామీలు కురిపిస్తూ నిరుద్యోగులను మోసం చేస్తోందని విమర్శించారు. విసుగు చెందిన యువతీ యువకులు నిరసన తెలియజేయడానికి వేలాది మంది విజయవాడకు వస్తుండగా మధ్యలోనే పోలీసులు అడ్డుకొని వెనక్కి పంపించారని పేర్కొన్నారు. కొంతమంది అభ్యర్థులు ధర్నా చౌక్‌లో తమ నిరసన తెలియజేయడానికి వెళుతున్న వారిని అక్రమంగా అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారని పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్రప్రభుత్వం సమస్య తీవ్రతను గమనించి తక్షణమే ఎస్ఐ కానిస్టేబుల్ అభ్యర్థుల వయో పరిమితిని పెంచాలని, ప్రభుత్వ పోస్టులను భర్తీ చేయడానికి వెంటనే నోటిఫికేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఎమ్మెల్సీ అనంతబాబు బెయిల్ రద్దు చేయించాలి : కెవిపిఎస్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో : డ్రైవర్ సుబ్రమణ్యం హత్యకేసులో నిందితుడైన ఎమ్మెల్సీ అనంతబాబును రక్షించేందుకు ప్రభుత్వం పనిచేస్తోందని కెవిపిఎస్ విమర్శించింది. అనంతబాబుకు ఇచ్చిన బెయిల్‌ను రద్దుచేసేలా రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో అప్పీల్ చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఓ నల్లప్ప, ఆండ్ర మాల్యాద్రి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అనంతబాబును కాపాడేం దుకే ప్రభుత్వం చార్జ్‌షీట్ దాఖలు వేయకుండా జాప్యం చేసిందన్నారు. అనంతబాబుకు బెయిల్‌రావడం పట్ల రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, తక్షణం రద్దు చేయించాలని డిమాండ్ చేశారు. డ్రైవర్ సుబ్రమణ్యం తల్లి పిటిషన్‌ను విచారణకు స్వీకరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

విద్యారంగ పరిరక్షణకు పోరాటాలు

ఎస్ఎఫ్ఐ అఖిల భారత ఉపాధ్యక్షులు వినీష్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్



నూతన జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి) పేరుతో ప్రభుత్వ విద్యను నాశనం చేసే విధంగా విద్యారంగాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పనంగా కట్టబెట్టడానికి కేంద్రం ప్రయత్నిస్తోందని, దీనికి వ్యతిరేకంగా విద్యారంగాన్ని కాపాడుకోవడం కోసం విద్యార్థులు పోరాటాలకు సిద్ధం కావాలని ఎస్ఎఫ్ఐ అఖిల భారత ఉపాధ్యక్షులు వినీష్, కమిటీ సభ్యులు ఆదర్శ్ అన్నారు. మంగళవారం నుంచి హైదరాబాద్‌లో జరగనున్న ఎస్ఎఫ్ఐ అఖిలభారత మహాసభ సందర్భంగా కేరళ నుంచి ప్రారంభమైన అమరవీరుల పతాక యాత్ర సోమవారం కర్నూలు జిల్లా డోన్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా పట్టణంలోని సమైక్యాంధ్ర కట్ట వద్ద విద్యార్థులతో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో వినీస్ , ఆదర్శ్ ,కేరళ రాష్ట్ర ఉపాధ్యక్షులు అక్షయ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ సహాయ కార్యదర్శి అబ్దుల్లా, నంద్యాల జిల్లా కార్యదర్శి ఎ.నిరంజన్ మాట్లాడారు. దేశంలో ఒక విద్యార్థి చదవాలంటే కొన్ని లక్షల రూపాయలు వెచ్చించాల్సి వస్తోందని, పేదవానికి విద్య దూరమయ్యే ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. విద్యారంగాన్ని వ్యాపారీకరణ, కాషాయీకరణ, కార్పొరేటీకరణ చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఎన్ఇపి అమలు చేస్తోందన్నారు. ఈ విధానానికి వ్యతిరేకంగా విద్యారంగాన్ని అభివృద్ధి చేయడం కోసం అఖిల భారత మహాసభ నిర్వహించుకోబోతున్నామని, విద్యార్థులంతా ఈ మహాసభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి లక్ష్మణ్, అబ్దుల్లా, ఉపాధ్యక్షులు సాయి, ఉదయ్ , డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్, యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎం.వెంకట సుబ్బారెడ్డి, డివైఎఫ్ఐ, ఐద్వా నాయకురాలు పాల్గొన్నారు.

2015 హైకోర్టు తీర్పు అమలు

- పంచాయతీరాజ్ కమిషనరుకు యూనియన్ వినతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గ్రామ పంచాయతీ కార్మికుల ఉపాధికి ప్రమాదం తెస్తున్న టెండర్ల విధానాన్ని నిలిపేసి 2015-హైకోర్టు తీర్పు (డబ్ల్యు.పి.నెంబరు 8828/2015 తేదీ02.04.2015)ను అమలు చేయాలని ఎపి గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం పంచాయతీరాజ్‌శాఖ కమిషనరు కోన శశిధర్‌కు యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.వెంకట్రామయ్య, కె.ఉమామహేశ్వరరావు వినతిపత్రం సమర్పించారు. గ్రామ పంచాయితీ కార్మికులను టెండర్లతో సంబంధం లేకుండా విధుల్లో కొనసాగించాలంటూ హైకోర్టు పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, అన్ని జిల్లాల కలెక్టర్లు, డిపిఓలకు డైరెక్షన్ ఇచ్చిందని వినతిపత్రంలో పేర్కొన్నారు. హైకోర్టు డైరెక్షన్‌ను చిత్తూరు, అనంతపురం జిల్లాల్లో అమలు చేస్తుండగా, మిగిలిన జిల్లాల్లో నేటికీ అమలు చేయకుండా కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. తిరుపతి జిల్లా డిపిఓ 30.11.22న ఆర్‌ఓసి నెంబరు 1021/2022ను జారీ చేసి, ఇందులో 551 జిఓను పొందుపరచారని తెలిపారు. టెండర్ల అమలుకు మాత్రమే జిఓ 551ను వినియోగిస్తూ, అదే జీఓలో కార్మికులకు కనీస వేతనాలు, గుర్తింపు కార్డులు, ఇపిఎఫ్, ఇఎస్ఐ అమలు చేయాలని ఉన్నప్పటికీ వాటిని అమలు చేయడం లేదని కమిషనరు దృష్టికి తీసుకెళ్లారు. పంచాయతీ రాజ్ కమిషనరు ఈ విషయంలో జోక్యం చేసుకుని కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, గుర్తింపు కార్డులు, కనీస వేతనాలు, ఇపిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యాలను కల్పించాలని విజ్ఞప్తి చేశారు.



బహిరంగ సభలో మాట్లాడుతున్న లక్ష్మణరావు

విద్య, వైద్య రంగాలకు 6% నిధులు కేటాయించాలి

మొదటి పేజి తరువాయి

సాగించిన ఈ ప్రదర్శనతో విజయనగరం ఎర్రబారింది. అనంతరం యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.పోసమ్మ అధ్యక్షతన గురజాడ కళా క్షేత్రం వద్ద జరిగిన బహిరంగ సభలో లక్ష్మణరావు ప్రసంగించారు. ఆశా కార్యకర్తలంతా అంగన్‌వాడీలను, ఢిల్లీలో సుదీర్ఘ పోరాటం చేసిన రైతులను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఢిల్లీ కేంద్రంగా సుమారు ఏడు లక్షల మంది రైతులు 450 రోజులపాటు చేసిన పోరాటం వల్ల కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గి మూడు వ్యవసాయ నల్ల చట్టాలను ఉపసంహరించుకోక తప్పలేదని తెలిపారు. అంగన్‌వాడీలను గుర్రాలతో తొక్కించిన చంద్రబాబు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చిందని గుర్తు చేశారు. ఆశా కార్యకర్తలు పనిచేస్తున్న ఎన్ఆర్‌హెచ్ఎం సహా వివిధ స్కీములకు 75 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చేవని, మోడీ అధికారంలోకి వచ్చాక 60 శాతానికి కుదించారని తెలిపారు. మతం పేరుతో ప్రజలను చీలుస్తోన్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ఉద్యోగులు, స్కీమ్ వర్కర్లు, అవుట్ సోర్సింగ్, ప్రైవేటు ఉద్యోగుల మధ్య అనైక్యత సృష్టిస్తోందన్నారు. వీరంతా ఐక్యంగా ఉంటే ప్రభుత్వాల మెడలు వంచి, సమస్యలు పరిష్కరించుకోవడం సాధ్యమవుతుందని తెలిపారు. అధికారంలోకి వస్తే స్కీమ్ వర్కర్లు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తానని చెప్పిన జగన్మోహన్‌రెడ్డి ప్రస్తుతం వారి పట్ల అణిచివేత ధోరణి ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. అదే స్థాయిలో ఉద్యమాలు కూడా ఊపందుకున్నాయన్నారు. స్కీమ్ వర్కర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతామని తెలిపారు. ఉద్యోగ భద్రత, కనీస వేతనాల కోసం ఐక్య ఉద్యమం చేపట్టాలని పిలుపునిచ్చారు.

ఆశాల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే ఊరుకోం : కె ధనలక్ష్మి

ఆశా కార్యకర్తల మనోభావాలను, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తే ఊరుకునేది లేదని ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మి హెచ్చరించారు. కోవిడ్ సమయంలో ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవలందించినా కనీసం గుర్తించకపోవడం తగదన్నారు. వేతనాలు పెంచకుండా శాలువాలు కప్పి, పూలదండలు వేస్తే ఆశా కార్యకర్తల ఆకలి బాధలు తీరుతాయా? అని ప్రశ్నించారు.

ఎన్నో పోరాటాల ఫలితంగానే ఆశా కార్యకర్తలు ప్రస్తుతం రూ.10 వేల వేతనం పొందుతున్నారని, ఎవరి దయాదాక్షిణ్యాల వల్ల వచ్చింది కాదని తెలిపారు. ఒకే దేశం, ఒకే పన్ను అంటున్న కేంద్ర ప్రభుత్వం కార్మికులందరికీ ఒకే విధంగా కనీస వేతనాలు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఉద్యోగుల మాదిరిగా పని చేయించుకుని, వేతనాలు, సెలవులు, ఇతర సదుపాయాలకు వచ్చేసరికి సేవకులుగా చిత్రీకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశా కార్యకర్తలను కూడా ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ, ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.సుధారాణి, సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.శంకర్రావు, కె.సురేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు టివి రమణ మాట్లాడారు.

ఉగాది నుంచి ఫ్యామిలీ డాక్టర్..

- రూ.120 కోట్లతో కర్నూలు, కడపలో క్యాన్సర్ ఆస్పత్రులు : మంత్రి విడదల రజని

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వచ్చే ఉగాది నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని అమలులోకి తీసుకొస్తామని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని తెలిపారు. ప్రతి మండలానికి ఒక వాహనం ఏర్పాటు చేసేలా ప్రయత్నిస్తున్నామని, ఇప్పటికే అన్ని జిల్లాల్లో ట్రయిల్ రన్ నిర్వహించామని చెప్పారు. గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో నాట్కో కెన్సర్ చికిత్సా కేంద్రంలో దాతలు గడ్డిపాటి కస్తూరిదేవి, రామ్మోహనరావు, శివరామకృష్ణ అందజేసిన కోటి రూపాయల విలువగల మామోగ్రఫీ పరికరాన్ని మంత్రి రజని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ ఈ పరికరం ద్వారా మహిళల్లో బ్రెస్టు కేన్సర్ నిర్ధారణ పరీక్షలు సులువుగా చేయవచ్చని తెలిపారు. రాష్ట్రంలో తొలి సారిగా ఈ పరికరం గుంటూరులో ఏర్పాటు చేశారన్నారు. రూ.120 కోట్లతో కర్నూలు, కడప జిల్లాలలో కేన్సర్ ఆసుపత్రులను నిర్మిస్తున్నామని తెలిపారు. ఆరోగ్యశ్రీలో దాదాపు 400 రకాల చికిత్సలు చేర్చామని ఇందుకోసం రూ.వెయ్యి కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. విశాఖలోనూ కేన్సర్ చికిత్స ఇచ్చేందుకు హోమి బాబా ఆసుపత్రితో ఒప్పందం చేసుకున్నామన్నారు.

బోగస్ ఓట్లపై కఠిన చర్యలు


మొదటి పేజి తరువాయి

దాటిపోయారని వివరించారు. ఇంత మంది ఉపాధ్యాయులు, పట్టభద్రులు ఉన్నట్టుండి ఎక్కడి నుంచి వచ్చారని ప్రశ్నించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ అభ్యర్థులు ప్రైవేట్ విద్యాసంస్థల యజమానులు కావడంతో భారీ ఎత్తున అక్రమాలు జరిగాయని, అధికారులపై ఒత్తిడి తెస్తున్నారని విమర్శించారు. అధికార పార్టీ నేతల మాట వినలేదని నెల్లూరు, అనంతపురం డిఇఒలను మధ్యలోనే బదిలీ చేశారని చెప్పారు. వారి స్థానంలో కొత్త డిఇఒలు వచ్చి, విచ్చలవిడిగా ఓట్ల నమోదుపై సంతకాలు చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణతో సహా ఇతర ఏ రాష్ట్రాల్లోనూ ఇలాంటి పరిస్థితి లేదని, దీనికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. ఎన్నికల కమిషన్ సంబంధిత అధికారులను పిలిచి తమ ఫిర్యాదులోని ప్రతి అంశాన్ని నమోదు చేసుకున్నారని, స్పష్టమైన ఆదేశాలు ఇస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ సమస్యను వదిలిపెట్టేది లేదని, పరిష్కారం కాకపోతే పోరాటాన్ని వివిధ స్థాయిల్లో మరింత ముందుకు తీసుకెళ్తామని హెచ్చరించారు. ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో బోగస్ ఓట్లను నమోదు చేశారని విమర్శించారు. కడపలో సాయిబాబా ప్రైవేట్ విద్యా సంస్థలో 13 మంది ఉపాధ్యాయులుంటే, 78 ఓట్లు నమోదయ్యాయని తెలిపారు. ఖాళీ పేపర్లపై కడప డిఇఓ సంతకాలు చేసిన వివరాలను, 18, 19 ఏళ్ల వయసున్న వారిని పట్టభద్రులుగా నమోదు చేయడాన్ని, ఆధారాలతోసహా ఇసికి వివరించామని చెప్పారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మాట్లాడుతూ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ముగిసే వరకు వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి, ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. సమస్య పరిష్కారం కాకపోతే, ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలతో కలిసి పోరాడతామని హెచ్చరించారు.

రూ.23,985 కోట్ల పెట్టుబడులు

- రూ.8,800 కోట్లతో కడప స్టీలు ప్లాంటు
- అదానీ గ్రీన్ ఎనర్జీకి లైన్ క్లియర్
- సిఎం అధ్యక్షతన ఎస్ఐపిబి సమావేశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో



కడప స్టీల్ ప్లాంట్‌తో సహా రాష్ట్ర వ్యాప్తంగా రూ.23,985 కోట్లతో ప్రాజెక్టులు పెట్టేందుకు స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు(ఎస్ఐపిబి) గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కడప జిల్లాలో రూ.8,800 కోట్లతో జెఎస్‌డబ్ల్యు ఏర్పాటు చేయనున్న స్టీల్‌ప్లాంట్ ప్రతిపాదనలనూ ఆమోదించింది. తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయంలో సోమవారం సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు (ఎస్ఐపిబి) సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అదానీ గ్రీన్ ఎనర్జీ, షిర్డీసాయి ఎలక్ట్రికల్స్ ఏర్పాటు చేయనున్న పంప్డ్ హైడ్రోస్టోరేజీ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ కడప జిల్లా సున్నపురాళ్లపల్లెలో జెఎస్‌డబ్ల్యు స్టీల్ లిమిటెడ్ రెండు విడతల్లో రూ.8,800 కోట్ల పెట్టుబడి పెడుతుందని, మొదటి విడతగా రూ.3,300 కోట్ల వెచ్చిస్తుందని అన్నారు. వీలైనంత త్వరగా ప్లాంట్ పనులు ప్రారంభమయ్యేలా చూడాలని, వెనుకబడ్డ రాయలసీమ ముఖచిత్రాన్ని మార్చే ప్రక్రియలో ఇదొక గొప్ప ప్రయత్నమని సిఎం పేర్కొన్నారు. స్టీల్ ప్లాంట్ ద్వారా అనేక అనుబంధ పరిశ్రమలు వస్తాయని, తద్వారా రాయలసీమ ప్రాంతంలో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు. 1600 మెగావాట్ల పంప్డ్ హైడ్రో స్టోరేజీ పవర్ ప్రాజెక్టుకు ఎస్ఐపిబి గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో పాటు రూ.6,330 కోట్ల పెట్టుబడి అదాని గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ పెట్టుబడులకూ ఆమోదం తెలిపింది. దీనివల్ల ప్రత్యక్షంగా నాలుగు వేలమందికి ఉపాధి కలుగనుందని తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పెదకోటలో వేయి మెగావాట్లు, అనకాపల్లి, విజయనగరం జిల్లాల పరిధిలో రైవాడవద్ద 600 మెగావాట్ల ప్రాజెక్టులను 2024 నుండి నాలుగేళ్లలోగా పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. రూ.8,855 కోట్ల హైడ్రోస్టోరేజీ ప్రాజెక్టుకు ఎస్ఐపిబి ఆమోదం తెలిపింది. ఎర్రవరం, సోమశిల వద్ద రెండు ప్రాజెక్టులను షిర్డీసాయి ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ ఏర్పాటు చేయనుంది. దీనిద్వారా 2100 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ఎర్రవరం వద్ద 1200 మెగావాట్ల ప్రాజెక్టు, సోమశిల వద్ద 900 మెగావాట్ల ప్రాజెక్టులను 2023 జులైలో ప్రారంభించి విడతల వారీగా 2028 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ సమావేశంలో మంత్రులు బూడి ముత్యాలనాయుడు, బుగ్గన రాజేంద్రనాథ్, గుడివాడ అమర్నాథ్, కాకాణి గోవర్ధన్‌రెడ్డి, పరిశ్రమలశాఖ స్పెషల్ సిఎస్ కరికాల వలవన్, వాణిజ్యపన్నులశాఖ స్పెషల్ సిఎస్ రజత్‌భార్గవ, సిసిఎల్ఎ సాయిప్రసాద్, ఇంధనశాఖ స్పెషల్ సిఎస్ కె.విజయానంద్, జిఎడి స్పెషల్ సిఎస్ కె.ప్రవీణ్‌కుమార్, జలవనరులశాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్, ఆర్థికశాఖ కార్యదర్శి కెవివి సత్యనారాయణ, రవాణాశాఖ కార్యదర్శి ప్రద్యుమ్న పాల్గొన్నారు.

यूनियन बैंक ऑफ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
भारत सरकार का उपक्रम | భారత ప్రభుత్వ రంగ సంస్థ
आन्ध्रा ఆంధ్రా | कार्पोरेशन కార్పొరేషన్

అజిత్‌సింగ్ నగర్ బ్రాంచి
డోర్ నెం.77-1/1-3ఎ, ప్రకాష్‌నగర్, విజయవాడ, ఎపి-520012. ఫోన్: 0866-2400171
E-mail: ubin0802239@unionbankofindia.bank

ఈ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అజిత్‌సింగ్ నగర్ బ్రాంచి, విజయవాడ, అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు నోటీసు ఇచ్చి తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతల నుండి ది.29.06.2022 వరకు రావలసిన బకాయి మొత్తము రూ.25,67,217.50/- (అక్షరాలా ఇరవై ఐదు లక్షల అరవైఏడు వేల రెండు వందల పదిహేడు రూపాయలు మరియు యాభై పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అజిత్‌సింగ్ నగర్ బ్రాంచి, విజయవాడ వారిచే ఇ-వేలం అమ్మకం ద్వారా ది.11.01.2023న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరుతేది, రిజర్వు ధర, ధరావత్తు మొత్తము ఈ క్రింది విధముగా ఉన్నవి.

ఋణగ్రహీత వివరములు: 1) శ్రీ బలుగూరి వెంకటేశ్వరరావు, తండ్రి : నరసయ్య, డి.నెం. 43-107/1-2ఎ, కనకదుర్గ నగర్, అజిత్‌సింగ్ నగర్, విజయవాడ-520015. 2) శ్రీమతి బలుగూరి శ్రీ వెంకట పద్మావతి, భర్త: వెంకటేశ్వరరావు, డి.నెం. 43-107/1-2ఎ, కనకదుర్గ నగర్, అజిత్‌సింగ్ నగర్, విజయవాడ - 520015. 3) శ్రీ ఉమామహేశ్వరరావు, తండ్రి : వెంకటేశ్వరరావు, డి.నెం. 43-107/1-2ఎ, కనకదుర్గ నగర్, అజిత్‌సింగ్ నగర్, విజయవాడ-520015.

స్థిరాస్తి వివరాలు
విజయవాడ, ముత్యాలంపాడు, అంబాపురం రోడ్డు దగ్గర, ఆంధ్రపత్రిక ఎంప్లాయిస్ కాలనీ, ఎదుటి డోర్ నెం. 43-107/1-107, అసెస్ట్ నెం. 139665, ఆర్.ఎస్.నెం.5/1, ప్లాట్ నెం. 98 వద్ద 272 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ నివాస స్థలము. **హద్దులు: తూర్పు:** 33 అ॥ వెడల్పు గల మున్సిపల్ రోడ్డు, **దక్షిణం:** టి.యం. శేషశయన రామ్‌నాయుడు గారికి చెందిన ప్లాట్ నెం. 97, **పడమర:** వి.దేవరాజు ఇతరులకి విక్రయించిన ప్లాట్ నెం.78, **ఉత్తరం:** వి. దుర్గారావు గారికి చెందిన ప్లాట్ నెం. 99.

రిజర్వుధర: రూ.78,00,000/-; ధరావత్తు ధర : రూ.7,80,000/-; బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం https://www.ibapi.in మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్: www.unionbankofindia.co.in నందు చూడగలరు. అధీకృత అధికారి / ఛీఫ్ మేనేజర్ గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తి పై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం Mail ID: ubin0802239@unionbankofindia.bank లలో సంప్రదించవచ్చు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/ రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 30 రోజుల అమ్మకం నోటీసు
చెల్లించవలసిన బకాయిలను పూర్తిగా చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదీన ఈ-వేలం అమ్మకం నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీత / సహాబాధ్యతగల వారికి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6) రూలు 9(1) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

ప్రదేశం : విజయవాడ
తేది : 08-12-2022

సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,
అజిత్‌సింగ్ నగర్ బ్రాంచి, విజయవాడ

यूनियन बैंक ऑफ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
भारत सरकार का उपक्रम | భారత ప్రభుత్వ రంగ సంస్థ
आन्ध्रा ఆంధ్రా | कार्पोरेशन కార్పొరేషన్

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ,
ఆచార్య నాగార్జున యూనివర్సిటీ క్యాంపస్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522510.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

ఈ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇప్పుడు ఈ ఖాతాలు అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ కు బదలాయించబడినది, అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు నోటీసు ఇచ్చి తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతల నుండి ది.31.05.2018 వరకు రావలసిన బకాయి మొత్తము రూ.1,80,16,031.72/- (అక్షరాలా ఒక కోటి ఎనభై లక్షల పదహారు వేల ముప్పై ఒకటి రూపాయలు మరియు డెబ్బైరెండు పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ వారిచే ఇ-వేలం అమ్మకం ద్వారా ది.28.12.2022న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరుతేది, రిజర్వు ధర, ధరావత్తు మొత్తము ఈ క్రింది విధముగా ఉన్నవి.

ఋణగ్రహీత వివరములు: 1) శ్రీమతి ముష్టి సుజాత (యజమానురాలు), భర్త: ముష్టి శ్రీనివాస్, 27-31-3, పాలపర్తివారి వీధి, గవర్నర్‌పేట, విజయవాడ-520002. 2) శ్రీ ముష్టి శ్రీనివాస్ (హామీదారు), 27-31-3, పాలపర్తివారి వీధి, గవర్నర్‌పేట, విజయవాడ-520002.

స్థిరాస్తి వివరాలు
విజయవాడ, గవర్నర్‌పేట, పాత పోస్టాఫీస్ వీధి, పాలపర్తివారి వీధి, వార్డు నెం.10, MW నెం. 23, టియస్ నెం.248బి మరియు 248యస్, యన్‌టియస్ నెం.396, డి.నెం.27-31-3 నందు శ్రీ ముష్టి శ్రీనివాస్ పేరునగల 136.54 చ॥గ॥ విస్తీర్ణముగల స్థలము మరియు అందులోని రెసిడెన్షియల్ డుప్లెక్స్ ఇంటికి సంబంధించిన యావత్తు. **దీనికి హద్దులు: తూర్పు:** ట్రస్ట్ బోర్డ్ ఆనంద ఆశ్రమం; **దక్షిణం:** యస్.లక్ష్మీనారాయణ & అమ్మకందారుని యొక్క ఆస్తి; **పడమర:** మునిసిపల్ కార్పొరేషన్ రోడ్డు; **ఉత్తరం:** ఛారిటీస్ ఆఫ్ అన్న & వస్త్ర యొక్క ట్రస్ట్ బోర్డ్.

రిజర్వుధర: రూ.1,52,00,000/-; ధరావత్తు ధర : రూ.15,20,000/-; బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం https://www.ibapi.in మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్: www.unionbankofindia.co.in నందు చూడగలరు. అధీకృత అధికారి / ఛీఫ్ మేనేజర్ గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తి పై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం Mail ID: arb.vijayawada@unionbankofindia.bank లలో సంప్రదించవచ్చు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/ రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు
చెల్లించవలసిన బకాయిలను పూర్తిగా చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదీన ఈ-వేలం అమ్మకం నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీత / సహాబాధ్యతగల వారికి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6) రూలు 9(1) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

ప్రదేశం : గుంటూరు
తేది : 09-12-2022

సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,
అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ

శ్రీలంక పర్యటనకు భారత నావికాదళపతి

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

భారత నావికాదళపతి ఆర్ హరికుమార్ శ్రీలంక పర్యటనకు సోమవారం బయల్దేరారు. ఆ దేశ ఆహ్వానం మేరకు ఆయన అక్కడకు వెళ్లి పలు రక్షణ సహకార వ్యవహారాలపై స్థానిక అధికారులు, రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం కానున్నారు. ఈ నెల 13 నుంచి 16 వరకూ ఆ దేశంలో పర్యటించి ఆర్మ్‌డ్ ఫోర్సెస్‌కు సంబంధించిన ఎస్టాబ్లిష్‌మెంట్స్‌ను సమీక్ష చేయనున్నారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల అభివృద్ధి, నిరంతరాయంగా జరిగే ఆపరేషన్స్‌పై చర్చించనున్నారు. మిలాన్ విన్యాసాలు, గోవా మారిటైం సదస్సు, అడ్మిరల్స్ కప్ సెయిలింగ్ రెగట్టా వంటి కార్యక్రమాలపైనా మాట్లాడనున్నారు. దేశీయంగా తయారైన ఆఫ్‌షోర్ పెట్రోల్ వెహికల్స్ (ఒపివి), డార్నియర్ యుద్ధ విమానాలను శ్రీలంకకు ఈ ఏడాది ఆగస్టు నుంచి పంపిస్తున్నారు. ఈ నేపథ్యంలో కొన్ని నేవీ ప్రాజెక్టులకు సంబంధించిన ఒప్పందాలూ జరిగే అవకాశాలున్నట్లు నావికాదళం భావిస్తోంది.

బిఆర్ఎస్ మద్దతు అడిగితే ఆలోచిస్తాం

- సజ్జల రామకృష్ణారెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మద్దతు ఇవ్వాలని బిఆర్ఎస్ కోరితే ఏమి చేయాలనే అంశంపై జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచించి నిర్ణయం తీసుకుంటారని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. సోమవారంనాడు తాడేపల్లి సిఎం క్యాంప్ కార్యాలయం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. తమకు రాష్ట్ర ప్రయోజనాలే మొదటి ప్రాధాన్యతని అన్నారు. ఎనిమిదేళ్లు అయినా విభజనపై వివాదాలు ముగియక పోవడం సరికాదని తెలిపారు. తన వ్యాఖ్యల పట్ల రాజకీయం చేయాల్సిన అవసరం లేదని అన్నారు. రాజకీయ పార్టీగా ఎవరు ఎక్కడైనా పోటీ చేయవచ్చని కర్ణాటక, తమిళనాడులలో పోటీ చేసే ఉద్దేశం వైసిపికి లేదన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం, ప్రతిపక్ష పార్టీలను ప్రజలను గమనిస్తున్నారని అన్నారు. చంద్రబాబునాయుడు ట్రాఫిక్ ఎక్కువ వుండే ప్రాంతాల్లో సభలు పెట్టి సైకోలా మాట్లాడుతున్నారని, ధైర్యం వుంటే మైదానంలో బహిరంగసభలను నిర్వహించాలని అన్నారు. పవన్‌కల్యాణ్, చంద్రబాబునాయుడు రోడ్‌షోలపై పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఎక్కడా ఎలాంటి సమస్యా లేదని అన్నారు. భూ సర్వేతో రెవెన్యూ శాఖలో తమ ప్రభుత్వం రైతులకు మేలు జరిగేలా మంచి సంస్కరణలను తీసుకు వస్తోందని, భూముల రీసర్వేపై ప్రతిపక్షాలు విమర్శలు చేయడం సరైందికాదని అన్నారు.

గిరిజన విద్యారంగ సమస్యలపై నిర్లక్ష్యం తగదు

- ఐటిడిఎ వద్ద ఉపాధ్యాయుల ధర్నా
- ప్రభుత్వం స్పందించకపోతే 22న గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టరేట్ కార్యాలయం ముట్టడి : యుటిఎఫ్



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐటిడిఎ వద్ద ధర్నా చేస్తున్న గిరిజన ఉపాధ్యాయులు, యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి- యంత్రాంగం

గిరిజన విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గిరిజన ఉపాధ్యాయులు కదంతొక్కారు. యుటిఎఫ్ ఆధ్వర్యాన రాష్ట్రంలోని ఐటిడిఎల వద్ద సోమవారం ధర్నాలు నిర్వహించారు. అనంతరం ఐటిడిఎ పిఒలకు వినతిపత్రాలు అందజేశారు. సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గిరిజన ప్రాంతాల్లోని విద్యారంగ సమస్యలపై యుటిఎఫ్ ఆధ్వర్యాన గత అక్టోబర్‌లో పాఠశాలల సందర్శన, జీపు జాతాలు జరిగాయి. ఈ సందర్భంగా నాయకుల దృష్టికి వచ్చిన సమస్యలను ప్రభుత్వానికి నివేదించారు. గత నెలలో పాడేరులో రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించారు. అయినా, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడంతో ఐటిడిఎల వద్ద గిరిజన ఉపాధ్యాయులు ధర్నా చేశారు. పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట ఐటిడిఎ గేటు వద్ద ఉపాధ్యాయులు బైఠాయించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధ్యాయుల బకాయి జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. జీతాల కోసం, సమస్యల పరిష్కారానికి పోరాడితే రాష్ట్ర ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తోందన్నారు. గత మూడేళ్లుగా ఒక సమస్య కూడా పరిష్కరించలేదని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జీపు జాతా చేసినప్పుడు అనేక సమస్యలు తమ దృష్టికి వచ్చాయన్నారు. ప్రస్తుత ధరలకనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులను అర్ధాకలితో ఉంచితే నాణ్యమైన విద్య ఎలా సాధ్యమని ప్రశ్నించారు. సిఆర్‌టిలను రెగ్యులర్ చేయాలని, జిఒ నెంబర్ 3కు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించ కపోతే ఈ నెల 22న విజయవాడలోని గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐటిడిఎ వద్ద ధర్నాలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వి.మహేష్, రంపచోడవరం ఐటిడిఎ వద్ద ధర్నాలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ప్రభాకరవర్మ, చింతూరు ఐటిడిఎ వద్ద ధర్నాలో స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌టిఎఫ్‌ఐ) జాతీయ ఉపాధ్యక్షులు ఎన్.అరుణ కుమారి మాట్లాడారు. ప్రభుత్వం, అధికార యంత్రాంగం నిర్లక్ష్యం వల్ల గిరిజన విద్యాలయాల్లో సమస్యలు తిష్ట వేశాయని తెలిపారు. ఆశ్రమ పాఠశాలల్లో వార్డెన్లు, ఎఎన్ఎంలు, కుక్‌లు, కమాటీల నియామకంలో ప్రభుత్వ తాత్సారం తగదన్నారు. భాషా పండిట్లను అప్‌డేట్ చేయడానికి, మాతృభాషా వలంటీర్లను కొనసాగించడానికి, సిఆర్‌టిలను రెన్యువల్ చేయడానికి అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారని విమర్శించారు. డిఇఒ, డివైఇఒ, ఎంఇఒ పోస్టుల్లో గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పించాలని, విద్యార్థుల మెస్ ఛార్జీలు పెంచాలని, కాస్మోటిక్స్ సరఫరా చేయాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, ఆశ్రమ పాఠశాలల్లో హెల్త్ వలంటీర్లను నియమించాలని డిమాండ్ చేశారు.

వేల ఎకరాల్లో నష్టం

- మిరప, వరి, అరటి, పంటలపై తీవ్ర ప్రభావం
- మరో 48 గంటలు అప్రమత్తం : కలెక్టర్లు



నెల్లూరు జిల్లా ఆలూరులో నీటమునిగిన వరి

ప్రజాశక్తి - యంత్రాంగం

మాండూస్ తుపాను నేపథ్యంలో తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప జిల్లాల్లో సోమవారం మోస్తరు నుంచి భారీ వర్షాలు పడ్డాయి. మరో 48 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలని తిరుపతి, చిత్తూరు కలెక్టర్లు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. చిత్తూరు జిల్లా కార్వేటినగరంలో ఈదురుగాలులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షంతో జనజీవనం స్తంభించింది. సురేంద్రనగరం, డిఎంపురం, కెఎం పురం, కొటార్వేడు, గోపిశెట్టిపల్లి, లక్ష్మీరాజపేట పంచాయతీల్లో తీవ్రత అధికంగా ఉండడంతో మిరప, వేరుశనగ పంటలు నీటమునిగాయి. యర్రమరాజుపల్లి, గాజంకి, కెపి అగ్రహారం, జాండ్లపేట గ్రామాల్లో తుపాను దాటికి వేరుశనగ పంట నీట మునిగింది. తుమ్మలచెరువు కాల్వ వరద నీటితో ఉధృతంగా ప్రవహిస్తోంది. రామకుప్పం మండల పరిధిలోని మణీంద్రం పంచాయతీ అత్తికుప్పం గ్రామంలో ఓ ఇల్లు నేలకూలింది. జిల్లాలో ఇప్పటివరకు ఏడు పశువులు, తొమ్మిది దూడలు, 13 గొర్రెలు చనిపోయాయని, 159 గృహాలు దెబ్బతిన్నాయని తిరుపతి కలెక్టర్ తెలిపారు. చిల్లకూరు మండల పరిధిలో దాదాపు రెండు వేల ఎకరాల్లో వరి నారుమళ్లు నీట మునిగాయని వ్యవసాయ అధికారి భవాని చెప్పారు. రేణిగుంట మండలంలోని గుత్తివారిపల్లి పంచాయతీలోని గుత్తివారిపల్లి గ్రామానికి, ఎస్‌సి, ఎస్‌టి కాలనీలకు ఈ నెల ఎనిమిదో తేదీ నుంచి కరెంట్ సౌకర్యం లేక చీకట్లో మగ్గుతున్నారు. కరెంట్ సౌకర్యం పునరుద్ధరించాలని సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. నెల్లూరు జిల్లాలో కందుకూరు, ఉదయగిరి, వరికుంటపాడు ప్రాంతాల్లో శనగ, పొగాకు, పెసర పంటలు నష్టపోయినట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. సుమారు ఐదు వేల ఎకరాల్లో వరి నారుమళ్లు దెబ్బతిన్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఇందుకూరుపేట, టిపిగూడూరు మండలాల్లో అరటి తోటలు దెబ్బతిన్నాయి. కోవూరు, సంగం, బుచ్చిరెడ్డిపాళెం, విడవలూరు, మండలాల్లో రొయ్యలు, చేపల చెరువుల్లో నీరు చేరింది. కడప జిల్లాలోని 20 మండలాల్లోని 134 గ్రామాల్లో 28,592.5 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. వీటిలో వరి పంట కోత దశలోనూ, బుడ్డశనగ పూత దశలో, జొన్న పూత, పిందె దశలో, మినుములు కోతదశలో ఉండడంతో దిగుబడులపై ప్రభావం చూపించే అవకాశం ఉందని పలువురు రైతులు తెలిపారు.

రైతు ఆత్మహత్యాయత్నం

తుపానుతో వరి పంట మొత్తం దెబ్బతినడంతో అప్పులెలా తీర్చాలో తెలియక ఓ రైతు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన ప్రకాశం జిల్లా టంగుటూరు మండలంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. వాసేపల్లిపాడు గ్రామానికి చెందిన దూడల వెంకట్రావు తన మూడెకరాల పొలంతో పాటు మరో పది ఎకరాలు కౌలుకు తీసుకుని వరి పంట సాగు చేశారు. సాగు నిమిత్తం రూ.15 లక్షలు అప్పు చేశారు. మూడు రోజులుగా కురుస్తోన్న వర్షాలతో పంట మొత్తం నీటితో నిండిపోయింది. నేలవాలడంతో పంట మొత్తం నాశనమైంది. పెట్టుబడి కోసం చేసిన అప్పులు తీరే దారిలేక పురుగు మందు తాగారు. గమనించిన కుటుంబసభ్యులు ఆస్పత్రికి తరలించారు.

ఎఐఎస్ అధికారుల జిపిఎఫ్‌కూ గండమే

- ఖాతాలకు జమకాని వాటా నిధులు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

అఖిల భారత సర్వీసు అధికారుల జిపిఎఫ్‌కూడా సమస్యలు తప్పడం లేదు. వారి వాటా నిధులు జిపిఎఫ్ ఖాతాలోకి జమ కావడం లేదని తెలిసింది. ఇదే అంశాన్ని అక్కౌంటెంట్ జనరల్ కార్యాలయం కూడా గుర్తించి, రాష్ట్రానికి లేఖ రాసింది. ఉద్యోగులకే కాకుండా ఐఎఎస్, ఐపిఎస్, ఐఎఫ్‌ఎస్, ఇతర కేంద్ర సర్వీసుల అధికారుల జీతాల నుంచి కూడా సొమ్మును మినహాయించి జిపిఎఫ్‌కు బదలాయించాల్సి ఉంటుంది. అయితే, ఈ పని సక్రమంగా జరగడం లేదు. ఒక ఐఎఫ్‌ఎస్ అధికారి ఖాతా లో 2001 నుంచి కూడా జిపిఎఫ్ ఖాతాలోకి నిధులు బదలాయింపు జరగలేదని తెలిసింది. అప్పటి నుంచి ఏకంగా 20 నెలలకు సంబంధించి ఈ సమస్య నెలకొన్నట్లు తెలిసింది. మిగిలిన అధికారుల జిపిఎఫ్ ఖాతాల పరిస్థితి కూడా ఇదే తరహాలో ఉన్నట్లు సమాచారం. ఇక రాష్ట్ర కాడర్‌లో అత్యంత సీనియర్లయిన, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి హోదాలో, ప్రస్తుత సిఎస్ కన్నా సీనియర్లుగా ఉన్న వారి ఖాతాల పరిస్థితి కూడా అలాగే ఉందని తెలిసింది. ఈ నేపథ్యంలోనే ఎజి కార్యాలయం రాష్ట్రానికి రాసిన ఒక లేఖలో త్వరగా ఈ అంశాలను అధ్యయనం చేసి పరిష్కరించాలని సూచించింది.

పోలీస్ ఉద్యోగాల భర్తీకి వయోపరిమితి పెంచాలి

- టిడిపి ప్రధాన కార్యదర్శి లోకేష్ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పోలీస్ ఉద్యోగాల భర్తీకి గరిష్ట వయోపరిమితి ఐదేళ్లు సడలించాలని టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పోలీస్ నియామకాల బోర్డు ఛైర్‌పర్సన్ మనీష్ కుమార్ సిన్హాకు సోమవారం లేఖ రాశారు. టిడిపి ప్రభుత్వం హయాంలో 2018లో పోలీస్ ఉద్యోగాల భర్తీకి చివరి నోటిఫికేషన్ విడుదలైందని పేర్కొన్నారు. నాలుగేళ్ల విరామం తర్వాత పోలీస్ శాఖ తాజాగా విడుదల చేసిన నోటిఫికేషన్‌లో వయోపరిమితి నిబంధనల వల్ల ఎంతోమంది అనర్హులుగా మారిపోయారని తెలిపారు. పొరుగున ఉన్న తెలంగాణ రాష్ట్రం పోలీస్ శాఖ ఉద్యోగాలకు ఐదేళ్ల గరిష్ట వయోపరిమితి సడలింపులు ఇచ్చిన విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.

వార్తల ప్రచురణపై పర్యవేక్షణ వ్యవస్థ : సీతారాం సూచన

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

పత్రికల్లో ప్రచురించే వార్తలపై పర్యవేక్షణ చేసే ఒక వ్యవస్థ రావాలని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. శ్రీకాకుళంలోని బిఆర్ అంబేద్కర్ కళా వేదికలో సి రాఘవాచారి ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ ఆధ్వర్యాన 'జర్నలిజం మౌలిక సూత్రాలు - విలువలు - ప్రమాణాలు' అనే అంశంపై విలేకరులకు సోమవారం నిర్వహించిన అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడారు. వార్తలు రాసే క్రమంలో కనీసం వివరణ తీసుకోకుండా ఏకపక్షంగా రాయడం సరికాదన్నారు. సమాజానికి దోహదపడే అంశాలపై కాకుండా వ్యక్తిగత జీవితాల్లోకి తొంగిచూస్తున్నాయని, ఇది మంచి పద్ధతి కాదని పేర్కొన్నారు. క్షేత్రస్థాయి పరిశీలన చేయకుండా సామాజిక మాధ్యమాలపై ఆధారపడడం వల్ల ఫేక్ న్యూస్ ప్రచురణకు దారితీస్తోందని అభిప్రాయపడ్డారు. ఒకే వార్తను ఒక్కో పత్రిక ఒక్కో విధంగా రాస్తుండడంతో ఏది నిజమో తెలుసుకోలేక ప్రజలు గందరగోళ పరిస్థితిని ఎదుర్కొంటున్నారని తెలిపారు. పశుసంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలపై పత్రికా యాజమాన్యాలు తమ రాజకీయ అవసరాలకు అనుగుణంగా రాసుకుంటున్నాయని విమర్శించారు. వార్తల ప్రచురణలో స్వీయ నియంత్రణ పాటించాలని సూచించారు.

అక్రిడిటేషన్, పిల్లల చదువులకు రాయితీలు ఇవ్వాలనే జర్నలిస్టుల డిమాండ్లను తాను వ్యక్తిగతంగా ఏకీభవిస్తున్నానని అన్నారు. ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కె శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ లోపాలను రాయొద్దనడం లేదని, అందుకు సంబంధించి వివరణనూ తీసుకుని ప్రచురిస్తే బాగుంటుందన్నారు. అనంతరం జర్నలిస్టులకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేశారు.

పార్టీ మారుతున్నాననేది తప్పుడు ప్రచారం : గంటా

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

తాను పార్టీ మారుతున్నానంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని టిడిపి విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. కాపు నేత వంగవీటి మోహనరంగా 34వ వర్ధంతి సందర్భంగా ఈ నెల 26న విశాఖలో జరిగే బహిరంగ సభ పోస్టర్‌ను ఆయన నగరంలోని ఓ హోటల్‌లో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తన ప్రమేయం లేకుండానే పార్టీ మారుతున్నట్లు దుష్ప్రచారం జరుగుతోందన్నారు. డేటు, టైమూ ఫిక్స్ చేస్తున్నారని తెలిపారు. ఏం రాసినా, ఏం ప్రసారం చేసినా తనకు ఏం సంబంధం లేదని స్పష్టం చేశారు. అవసరమైన సందర్భంలో తానే చెబుతానన్నారు. ఈ నెల 26న కాపునాడు బహిరంగ సభను నగరంలోని ఎంవిపి కాలనీ ఎఎస్ రాజా గ్రౌండ్స్‌లో నిర్వహిస్తున్నారని చెప్పారు. రాధా రంగా రాయల్ (ఆర్‌ఆర్‌ఆర్) అసోసియేషన్ అధ్యక్షుడు గాదే బాలాజీ మాట్లాడుతూ 26న జరిగే కాపునాడు బహిరంగ సభకు మెగాస్టార్ చిరంజీవి హాజరుకానున్నారని, పవన్ కల్యాణ్ కూడా హాజరయ్యే అవకాశం ఉందని చెప్పారు.

పారిశ్రామికోత్పత్తి పడక

- అక్టోబర్‌లో 4 శాతానికి క్షీణత



న్యూఢిల్లీ : దేశంలో వస్తువులకు డిమాండ్ లేక తయారీ రంగం డీలా పడుతోంది. ఈ ప్రభావం పారిశ్రామికోత్పత్తిపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. ప్రస్తుత ఏడాది అక్టోబర్‌లో భారత పారిశ్రామిక ఉత్పత్తి సూచీ (ఐఐపి) 4 శాతానికి పడిపోయిందని కేంద్ర గణంకాల శాఖ సోమవారం ఓ నివేదికలో వెల్లడించింది. గతేడాది ఇదే మాసంలో ఐఐపి 4.2 శాతం వృద్ధిని కనబర్చింది. గడిచిన అక్టోబర్ మాసంలో తయారీ రంగం ఏకంగా 5.6 శాతం క్షీణించగా, గనులు, విద్యుత్ రంగాలు వరుసగా 2.5 శాతం, 1.2 శాతం చొప్పున పెరిగాయి. ఐఐపిలో భాగమైన కాపిటల్ గూడ్స్ (ఉత్పాదక వస్తువులు), ఇంటర్మీడియట్ గూడ్స్, కన్స్యూమర్ డ్యూరెబుల్స్ (గృహోపకరణాలు), కన్స్యూమర్ నాన్ డ్యూరెబుల్స్ (వాడి పారేసేవి, పాద రక్షలు, వస్త్రాలు తదితర) సూచీలు వరుసగా 2.3 శాతం, 2.8 శాతం, 15.3 శాతం, 13.4 శాతం చొప్పున పతనమయ్యాయి. మరోవైపు ప్రాథమిక ఉత్పత్తులు, మౌలిక వసతులు వరుసగా 2 శాతం, 1 శాతం చొప్పున పెరిగాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి అక్టోబర్ కాలంలో భారత పారిశ్రామిక ఉత్పత్తి సూచీ పెరుగుదల 5.3 శాతానికి పరిమితమయ్యింది. గతేడాది ఇదే సమయంలో ఏకంగా 20.5 శాతం వృద్ధి చోటు చేసుకుంది.

5.88 శాతానికి రిటైల్ ద్రవ్యోల్బణం

ప్రస్తుత ఏడాది నవంబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం సూచీ (సిపిఐ) 5.88 శాతంగా నమోదయ్యింది. గత కొన్ని నెలలుగా ఈ సూచీ ఆరు శాతం ఎగువన నమోదవుతూ ప్రభుత్వం, ఆర్‌బిఐని తీవ్ర ఒత్తిడికి గురి చేస్తోంది. 2023 అక్టోబర్‌లో ఈ సూచీ 6.77 శాతంగా ఉంది. గడిచిన నెలలో ముఖ్యంగా అహార పదర్థాల ధరలు తగ్గడంతో ద్రవ్యోల్బణం దిగివచ్చిందని అధికార వర్గాలు తెలిపాయి.

ఎల్ఐసి షేర్ 4 శాతం ర్యాలీ

ముంబయి : బీమా దిగ్గజం ఎల్ఐసి షేర్‌కు మద్దతు లభిస్తోంది. ఇన్వెస్టర్ల కొనుగోళ్ల మద్దతుతో స్టాక్ మార్కెట్‌లో వరుసగా నాలుగో రోజూ ఈ సూచీ రాణించింది. సోమవారం బిఎస్ఇలో 3.80 శాతం లేదా రూ.25.55 పెరిగి రూ. 697.20కు చేరింది. ఇంట్రాడేలో రూ.671-703 మధ్య కదలాడింది. కొనుగోళ్ల మద్దతుతో ఐదు సెషన్లలో దాదాపుగా 7 శాతం పెరిగింది. వారం తొలి రోజున సెన్సెక్స్, నిఫ్టీలు స్వల్ప నష్టాలు చవి చూశాయి. సెన్సెక్స్ 51 పాయింట్లు కోల్పోయి 62, 131 వద్ద ముగిసింది. నిఫ్టీ కేవలం 0.55 పాయింట్ల లాభంతో 18,497 వద్ద నమోదయ్యింది.

భారత్‌లో 100 ఆపిల్ స్టోర్లు

- తెరువనున్న టాటా గ్రూపు..!

న్యూఢిల్లీ : స్మార్ట్‌ఫోన్, టెక్ దిగ్గజం ఆపిల్ భారత్‌లోని టాటా గ్రూపునతో కీలక భాగస్వామ్యం కుదుర్చుకుందని సమాచారం. ఈ ఒప్పందంలో భాగంగా దేశంలో 100 ప్రత్యేక ఆపిల్ స్టోర్లను తెరువనుందని ఇటి ఓ రిపోర్టులో పేర్కొంది. ఈ స్టోర్లలో కేవలం ఆపిల్ ఉత్పత్తులను మాత్రమే విక్రయించనున్నారు. ఇందుకోసం టాటా గ్రూపులోని ఇన్ఫినిటీ రిటైల్‌తో ఆపిల్ ఒప్పందం కుదుర్చుకుంటుందని సమాచారం. ఇన్ఫినిటీ ఇప్పటికే క్రోమా పేరుతో ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల షోరూంలను నిర్వహిస్తోంది.

ప్రత్యక్ష పన్ను వసూళ్లలో 24% వృద్ధి

న్యూఢిల్లీ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి నవంబర్ కాలంలో దేశంలో ప్రత్యక్ష పన్నుల వసూళ్లురూ.8.77 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. గతేడాది ఇదే కాలంతో పోల్చితే 24 శాతం పెరుగుదల చోటు చేసుకుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ సోమవారం వెల్లడించింది. కాగా.. 2022-23 పూర్తి సంవత్సరం బడ్జెట్ అంచనాల్లో ఈ మొత్తం 61.79 శాతానికి సమానమని పేర్కొంది. ఈ ఏడాదికి రూ.14.20 లక్షల కోట్ల మేర వసూళ్లను రాబట్టాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పంచాయతీరాజ్ శాఖ
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు ప్రకటన

నెం.11-18/టిఒ/22-23, తేది: 07.12.2022

ఏలూరు జిల్లా నూజివీడు డివిజన్‌లోని ఎంపిలాడ్స్ నిధుల క్రింద వివిధ నిర్మాణ పనులకు అంచనా మొత్తము రూ.85.00 లక్షలతో ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండరు డాక్యుమెంట్ లభ్యత: 15.12.2022, ఉ.11గం. నుండి. తదుపరి వివరాలను ఈ కార్యాలయములో పొందగలరు.

సం/- కార్యనిర్వాహక ఇంజనీరు,
పంచాయతీరాజ్ డివిజన్, నూజివీడు

DIPRNo:7050/CL/ADVT/1/1/2021-22

జతపత్రం IV
(చూడండి నిబంధన 8(1)
స్వాధీన నోటీసు
(స్థిరాస్తి కోసం)

పేర్కొనడంఏమనగా,

దిగువ సంతకం చేసిన వారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఇన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 కింద **ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (CIN:L65922DL2005PLC136029)** యొక్క అధికృత అధికారి మరియు సెక్యూరిటీస్ ఇంట్రెస్ట్ (ఇన్ఫోర్స్‌మెంట్) నిబంధన, 2002 యొక్క నిబంధన 3 లోని సెక్షన్ 13 (12) కింద హక్కులను వినియోగించుకుంటూ, లోన్ అకౌంట్ నం **HLAPGUN00286910** లో తేదీ **15.10.2019** నాటికి నోటీసులో పేర్కొన్న **రూ. 35,19,653/- (ముప్పై ఐదు లక్షల పంతొమ్మిది వేల ఆరు వందల యాభై మూడు రూపాయలు మాత్రమే)** అసలు మొత్తాన్ని దానిపై అయ్యే వడ్డీతో సహా, ఈ నోటీసు అందిన తేదీ నుంచి 60 రోజులలోపున తిరిగి చెల్లించవలసిందిగా ఋణం తీసుకున్న వారైన **తాడువాయి కృష్ణ చైతన్య అలియాస్ టి.కృష్ణ చైతన్య, శ్రీ సాయి రామ్ ప్యాకేజెస్ యొక్క ప్రొప్రైటర్, వేలమూరి దీపిక, తాడువాయి గిరిజా కుమారి మరియు తాడువాయి వెంకట సీతారామ ఆంజనేయులు** లను కోరుతూ తేదీ **16.10.2019** నాడు డిమాండ్ నోటీసు జారీ చేయడం జరిగింది.

ఋణం తీసుకున్న వారు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు, పేర్కొన్న చట్టం సెక్షన్ 13(4) లోని పేర్కొన్న నిబంధన 8 ప్రకారం తేదీ **08.12.2022** నాడు అతనికి గల హక్కును వినియోగించుకుంటూ దిగువ సంతకం చేసిన వారు దిగువ **స్వాధీనం** చేసుకున్నారని ఋణం తీసుకున్న వారికి మరియు సాధారణ ప్రజానికానికి నోటీసు జారీ చేస్తున్నారు.

ప్రత్యేకించి ఋణం తీసుకున్న వారికి మరియు సాధారణ ప్రజానీకానికి ఈ ఆస్తి విషయంలో వ్యవహారాలు కొనసాగించవద్దని హెచ్చరించడమైనది మరియు దీని విషయంలో ఏవైనా లావాదేవీలు జరిపితే తేదీ **15.10.2019** నాటికి **ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కి రూ. 35,19,653/- (ముప్పై ఐదు లక్షల పంతొమ్మిది వేల ఆరు వందల యాభై మూడు రూపాయలు మాత్రమే)** మొత్తాన్ని మరియు దీనిపై అయ్యే వడ్డీతో సహా చెల్లించవలసి ఉంటుంది.

సెక్యూర్డ్ ఆస్తులని రిడీమ్ చేసుకునేందుకు లభించే సమయానికి చట్టంలోని సెక్షన్ 13 కోని ఉప-సెక్షన్ (8) నిబంధనలపై దృష్టి పెట్టవలసిందిగా రుణ గ్రహీతను ఆహ్వానించడం జరుగుతోంది.

స్థిరాస్తి వివరాలు

"పాములపాటి హైట్స్"గా పిలువబడుతున్న రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో ఉన్న ఫ్లాట్ నెం. 102, 1వ అంతస్తులో 1125 చదరపు అడుగుల కొలతలతో, 37 చదరపు గజాలు (లేదా) 30.94 చదరపు మీటర్లు పాడిగించబడిన 819 చదరపు గజాలు (లేదా) 684.76 చదరపు మీటర్ల మొత్తంలో విభజించని మరియు పేర్కొనబడని షేర్‌తో పాటు 10/4 అరుండల్‌పేట, డొంక రోడ్‌లో ఉన్న ఆస్తి మొత్తం ముక్క మరియు పార్సిల్‌లో ఉన్న గుంటూరు డి. నెం. 169 లో టి.ఎస్ నం. 714, బ్లాక్ నెం. 11 మరియు 12, పాత వార్డు నం. 3తో పాటు ఏసిసి రూఫ్ షెడ్‌లు బేరింగ్ డోర్ నం. 7-16-157 మరియు 7-16-158, అసెస్‌మెంట్ నం.- 13628/డిఎన్, 13627, గుంటూరు - 522002, ఆంధ్ర ప్రదేశ్.

ఫ్లాట్ నెం. 102 ఈ క్రింది విధంగా సరిహద్దులు కలది:-

తూర్పు : ఆకాశం | పశ్చిమం : ఆకాశం మరియు కారిడార్
ఉత్తరం : మెట్లు మరియు ఆకాశం | దక్షిణం : ఆకాశం

చెప్పబడిన భూమి ఈ క్రింది విధంగా సరిహద్దు చేయబడింది:-

తూర్పు : మిగిలిన ఆస్తి సైట్ నెం. 1మరియు 2 యజమానులకి చెందినది - 108'-06''
దక్షిణం : మునిసిపల్ రోడ్ 40'-00''
పశ్చిమం : మిగిలిన ఆస్తి సైట్ నం.3 యజమానులకి చెందినది - 18'-00''
మళ్లీ దక్షిణం : మిగిలిన ఆస్తి సైట్ నం.3 యజమానులకి చెందినది - 40'-01.1/2''
మళ్లీ పశ్చిమం : ఆస్తి పులివర్తి వెంకట రమణకు చెందినది - 85'-06''
ఉత్తరం : ఆస్తి ఎం.వి.రామకృష్ణారావుకు చెందినది -79'-06''

తేదీ : 08.12.2022
స్థలం : గుంటూరు

అధికృత అధికారి
ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్

రిజిష్టర్డు ఆఫీసు: 27బికెసి, సి27, జి-బ్లాక్, బంద్ర కుర్ల కాంప్లెక్స్, బంద్ర (ఈస్ట్), ముంబయి-400051
కార్పొరేట్ ఆఫీసు: కొటక్ ఇన్ఫినిటీ, బిల్డింగ్ నం.21, ఇన్ఫినిటీ పార్క్, జెనరల్ ఎకె వైద్య మార్గ్, మలాడ్ (ఈస్ట్), ముంబయి-400097
www.kotak.com

వేలం- ప్రకటన

దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు దిగువ సూచించినట్లుగా బంగారు ఆభరణాలు/ఐటెంల హామీపై బంగారు రుణ సదుపాయం పొందియున్నారు. బకాయి మొత్తాలు మరియు వాయిదాల బకాయిలను తిరిగిచెల్లించుటలో రుణగ్రహీత/లు డిఫాల్టిచెందినందున, మరియు దాని ఫలితంగా ఏదైతే బ్యాంకు బకాయి మొత్తాలను తిరిగి చెల్లించుటకు రుణగ్రహీతలను ఆహ్వానిస్తూ నోటీసులు జారీచేశారు. అయితే, రుణగ్రహీతలు వారి బకాయిలను తిరిగి చెల్లించుటలో/క్లియర్ చేయుటలో విఫలంచెందినందున, బ్యాంకు పేరున తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాలను వేలం వేయాలని బ్యాంకు భావిస్తుంది.

దిగువ పేర్కొన్న బంగారు ఆభరణాలు దిగువ ఇచ్చిన బ్రాంచి ఆవరణ వద్ద వేలం వేయబడుతుంది:
తేది: 21-డిసెంబర్-2022, 22-డిసెంబర్-2022 & 23-డిసెంబర్-2022 సమయం: ఉ॥11.00గం.లు, ప్రదేశం: సదరు బ్రాంచి ఆవరణలు.

ఎపిపిఎల్/ఎపిఐసి	పార్టీ పేరు	రాష్ట్రం	సబ్ లొకేషన్	బ్రాంచి పేరు	స్థూల బరువు	వేలం తేది
GLN2255145	సురిపోగుల ప్రసాద్	ఎపి	విజయవాడ	ఆదోని	12.10	21-Dec-22
GLN2263913	సూరిశెట్టి శివ	ఎపి	విజయవాడ	అనకాపల్లి	44.90	21-Dec-22
GLN2061386	డి. రమేశ్	ఎపి	విజయవాడ	బుక్కపట్నం	16.20	23-Dec-22
GLN2028189	డి. రమేశ్	ఎపి	విజయవాడ	బుక్కపట్నం	35.00	23-Dec-22
GLN2168836	గోపురం మహ్మద్ యూసుఫ్	ఎపి	విజయవాడ	బుక్కపట్నం	22.30	23-Dec-22
GLN2043942	జబ్బార్ సింగ్	ఎపి	విజయవాడ	బుక్కపట్నం	16.60	23-Dec-22
GLN2289373	జి. గోపినాథ్	ఎపి	విజయవాడ	చిత్తూరు	31.60	22-Dec-22
GLN2241689	జి. గోపినాథ్	ఎపి	విజయవాడ	చిత్తూరు	39.90	22-Dec-22
GLN2292070	కె. ధనలక్ష్మి	ఎపి	విజయవాడ	చిత్తూర్	49.30	22-Dec-22
GLN2294463	కె. ధనలక్ష్మి	ఎపి	విజయవాడ	చిత్తూరు	17.80	22-Dec-22
GLN2213943	ఎన్. హసీన	ఎపి	విజయవాడ	చిత్తూరు	34.40	22-Dec-22
GLN2248072	గుజ్జెల వెంకట శివ	ఎపి	విజయవాడ	కడప	24.40	22-Dec-22
GLN2310540	తుమ్మిశెట్టి క్రాంతి	ఎపి	విజయవాడ	కడప	48.40	22-Dec-22
GLN2311536	కంద్రకోట సత్యనారాయణ మూర్తి	ఎపి	విజయవాడ	దనవాయిపేట్	44.50	22-Dec-22
GLN2289519	కుప్పిలి అప్పారావు	ఎపి	విజయవాడ	దనవాయిపేట	66.60	22-Dec-22
GLN2278741	కుప్పిలి అప్పారావు	ఎపి	విజయవాడ	దనవాయిపేట	45.30	22-Dec-22
GLN2334292	నరాల సాయి నంద కిషోర్	ఎపి	విజయవాడ	దనవాయిపేట	24.30	22-Dec-22
GLN2297712	పోతబొత్తుల వేంకటేశ్వర రావు	ఎపి	విజయవాడ	దనవాయిపేట	40.80	22-Dec-22
GLN2190185	అరియపల్లి నరేష్ కుమార్	ఎపి	విజయవాడ	ద్వారకానగర్	13.80	22-Dec-22
GLN2134029	జంప చిన్నా రావు	ఎపి	విజయవాడ	గాజువాక	16.00	22-Dec-22
GLN2339297	విశ్వనాధపల్లి పవన్ కుమార్	ఎపి	విజయవాడ	గాజువాక	19.20	22-Dec-22
GLN2353470	విశ్వనాధపల్లి పవన్ కుమార్	ఎపి	విజయవాడ	గాజువాక	14.30	22-Dec-22
GLN2150353	అనుపిండి ఫణి కుమారు	ఎపి	విజయవాడ	గాయత్రినగరు	30.10	22-Dec-22
GLN2254014	షేక్ అల్లావుద్దిన్	ఎపి	విజయవాడ	గిద్దలూర్	38.70	22-Dec-22
GLN2292051	జంగం వ్యాలెట్ దినకర్	ఎపి	విజయవాడ	కాకినాడ	28.00	21-Dec-22
GLN2237118	వర్తిపర్తి లోవ బాబు	ఎపి	విజయవాడ	కాకినాడ	17.20	21-Dec-22
GLN2309878	వర్తిపర్తి లోవ బాబు	ఎపి	విజయవాడ	కాకినాడ	11.46	21-Dec-22
GLN2266525	సిఎండి ఉమర్ ఫారూఖ్	ఎపి	విజయవాడ	కర్నూలు	303.10	23-Dec-22
GLN2219991	దొడ్లా హరిష్	ఎపి	విజయవాడ	కర్నూలు	24.90	23-Dec-22
GLN2064543	దొడ్లా హరిష్	ఎపి	విజయవాడ	కర్నూలు	94.40	23-Dec-22
GLN2329203	అనిపెద్ది సౌజన్య కుమార్	ఎపి	విజయవాడ	లబ్బీపేట్	7.10	22-Dec-22
GLN2200687	గుత్తికొండ బాల మురళి కృష్ణ	ఎపి	విజయవాడ	లబ్బీపేట్	58.00	22-Dec-22
GLN2200691	గుత్తికొండ బాల మురళి కృష్ణ	ఎపి	విజయవాడ	లబ్బీపేట్	86.90	22-Dec-22
GLN2315901	అన్యాపు నవీన్	ఎపి	విజయవాడ	లలిత నగర్	31.20	22-Dec-22
GLN1803078	బోడపాటి స్వరూప్ చంద్	ఎపి	విజయవాడ	లలిత నగర్	16.40	22-Dec-22
GLN2145259	గనపతిరాజు మాధవి	ఎపి	విజయవాడ	లలిత నగర్	32.30	22-Dec-22
GLN1762995	కల్లెపల్లి కృష్ణా రావు	ఎపి	విజయవాడ	లలిత నగర్	15.90	22-Dec-22
GLN2285370	పిల్ల పవన్ కుమార్	ఎపి	విజయవాడ	లలితనగర్	28.50	22-Dec-22
GLN2309357	జూటూరు నాగిరెడ్డి	ఎపి	విజయవాడ	మెయిన్ రోడ్	73.40	23-Dec-22
GLN2245958	ఎస్. నబి రసూల్	ఎపి	విజయవాడ	మెయిన్ రోడ్	87.00	23-Dec-22
GLN2251681	మల్లికార్జున గుమ్మ	ఎపి	విజయవాడ	మర్కాపురం	19.30	22-Dec-22
GLN2240823	వల్లపనేని సౌరి రాజులు	ఎపి	విజయవాడ	మర్కాపురం	6.60	22-Dec-22
GLN2336854	తల్లూరి సుస్మిత	ఎపి	విజయవాడ	నర్సారావుపేట్	70.90	22-Dec-22
GLN1912822	భవాణ చెన్నరెడ్డి	ఎపి	విజయవాడ	నెల్లూరు	89.60	23-Dec-22
GLN2239871	పప్పు శశాంకు	ఎపి	విజయవాడ	నెల్లూరు	16.00	23-Dec-22
GLN2133423	రావూరు శ్రీనివాసులు నాయుడు	ఎపి	విజయవాడ	నెల్లూరు	31.86	23-Dec-22
GLN2226490	సోలింగరు రామయ్య	ఎపి	విజయవాడ	నెల్లూరు	26.18	23-Dec-22
GLN2322095	పొపూ్వ సుబ్బి రెడ్డి	ఎపి	విజయవాడ	పెనుకొండ	39.10	21-Dec-22
GLN2281790	మేడిబోయిన వీర వెంకట నాగ డి. ప్రసాద్	ఎపి	విజయవాడ	రామచంద్రాపురం	61.80	21-Dec-22
GLN2333475	వనం ఉదయ ప్రకాశు	ఎపి	విజయవాడ	రామచంద్రాపురం	30.70	21-Dec-22
GLN2331937	జి. వెంకటేశు	ఎపి	విజయవాడ	రామచంద్రాపురం	37.90	23-Dec-22
GLN2148251	గౌంజపల్లి విష్ణువర్ధను రెడ్డి	ఎపి	విజయవాడ	రామచంద్రాపురం	20.10	23-Dec-22
GLN2249483	జుట్టూరు గంగ ప్రసాదు	ఎపి	విజయవాడ	రామచంద్రాపురం	118.50	23-Dec-22
GLN2011156	యాఖూబు దూదేకుల	ఎపి	విజయవాడ	సత్యనారాయణ	58.60	22-Dec-22
GLN2334495	సుసుపల్లి రాజు కుమారి	ఎపి	విజయవాడ	సీతమ్మధ	12.20	22-Dec-22
GLN2248589	సుసుపల్లి రాజు కుమారి	ఎపి	విజయవాడ	సీతమ్మధ	12.00	22-Dec-22
GLN2318098	ఆకుల ప్రణయ మూర్తి	ఎపి	విజయవాడ	తనుకు	28.70	22-Dec-22
GLN2171200	చిత్తూరి శ్రీనివాసు	ఎపి	విజయవాడ	తనుకు	31.10	22-Dec-22
GLN2194362	చిత్తూరి శ్రీనివాసు	ఎపి	విజయవాడ	తనుకు	51.40	22-Dec-22
GLN2338750	వెంకట రాంబాబు బరిక	ఎపి	విజయవాడ	తనుకు	8.90	22-Dec-22
GLN2235472	తోట రమ్య	ఎపి	విజయవాడ	తెనాలి	42.20	21-Dec-22
GLN2329540	తోట రమ్య	ఎపి	విజయవాడ	తెనాలి	14.40	21-Dec-22
GLN2216820	రెడ్డి బాబు కోట్రకొండ	ఎపి	విజయవాడ	తిరుపతి	61.30	21-Dec-22
GLN2218470	రెడ్డి బాబు కోట్రకొండ	ఎపి	విజయవాడ	తిరుపతి	67.30	21-Dec-22
GLN2344295	రెడ్డి బాబు కోట్రకొండ	ఎపి	విజయవాడ	తిరుపతి	113.90	21-Dec-22
GLN2323733	సుంకు ప్రదీపు	ఎపి	విజయవాడ	వెంకోజిపాల్	29.80	22-Dec-22
GLN1804570	చుక్క కిరణ్ బాబు	ఎపి	విజయవాడ	విద్యానగర్	13.30	21-Dec-22
GLN1819785	దొడ్డపనేని ఉమా మహేశ్వరరావు	ఎపి	విజయవాడ	విద్యానగర్	131.20	21-Dec-22
GLN1819471	మన్నె బుచ్చయ్య	ఎపి	విజయవాడ	విద్యానగర్	143.80	21-Dec-22
GLN1515290	తండప లావణ్య	ఎపి	విజయవాడ	వాల్తేర్	40.90	21-Dec-22

బిడ్డరుదారులను వారి ఫోటో గుర్తింపు, సంతకం మరియు చిరునామా రుజువుల కాపీలను వెరిఫికేషన్ కొరకు వాటి ఒరిజినల్స్‌తోసహా రెండు ఫోటోగ్రాఫులను వేలం తేదీన దాఖలుచేయవలసిందిగా కోరబడుచున్నది. బ్యాంకు బిడ్డరుదారులకు ఏదేని నోటీసు ఇవ్వకుండానే వేలం వేదిక/తేదీ/వేలం సమయంను మార్చు లేదా రద్దుచేయు అధికారాలను కలిగియుంటారు.
వేలం ప్రక్రియ ఖర్చు కస్టమర్ ఖాతా నుండి డెబిట్‌చేయబడుతుంది. ఖాతాలోకి చెల్లించాల్సిన మొత్తాలు వేలం ద్వారా రాబట్టిన మొత్తాలతో సంతృప్తిచెందనిచో, మిగతా మొత్తాలను కస్టమర్ నుండి రాబట్టు అధికారాలు బ్యాంకు కలిగియుంటుంది.
వేలం యొక్క నియమాలు& నిబంధనలకు సంబంధించి ఏవేని తదుపరి వివరాల కొరకు, దిగువ పేర్కొన్న వ్యక్తులను సంప్రదించాల్సిందిగా మిమ్ములను కోరబడుచున్నది.

కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్
Ph - 9160017918

సంపాదకీయం

తుపాన్లు ... కష్టాలు

తీర ప్రాంత ప్రజానీకానికి తుపాన్లు, వాటి వల్ల వచ్చే కష్టాలు కొత్త కాదు. కానీ, ఆ కష్టాలను పూర్తి స్థాయిలో నివారించలేకపోవడమే బాధాకరం. తాజాగా విరుచుకుపడిన మాండూస్ తుపాన్ కూడా తీర ప్రాంత ప్రజానీకానికి తరగని కష్టాలను మిగిల్చింది. తుపాన్ ప్రాంతానికి పలు జిల్లాల్లో తీవ్ర నష్టం వాటిల్లినట్లు వార్తలు వస్తున్నాయి. అధికారికంగా నష్టతీవ్రతను ఇంకా ప్రకటించలేదు. ఎన్యూమరేషన్ ఇంకా ప్రారంభమే కాకపోవడంతో ఈ ప్రక్రియ పూర్తయి, బాధితులకు నష్టపరిహారం అందడానికి మరింత సమయం పట్టే అవకాశం ఉంది. ఆలోగా అరకొర సాయంతోనే బాధితులు నెట్టుకురావాల్సి ఉంటుంది. తుపాన్లు వంటి ప్రకృతి వైపరీత్యాలు చోటుచేసుకున్నప్పుడు గతంలో మరణాల సంఖ్య భారీగా ఉండేది. పెరిగిన సాంకేతికతతో పాటు అధికార యంత్రాంగం అప్రమత్తత కారణంగా ఇటీవల కాలంలో మరణాల సంఖ్య గణనీయంగా తగ్గింది. మాండూస్ తుపాన్ సమయంలోనూ ఈ విషయాన్ని గమనించవచ్చు. మూడు, నాలుగు రోజులు భారీ వర్షాలు కురిసినప్పటికీ, దక్షిణ కోస్తా జిల్లాలో నదులు, వాగులు పొంగి ప్రవహించినప్పటికీ మన రాష్ట్రంలో ఒక్కరే మరణించారు. అది కూడా వర్షాలకు నానిన గోడ కూలడం కారణంగా సంభవించింది. సకాలంలో సహాయ చర్యలు చేపట్టినందున మరణాల సంఖ్యను నలుగురికి పరిమితం చేయగలిగామని తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. అయితే, ఇటు ఆంధ్రప్రదేశ్‌తో పాటు తమిళనాడులోనూ సంభవించిన ఆస్తి, పంట నష్టం మాత్రం అపారం.

రాష్ట్రాలు కష్టాల్లో చిక్కుకున్నప్పుడు స్పందించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే! తక్షణ సాయం ప్రకటించడంతో పాటు, పూర్తిస్థాయి నష్టం అంచనా వేయడానికి బృందాన్ని పంపడం, ఆ బృందం ఇచ్చే నివేదికను, రాష్ట్ర ప్రభుత్వాల విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకుని మరిన్ని నిధులను మంజూరు చేయడం వంటి పనులు కేంద్ర ప్రభుత్వం సాధారణంగా చేస్తుంది. ఈ తరహా స్పందన ఎంత త్వరగా వ్యక్తమైతే బాధిత ప్రజానీకానికి అంత త్వరగా ఊరడింపు లభిస్తుంది. అయితే, తాజా తుపాన్ విషయంలో కేంద్ర ప్రభుత్వం నుండి ఇటువంటి స్పందన నామమాత్రంగా కూడా వ్యక్తం కాలేదు. సాయం సంగతి అలా ఉంచి, కనీసం బాధిత ప్రజానీకానికి కేంద్ర ప్రభుత్వ పెద్దల నుండి ఊరడింపు మాటలు కూడా వ్యక్తం కాకపోవడం దిగ్భ్రాంతి కలిగిస్తోంది. తమ సొంత ప్రభుత్వాలు ఉన్నచోటో, ఎన్నికలు వచ్చినప్పుడో దీనికి భిన్నంగా ఉరుకులు, పరుగుల మీద సాయం అందడం ప్రజానీకం గమనిస్తున్న విషయమే. ఈ తరహా వివక్షా పూరిత వైఖరిని కేంద్ర ప్రభుత్వం తక్షణం మానుకోవాలి.

మాండూస్ తుపాన్ కారణంగా చిత్తూరు, తిరుపతి, కర్నూలు నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, గుంటూరు, కృష్ణ, ఉభయ గోదావరి జిల్లాల్లో లక్షలాది ఎకరాల పంట దెబ్బతింది. రేపో, మాపో మార్కెట్‌కు చేరాల్సిన ధాన్యపు కళ్ళాల్లోకి వర్షపు నీరు చేరింది. పండ్ల తోటలు పెద్ద ఎత్తున దెబ్బతిన్నాయి. వరద నీరు చేరడంతో కొన్ని చోట్ల ఇళ్లకు దెబ్బతిన్నాయి. వీరందరినీ ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే! అది జరగాలంటే ముందుగా ఎన్యూమరేషన్ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. సోమవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో నష్టం అంచనాల ప్రక్రియను వెంటనే ప్రారంభించి, వారం రోజుల్లోపు సాయం అందించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను ఉదారంగా నిర్వహించాలి. రంగుమారినా, తడిసినా ముందుగా ప్రకటించిన రేటుకే కొనుగోలు చేయాలి. ముఖ్యమంత్రి కూడా ఇదే విధమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాలు క్షేత్రస్థాయిలో అమలు కావాలి. దీంతో పాటు అన్ని విధాల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడానికి అవసరమైన అన్ని చర్యలను ప్రభుత్వం తీసుకోవాలి. అప్పుడే రైతులకు కొంతమేరకైనా ఊరట లభిస్తుంది. అదే సమయంలో రాష్ట్రంలోని అధికార పక్షంతో పాటు, ప్రధాన ప్రతిపక్షం కూడా సాయం కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి. అవసరమైతే ఇతర ప్రతిపక్షాలను, శక్తులను కూడా కలుపుకుని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలి.

మహనీయుల మాట



చదువుకున్న పౌరులు లేకుండా
ఏ దేశమూ అభివృద్ధి చెందలేదు.
కట్లు తెంపుకోవడానికి
కత్తి లాంటి ఆయుధం
చదువొక్కటే.

- నెల్సన్ మండేలా

నయా ఉదారవాదం - కార్మికోద్యమం





ప్రభాత్ పట్నాయక్

నయా ఉదారవాద విధానాల అమలు ఒకసారి మొదలవగానే, అది ఎక్కడికక్కడ బలాబలాల పొందికను కార్మిక వర్గానికి ప్రతికూలంగా మార్చేందుకు దారి తీస్తుంది. ఈ మార్పులు సద్యోజనితంగా (స్పాంటేనియస్‌గా) జరుగుతూంటాయి. దీనికి అనేక కారణాలున్నాయి. మొదటిది: పెట్టుబడి ప్రపంచవ్యాప్తంగా సంచరించగలిగినా, కార్మికవర్గం అదే విధంగా సంచరించలేకపోవడం. దీనివలన ఆ పెట్టుబడి ఒక దేశపు కార్మిక వర్గానికి వ్యతిరేకంగా మరో దేశపు కార్మిక వర్గాన్ని పోటీ పెట్టగలుగుతుంది. ఒక దేశంలోని కార్మికవర్గం సమ్మె పోరాటానికి దిగితే, పెట్టుబడి తన ఉత్పత్తి కార్యకలాపాలను మరో దేశానికి తరలించే అవకాశం ఉంటుంది. ఆ విధంగా పెట్టుబడి మరో దేశానికి తరలిపోయే ప్రమాదం ఉంది అన్న బెదిరింపుతోటే కార్మికవర్గపు సమరశీలతను అన్ని దేశాల్లోనూ దెబ్బ తీయగలిగే వీలు ఉంటుంది.

కార్మికులు గనుక అంతర్జాతీయంగా సంఘటితపడి వుంటే, తమ సమ్మె పోరాటాలను ఏ ఒక్క దేశానికో గాక అంతర్జాతీయంగా పలు దేశాలకు విస్తరింపజేయగలిగితే, అప్పుడు కార్మికవర్గాన్ని బెదిరించగల శక్తి పెట్టుబడికి అంతగా ఉండదు. అసలు కార్మికోద్యమమే ఉనికిలో లేని ఏదో ఒక కొత్త ప్రదేశానికి తమ ఉత్పత్తి కార్యకలాపాలను తరలించుకుపోతాం అని అప్పుడు కూడా బెదిరించవచ్చు. కాని ఆ విధంగా చేయడం పెట్టుబడికి చాలా ఇబ్బందులతో కూడుకున్న విషయం. ప్రస్తుతం ఉత్పత్తి కార్యకలాపాలు జరుగుతున్న చోట్ల పని చేస్తున్న కార్మిక వర్గం అంతర్జాతీయంగా సంఘటితంగా లేకపోవడం పెట్టుబడికి అనుకూలంగా పని చేస్తున్న అంశం. అందువల్లనే పెట్టుబడి ప్రతీ ఉత్పత్తి ప్రదేశంలోనూ కార్మికుల సమరశీలత స్థాయిని కనిష్టంగా ఉంచగలుగుతోంది.

పెట్టుబడి కేంద్రీకరణ జరుగుతున్నకొద్దీ భూగోళం మీద కొన్ని ఎంచుకున్న ప్రదేశాలలో చెల్లాచెదురుగా తన ఉత్పత్తి కార్యకలాపాలను మొత్తంగా గాని, ముక్కలు ముక్కలుగా గాని నిర్వహించగలిగే శక్తి పెట్టుబడికి పెరుగుతుంది. అంటే పెట్టుబడి కేంద్రీకరణ జరుగుతూన్న కొద్దీ భూగోళమంతా చెల్లాచెదురుగా విస్తరించగలిగే లక్షణం బలపడుతుంది. దాంతోబాటు కార్మికవర్గ సమరశీలతను దెబ్బ తీయగల శక్తీ పెరుగుతుంది.

ఇక రెండవ అంశం: నయా ఉదారవాద విధానాలు ఉత్పత్తి కార్యకలాపాలను సంపన్న పశ్చిమ దేశాల నుండి సాపేక్షంగా వెనుకబడ్డ వర్ధమాన దేశాలకు తరలించడానికి దారి తీస్తాయి. తద్వారా సంపన్న దేశాలలోని కార్మికవర్గపు బేరసారాల శక్తిని బలహీనపరుస్తాయి. మరోపక్క ఆ వర్ధమాన దేశాలలో కూడా ఇంకా చాలామంది నిరుద్యోగులుగానే కొనసాగుతూ వుంటారు గనుక అక్కడి కార్మికవర్గపు సంఘటిత శక్తి కూడా పెద్దగా పెరిగేది ఉండదు.

> **నయా ఉదారవాదం కార్మికోద్యమ సంఘటిత శక్తిని ఒకవైపు దెబ్బ తీస్తున్నా, కార్మికుల ప్రతిఘటన పెరుగుతూ వుంది. ఇదే విశేషం.**

విస్తారమైన సంఖ్యలో నిరుద్యోగులు ఉన్న వర్ధమాన దేశాలతో లింకు పెట్టడం ద్వారా సంపన్న పెట్టుబడిదారీ దేశాలలోని కార్మికులను అదుపు చేయగలుగుతుంది. అంతకు మునపటి కాలంలో సంపన్న దేశాలలో కార్మికుల స్థితిగతులకు, వర్ధమాన దేశాలలోని కార్మికుల స్థితిగతులకు నడుమ వ్యత్యాసం ఎక్కువగా ఉండేది. అప్పుడు మొత్తం పెట్టుబడిదారీ ప్రపంచం రెండు వేరు వేరు భాగాలుగా ఉంటూ, పెట్టుబడి కాని, కార్మికులు కాని ఒక భాగం లోనుంచి రెండో భాగం లోకి కదలడానికి వీలు లేనట్టు ఉండేది. ఈ వ్యత్యాసాన్ని తొలగించి, వర్ధమాన దేశాలలోని రిజర్వు కార్మిక సైన్యాన్ని మొత్తం వినియోగించి అక్కడ వృద్ధి శరవేగంగా జరిగేటట్టు చేయవచ్చుననే హామీతో నయా ఉరదారవాద విధానాలు అమలులోకి వచ్చాయి (నిజానికి వర్ధమాన దేశాల వెనుకబాటుకు, దాని పర్యవసానంగా అక్కడ నెలకొన్న భారీ నిరుద్యోగానికి సామ్రాజ్యవాద దోపిడీయే కారణం. కాని నయా ఉదారవాద సిద్ధాంతం ఆ వాదనను గుర్తించదు).

కాని నయా ఉదారవాదం ఇచ్చిన ఆ హామీ నెరవేరలేదు సరికదా, వర్ధమాన దేశాలలో ఆ విధానం అమలులోకి వచ్చిన తర్వాత నిరుద్యోగం మరింత పెరిగింది. అయితే నయా ఉదారవాదం వలన పనులు దొరికిన కార్మికుల సంఖ్య తగ్గినట్టు పెద్దగా కనిపించదు కాని...ప్రతీ కార్మికుడికీ లభించే పనిదినాలు మాత్రం బాగా తగ్గిపోయాయి.

చిన్న ఉత్పత్తిదారులకు, రైతు వ్యవసాయానికి ప్రభుత్వాలు అందించే మద్దతు నయా ఉదారవాద కాలంలో తగ్గిపోయింది. ఈ రంగాలలో బడా కార్పొరేట్లు చొరబడడానికే ఆ విధంగా ప్రభుత్వాలు తమ మద్దతును కుదించివేస్తాయి. అదే సమయంలో వస్తువుల, సేవల దిగుమతులు నిరాటంకంగా, ఏ ఆంక్షలూ లేకుండా జరిగేలా ప్రభుత్వాలు విధానాలు అనుసరిస్తాయి. వాటినుండి ఎదురయ్యే పోటీని తట్టుకోడానికి దేశీయంగా ఉత్పత్తిదారులు అనివార్యంగా కొత్త టెక్నాలజీలను ప్రవేశపెట్టవలసి వస్తుంది. దాని వలన నిరుద్యోగం పెరగక తప్పదు. కార్మిక ఉత్పాదకతలో పెరుగుదల వస్తుంది. దాంతో ఉపాధి అవకాశాలు తగ్గిపోతాయి. చేతివృత్తులవారు, వ్యవసాయదారులు తమ ఉపాధి కోల్పోయిన కారణంగా పట్టణాలకు ఉద్యోగాల కోసం అంతకంతకూ ఎక్కువగా ఎగబడతారు. నిరుద్యోగ సైన్యం భారీగా పెరుగుతుంది. ఈ పరిస్థితి ప్రపంచవ్యాప్తంగా కార్మికోద్యమం బలహీనపడడానికి దోహదం చేస్తుంది.

కార్మికోద్యమ బలహీనతకు దోహదం చేసే మూడో అంశం ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ. ప్రైవేటు రంగ కార్మికుల కన్నా ప్రభుత్వ రంగంలో కార్మికులు మెరుగైన స్థితిలో సంఘటితమై ఉంటారు. అమెరికాలో ప్రభుత్వ రంగంలో మూడో వంతు సంఘాలుగా ఏర్పడివుండగా, ప్రైవేటు రంగంలో మాత్రం కేవలం 7 శాతమే సంఘాలుగా ఏర్పడ్డారు. అంటే ప్రైవేటీకరణ వలన కార్మికోద్యమం చప్పబడిపోతుంది. మొత్తం ఆర్థిక వ్యవస్థలోనే కార్మికవర్గ సమరశీలత సన్నగిల్లుతుంది.

ఫ్రాన్స్‌లో ఇప్పటికీ ప్రభుత్వ రంగం గణనీయంగా ఉంది. అందుచేతనే అక్కడ సమరశీలంగా కార్మిక పోరాటాలు జరుగుతున్నాయి. భారతదేశంలో కూడా ప్రభుత్వ రంగం గణనీయంగానే ఉండేది. అందులో కార్మికవర్గానికి ఉజ్వలమైన పోరాట చరిత్ర ఉంది. కాని, క్రమంగా ప్రైవేటీకరణ ఆ పోరాటాలను మరింత క్లిష్టంగా మార్చివేస్తోంది. ఇప్పుడు కార్మికులు ఎక్కువగా చిన్న చిన్న పరిశ్రమల్లోనే సంఘటితం అవుతున్నారు.

అయితే ప్రస్తుతం మనకు కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నది కార్మికోద్యమ సమరశీలత పెల్లుబుకుతున్న ధోరణి. నయా ఉదారవాదం కార్మికోద్యమ సంఘటిత శక్తిని ఒకవైపు దెబ్బ తీస్తున్నా, కార్మికుల ప్రతిఘటన పెరుగుతూవుంది. ఇదే విశేషం. ఈ ఏడాదిలో బ్రిటన్ లోని రైల్వే కార్మికులు పలు సమ్మెలు చేశారు. గడిచిన వేసవిలో వారు చేసినంత పెద్ద సమ్మె ఇటీవలి దశాబ్దాల కాలంలో ఎన్నడూ చూడలేదు. ఇప్పుడు కూడా వాళ్ళ తమ యజమానులు ఇవ్వజూపిన వేతన పెరుగుదల మరీ అల్పంగా ఉందంటూ తిరస్కరించారు. తగిన పెరుగుదల ఇవ్వకుంటే ఈ డిసెంబర్ లోను, జనవరిలోను మరింత పెద్ద స్థాయిలో సమ్మెలకు పోతామంటూ వాళ్ళు హెచ్చరిస్తున్నారు. ఈ రైల్వే కార్మికులు ఒంటరిగా మాత్రం లేరు. వారితోబాటు పోస్టల్, మెడికల్ ఉద్యోగులు, ఇతర కార్మికులు కూడా సమ్మెలకు సిద్ధమౌతున్నారు. పాలక కన్జర్వేటివ్ పార్టీ చైర్మన్ 'అవసరమైతే అత్యవసర సేవలను నిర్వహించేందుకు సైన్యాన్ని రంగంలోకి దింపుతా' మంటూ ప్రకటించడం కార్మిక ప్రతిఘటన ఎంత తీవ్ర స్థాయిలో ఉందో సూచిస్తోంది. జర్మనీలో పోర్టు కార్మికులు, పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ కార్మికులు, విమానయాన భద్రతా సిబ్బంది. నిర్మాణ కార్మికులు, రైల్వే కార్మికులు ప్రస్తుతం సమ్మెల్లోనైనా ఉన్నారు, లేదా, త్వరలో చేయనున్న సమ్మెలకు సన్నాహాలు చేస్తున్నారు. తక్కిన యూరోపియన్ దేశాలలోనూ ఇదే పరిస్థితి ఉంది. నయా ఉదారవాద కాలంలో ఇంతవరకూ మనకి కార్మికోద్యమం చప్పబడి వుండడం మాత్రమే కనిపిస్తూ వచ్చింది. ఇక ఆ పరిస్థితి ముగింపుకి వచ్చిందని ఈ పోరాటాలు సూచిస్తున్నాయి.

> **ప్రస్తుతం ఉత్పత్తి కార్యకలాపాలు జరుగుతున్న చోట్ల పని చేస్తున్న కార్మిక వర్గం అంతర్జాతీయంగా సంఘటితంగా లేకపోవడం పెట్టుబడికి అనుకూలంగా పని చేస్తున్న అంశం. అందువల్లనే పెట్టుబడి ప్రతీ ఉత్పత్తి ప్రదేశంలోనూ కార్మికుల సమరశీలత స్థాయిని కనిష్టంగా ఉంచగలుగుతోంది.**

ఇలా కార్మికులు సమరశీలంగా పోరాటాలకు దిగుతున్నప్పుడు దానికి వెనుక కారణాలు ఏమిటన్న చర్చను పశ్చిమ దేశాల పత్రికలు పక్కదోవ పట్టిస్తున్నాయి. నయా ఉదారవాద విధానం ఫలితంగా జరుగుతున్న ఈ సమ్మెలను ఉక్రెయిన్ యుద్ధం వలన జరుగుతున్నాయని, ఆ యుద్ధం కారణంగానే ద్రవ్యోల్బణం పెరిగిందని, ఆ ద్రవ్యోల్బణానికి వ్యతిరేకంగా కార్మికులు సమ్మెలకు దిగుతున్నారని వ్యాఖ్యానిస్తున్నారు. మరికొందరైతే కోవిడ్-19 కారణంగా సరుకుల సరఫరా వ్యవస్థ దెబ్బ తిందని, దాని వలన ఏర్పడిన ఇబ్బందులే ఈ సమ్మెలకు కారణమని అంటున్నారు.

> **కోవిడ్ వ్యవహారం కాని, ఉక్రెయిన్ యుద్ధం కాని నయా ఉదారవాద విధానాల అమలు కారణంగానే తలెత్తాయి తప్ప ఆ విధానాలతో నిమిత్తం లేకుండా పుట్టుకొచ్చినవి కావు.**

ఈ తరహా వ్యాఖ్యానాలు నయా ఉదారవాద విధానాల వైఫల్యాలను కప్పిపుచ్చలేవు. కోవిడ్ వ్యవహారం కాని, ఉక్రెయిన్ యుద్ధం కాని నయా ఉదారవాద విధానాల అమలు కారణంగానే తలెత్తాయి తప్ప ఆ విధానాలతో నిమిత్తం లేకుండా పుట్టుకొచ్చినవి కావు. పశ్చిమ దేశాల సామ్రాజ్యవాదం తన ఆధిపత్యాన్ని, తద్వారా నయా ఉదారవాద విధానాలను మరింత ముందుకు నెట్టేందుకే ఉక్రెయిన్ యుద్ధానికి కారణభూతమైంది. వ్యాక్సిన్ టెక్నాలజీ పై తమకున్న గుత్తాధిపత్యాన్ని ఒదులుకోడానికి ఈ పశ్చిమ దేశాల కార్పొరేట్లు నిరాకరించినందువల్లనే కోవిడ్ సంక్షోభం ఏర్పడింది. లాన్సెట్ నియమించిన ఒక కమిటీ నివేదిక తాజాగా వెల్లడించిన వివరాలు కోవిడ్ వైరస్ పుట్టుక మిలిటరీ పరిశోధనల పర్యవసానమేనని, ఆ పరిశోధనలు సామ్రాజ్యవాదం పనుపున జరిగినవేనని సూచిస్తున్నాయి.

ఇక ప్రస్తుత ద్రవ్యోల్బణం గురించి. ఇది కూడా నయా ఉదారవాద విధానాల అమలు పుణ్యమే. పెట్టుబడిదారీ వ్యవస్థ ఒక సంక్షోభంలో కూరుకుపోయినప్పుడు దానినుండి బైటపడడానికి అనుసరించే మార్గాలు ఆ వ్యవస్థను ఇంకో సంక్షోభంలోకి తప్పకుండా తీసుకుపోతాయి. నయా ఉదారవాద కాలంలో పెట్టుబడిదారులు చేజిక్కించుకునే అదనపు విలువ వాటా పెరిగింది. దాని ఫలితంగా మార్కెట్ లోని కొనుగోలుశక్తి తో పోల్చితే మార్కెట్ లోకి వచ్చే ఉత్పత్తి విలువ ఎక్కువైపోయింది. ఇది సంక్షోభానికి కారణమైంది. ఈ ధోరణి యావత్ పెట్టుబడిదారీ ప్రపంచంలోనూ కనిపిస్తున్నది. విడివిడిగా ఆ యా దేశాలలోనూ కనిపిస్తోంది. సామ్రాజ్యవాద శిబిరానికి నాయకుడిగా ఉన్న అమెరికా ఈ సంక్షోభం నుండి బైట పడేందుకు ఆర్థిక వ్యవస్థలోకి భారీగా నగదు ప్రవాహం వచ్చిపడేట్టు చేసింది. అందుకోసం వడ్డీ రేట్లు దాదాపు సున్నా స్థాయిలో చాలా కాలం పాటు కొనసాగించింది. తక్కువ వడ్డీకే భారీగా నగదు లభించడం ఒక అవకాశంగా భావించిన కార్పొరేట్లు తమ తమ లాభాల మార్జిన్ లను బాగా పెంచివేశారు. అది ద్రవ్యోల్బణానికి దారి తీసింది. ఈ ద్రవ్యోల్బణానికి ఇతర కారణాలు కూడా దోహదం చేసివుండొచ్చు. కాని మౌలిక కారణం మాత్రం ఇదే.

తమ జీవితాలపై నేరుగా సాగుతున్న ఈ దాడికి వ్యతిరేకంగా కార్మికులు తీవ్ర ప్రతిఘటనలకు దిగుతున్నారు. ప్రస్తుత పరిస్థితి నయా ఉదారవాద విధానాలకు ముందు దారి మూసుకుపోయిందని సూచిస్తోంది.

(స్వేచ్ఛానువాదం)

జనవాక్యం

ప్రజాస్వామ్యంలోనే వున్నామా!

ఒకపక్క మానవులు ఇతర గ్రహాలలో కాపురం పెట్టేందుకు ఉరకలు వేస్తున్నారు. మన దేశంలో మాత్రం నాయకులు తమ పదవులు కాపాడుకునేందుకు రాజ్యాంగంలోని లౌకిక సూత్రాలను సైతం కాలరాస్తూ, యజ్ఞాలు, యాగాలు చెయ్యటం సిగ్గుచేటు. కెసిఆర్ ఢిల్లీలో బిఆర్ఎస్ కేంద్ర పార్టీ కార్యాలయ ప్రారంభం రోజున యాగం చేస్తారట. గతంలో వెయ్యి కోట్ల ప్రజాధనం ఖర్చుతో యాదగిరి గుట్ట దేవాలయాన్ని మరమ్మతులు చేయించారు. మనది లౌకికదేశం. అధికారంలో ఉన్నవారు ప్రజాధనాన్ని మతపరమైన వాటికి ఖర్చు చేయరాదు. హేతువాద పితామహుడు కవిరాజు త్రిపురనేని రామస్వామి గారు 1925 ప్రాంతంలో తెనాలి మునిసిపల్ చైర్మన్‌గా ఉన్నపుడు, సంప్రదాయంగా చేసే జంతు బలులను ఆపగలిగారు. చెయ్యాలన్న చిత్తశుద్ధి ఉంటే చేయవచ్చు. కనుక ముఖ్యమంత్రులు, ప్రధానులు, ముఖ్యంగా అధికారులు రాజ్యాంగంలోని లౌకికవాదాన్ని కాపాడుతూ, శాస్త్రీయ స్పృహను పెంచేవిధంగా పాలన చేయాలి. అపుడే దేశం త్వరగా అభివృద్ధి చెందుతుంది. కెసిఆర్ తక్షణమే రాజుల కాలం నాటి యజ్ఞయాగాలను ఆపాలి. ఇది ప్రజాస్వామ్యమని గుర్తించాలి. ముఖ్యమంత్రులు పీఠాధిపతుల చుట్టూ తిరగటము, వారికి సాష్టాంగ పడటము ఆపాలి.

- నార్నె వెంకట సుబ్బయ్య,
హేతువాద సంఘం అధ్యక్షులు.

పేదల బియ్యం దళారుల పాలు

పేదవాడి ముంగిట చేరి వారి ఆకలిని తీర్చాల్సిన రేషన్ బియ్యం అక్రమ రవాణా జోరుగా సాగుతున్నది. ప్రతి నెల రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తున్న బియ్యాన్ని స్థానిక కిరాణా షాపుల వారు ఇతర చిరు వ్యక్తులు లబ్ధిదారుల నుంచి చౌకగా కొనుగోలు చేసి రైస్ మిల్లర్లకు విక్రయిస్తున్నారు. కొందరు రేషన్ డీలర్లు లబ్ధిదారుల నుంచి బియ్యం తీసుకుని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. అధికారులు అప్పుడప్పుడు తనిఖీలు చేపట్టి కేసులు నమోదు చేసినప్పటికీ అక్రమాలను అరికట్టలేక పోతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలి.

- ఉప్పలపు శేషునాథ్,
పి.నైనవరం గ్రామం, కృష్ణా జిల్లా.

కవిత్వం

రూపం మార్చుకుంటూ... కాలం...

కసికాలం కలికాలం
ప్రకృతి వికృతిగా రూపుదాల్చుతూ
వికృతపు పోకడలు పోతున్న కాలం
కాయకష్టాన్ని కన్నీరుగా మార్చేస్తూ
గింజను గుంజకు ఉరివేస్తూ
కర్షకుడ్ని అకాలపు కన్నీటి వానల్లో
ముంచేస్తూ గుండెలు తూట్లు పోడిచేస్తూ...

ఆరుగాలం అహరహం
పిడికెడు ముద్ద కోసం
మెతుకు మెతుకు కూడబెట్టి
తను ఓ ముద్ద తిని పది ముద్దలు
పది మందికీ పెట్టాలని
అంగాంగం గాయం చేసుకుంటూ
అశ్రువులను రుధిరంగా చిలికి
పండించుకుంటూ పోతుంటే...

అకాలపు వృష్టిని
ఆ కర్షకరాజు కష్టాన్ని ఏమార్చి
తుపాను రూపంగా మార్చి
తుంపర తుంపర్లను వాడి చినుకుల్జేసి
సమ్మెటపోట్లగా మార్చి
కసిదీరా గుండెలపై కొడుతుంటే
ఆ దెబ్బలకు కుదేలై పోతూ

మంచు ముక్కల్లా విరిగి కరిగిపోతున్న
తమ జీవితాలను నిలబెట్టమని
వర్షంలో కలిసిపోయిన
తమ కన్నీటిని చూసైనా ద్రవించి
పన్నీటి వర్షంగా మార్చి
అశ్రునయనాలతో
తమకు దిక్కుచూపమని
హృదయంలేని పాలకులను
నలుదిక్కులా దీనంగా ప్రార్థిస్తూ కర్షకరేడు !

- నాగముని. యం,
సీనియర్ అసిస్టెంట్, విద్యుత్ శాఖ,
సెల్ : 9490856185

సమస్య

స్కీమ్ వర్కర్లను రెగ్యులరైజ్ చెయ్యాలి



> **ఈ పథకాలను అమలు చేయడంలో కీలక పాత్ర పోషిస్తూ, ప్రజలకు ప్రాథమిక సేవలను అందజేసే స్కీమ్ వర్కర్లను మాత్రం కార్మికులుగా గుర్తించరు. 'వాలంటీర్లు'గానే పరిగణిస్తున్నారు. వీరికి 'గౌరవ వేతనం', 'ప్రోత్సాహకాలు' మాత్రమే చెల్లిస్తున్నారు. 30-35 సంవత్సరాల పాటు పనిచేసిన తర్వాత స్కీమ్ వర్కర్లను తొలగించి, పించను, ఎలాంటి సామాజిక భద్రతా ప్రయోజనాలు లేకుండా ఇంటికి పంపిస్తున్నారు.**

పేద ప్రజలకు సంక్షేమ పథకాలు, పౌష్టికాహారం, విద్య, వైద్యం తదితర సేవలను అందించడంలో స్కీమ్ వర్కర్లదే కీలక పాత్ర. అంగన్వాడీ, మధ్యాహ్న భోజనం, ఆశా, సర్వశిక్షా అభియాన్, ఐకెపి, కస్తూర్బా, స్వచ్ఛ కార్మిక...తదితర పథకాలలో దేశవ్యాప్తంగా సుమారు కోటి మంది కార్మికులు పనిచేస్తున్నారు.

మోడీ ప్రభుత్వం వచ్చాక 2014 సంవత్సరం నుండి పథకాల్లో ప్రాథమిక నిర్మాణ మార్పులు జరిగాయి. బడ్జెట్‌లో కోతలు విధించారు. ప్రణాళికా సంఘాన్ని నిర్వీర్యం చేశారు. మొదటి బడ్జెట్ సందర్భంగా ఐసిడిఎస్ బడ్జెట్‌లో 55 శాతం, మధ్యాహ్న భోజన బడ్జెట్‌లో 30 శాతం, ఎన్‌హెచ్ఎమ్ బడ్జెట్‌లో 20 శాతం తగ్గించింది. వేదాంత, పెప్సికో, పతంజలి వంటి కార్పొరేట్లకు, ఇస్కాన్ వంటి కార్పొరేట్ ఎన్జీవోలకు బాధ్యతలు అప్పగించడం ద్వారా ఈ పథకాల ప్రైవేటీకరణ జరుగుతోంది. ఇప్పుడు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ పేరుతో పన్నులు ఎగవేసేందుకు, సడలింపులకు, కార్పొరేట్లు లాభాలు ఆర్జించుకునేందుకు...సంక్షేమ పథకాలు సువర్ణ అవకాశాలుగా మారాయి. కార్పొరేట్లు, బ్యూరోక్రాట్లు, అధికార రాజకీయ పార్టీల నేతల అపవిత్ర బంధంతో ఇదంతా జరుగుతోంది.

అదే సమయంలో, మోడీ ప్రభుత్వం పథకాల గురించిన ప్రచారం కోసం కోట్లాది రూపాయల ప్రజాధనం ఖర్చు చేస్తోంది. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు వివిధ పథకాల పేర్లను మార్చివేస్తోంది. మధ్యాహ్న భోజన పథకం పేరును పీఎం పోషణ్ శక్తి మిషన్‌గా, అంగన్‌వాడీని పోషణ్ మిషన్‌గా మార్చింది. కార్పొరేట్ సంస్థల ప్రమేయంతో అంగన్‌వాడీ కేంద్రాల పేరును 'నంద్ ఘర్'గా మార్చింది.

పథకాలు లబ్ధిదారులకు అందాలంటే ఆధార్ లింక్ తప్పనిసరి చేసింది. ఎన్ఇపి-2020 కింద పాఠశాలలకు 3-6 సంవత్సరాల వయస్సు గల పిల్లలను అప్పగిస్తోంది. కార్పొరేట్లు నడిపే కేంద్రీకృత వంటగదులను ప్రవేశ పెట్టడం ద్వారా ఎమ్‌డిఎమ్ పథకాన్ని ప్రైవేటీకరిస్తోంది. జాతీయ డిజిటల్ మిషన్ ద్వారా ప్రజారోగ్యాన్ని ప్రైవేటీకరిస్తోంది. ఈ చర్యలన్నీ సదరు పథకాలను నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం వేస్తున్న ఎత్తుగడే.

ఈ పథకాలను అమలు చేయడంలో కీలక పాత్ర పోషిస్తూ, ప్రజలకు ప్రాథమిక సేవలను అందజేసే స్కీమ్ వర్కర్లను మాత్రం కార్మికులుగా గుర్తించరు. 'వాలంటీర్లు'గానే పరిగణిస్తున్నారు. వీరికి 'గౌరవ వేతనం', 'ప్రోత్సాహకాలు' మాత్రమే చెల్లిస్తున్నారు. స్కీమ్ వర్కర్లు జీతాలు లేకుండా, తక్కువ వేతనంతో పని చేస్తూ ప్రతి సంవత్సరం ప్రభుత్వానికి లక్షల కోట్ల రూపాయలను సబ్సిడీగా ఇస్తున్నారు. 30-35 సంవత్సరాల పాటు ప్రభుత్వంలో పనిచేసిన తర్వాత స్కీమ్ వర్కర్లను తొలగించి, పింఛను, ఎలాంటి సామాజిక భద్రతా ప్రయోజనాలు లేకుండా ఇంటికి పంపిస్తున్నారు.

వివిధ ప్రభుత్వ పథకాల్లో ఉన్న స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించకుండా... సేవా రంగంలో శ్రమ దోపిడీని అధికారికంగా మార్చారు. ఆశా, అంగన్‌వాడీ, ఎమ్‌డిఎమ్ వర్కర్లతో సహా స్కీమ్ వర్కర్ల దారుణ శ్రమ దోపిడీ జరుగుతోంది.

ముఖ్యంగా కోవిడ్ మహమ్మారి సమయంలో ఆరు నుండి పన్నెండు గంటల పాటు నిర్దేశించిన విధులతో పాటు, స్కీమ్ వర్కర్లు (ముఖ్యంగా ఆశా, అంగన్‌వాడీ వర్కర్లు) వివిధ శాఖల ద్వారా సర్వేలు, వివిధ సేవలను అందించే అదనపు పనులకు కేటాయించారు. ఎమ్‌డిఎమ్ స్కీమ్‌లో మధ్యాహ్న భోజన కార్మికులు వంట చేయడమే కాకుండా పాఠశాలలో స్వీపర్, ప్యూన్ పని కూడా చేయాలని ఆదేశిస్తున్నారు. వీరికి సెలవులు తరచూ నిరాకరిస్తున్నారు. ఆశా వర్కర్లు, ఎమ్‌డిఎమ్ వర్కర్లు ప్రసూతి సెలవులకు కూడా అర్హులు కాదు. ఉద్యోగ భద్రత లేదని, వారిని తొలగిస్తామని బెదిరిస్తున్నారు.

ఉమ్మడి ట్రేడ్ యూనియన్ వేదిక ఆధ్వర్యంలో స్కీమ్ వర్కర్లు సుదీర్ఘ పోరాటాల ద్వారా సాధించుకున్న 45వ ఐఎల్‌సి సిఫార్సులు ఉన్నప్పటికీ వారిని క్రమబద్ధీకరించలేదు. కనీస వేతనాలు, సామాజిక భద్రత లేవు. పెన్షన్ చెల్లించటం లేదు. వారు ఏ కార్మిక చట్టం పరిధిలోకీ రారు. పైగా, అనేక పోరాటాల ద్వారా సంపాదించుకున్న కనీస వేతనాలు, ఎనిమిది గంటల పనిదినం, సామాజిక భద్రత, సంఘం మరియు సమ్మె హక్కుతో సహా అన్ని హక్కులనూ నాలుగు లేబర్ కోడ్‌ల ద్వారా ప్రభుత్వం తొలగిస్తోంది.

డిమాండ్లు ఇవీ...

- లక్షలాది మంది పేద ప్రజలకు ముఖ్యంగా మహిళలు, పిల్లలకు పౌష్టికాహారం, ప్రాథమిక ఆరోగ్యాన్ని అందిస్తున్న ఐసిడిఎస్, ఎన్‌హెచ్ఎమ్, ఎమ్‌డిఎమ్ వంటి పథకాలను నాణ్యతతో సార్వత్రీకరించాలి.
- తగిన బడ్జెట్ కేటాయింపులు చేయాలి.
- స్కీమ్ వర్కర్లందరినీ రెగ్యులరైజ్ చేయాలి. 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫార్సులను అమలు చేయాలి. వీటి ప్రకారం స్కీమ్ కార్మికులకు నెలకు రూ. 26 వేలు కనీస వేతనం, నెలకు రూ. 6 వేలు పెన్షన్, ప్రావిడెంట్ ఫండ్, ఇఎస్ఐ, గ్రాట్యుటీ మొదలైన అన్ని సామాజిక భద్రతా చర్యలను అమలు చేయాలి.
- అన్ని రాష్ట్రాల్లోని వివిధ వర్గాల స్కీమ్ వర్కర్లకు ఒకే విధమైన సర్వీస్ నిబంధనలు ఉండాలి.
- పథకాల ప్రైవేటీకరణను ఆపాలి.
- ఎన్ఇపి-2020, నేషనల్ డిజిటల్ హెల్త్ మిషన్ (ఎన్‌డిహెచ్ఎమ్)ని ఉపసంహరించుకోవాలి.
- నాలుగు లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలి.
- స్కీమ్ వర్కర్లను కార్మిక చట్టాల పరిధిలో చేర్చాలి.

- ఎ.ఆర్. సింధు,
సిఐటియు జాతీయ కార్యదర్శి.

★

అనిల్ దేశ్‌ముఖ్‌కు బెయిల్

ముంబయి : అవినీతి కేసులో మహారాష్ట్ర మాజీ హోం మంత్రి అనిల్ దేశ్‌ముఖ్‌కు బాంబే హైకోర్టు సోమవారం బెయిల్ మంజూరు చేసింది. లక్ష రూపాయల పూచీకత్తుతో దేశ్‌ముఖ్‌ను విడుదల చేయాలని ధర్మాసనం ఆదేశించింది. దీనికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో అప్పీల్ చేయడానికి సిబిఐ సమయం కోరడంతో 10 రోజుల తరువాత ఈ ఆదేశాలు అమల్లోకి వస్తాయి. ఇడి మనీలాండరింగ్ కేసులో అక్టోబర్ 4నే దేశ్‌ముఖ్‌కు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. 2021 మార్చి 20న దేశ్‌ముఖ్‌పై ఈ అవినీతి కేసు నమోదయింది. దేశ్‌ముఖ్ అవినీతికి పాల్పడుతున్నారని ముంబయి మాజీ పోలీస్ కమిషనర్ పరమ్ బీర్ సింగ్ ఆరోపించారు. ఈ కేసును విచారణ చేయాలని ఏప్రిల్ 5, 2021న సిబిఐను హైకోర్టు ఆదేశించింది.

రెండేళ్ల ముందే ఎన్నికలు

● పెరూలో నిరసనలకు తలవంచిన కొత్త అధ్యక్షురాలు

లిమా : ఆకస్మాత్తుగా నిర్బంధించిన పెరూ మాజీ అధ్యక్షుడు పెడ్రో కాస్టిల్లోను విడుదల చేయాలని దేశవ్యాప్తంగా రోజు రోజుకూ నిరసనలు ఉధృతమవుతుండడంతో ఆ దేశ కొత్త అధ్యక్షురాలు డినా బోలువార్టే దిగొచ్చారు. 2024 ఏప్రిల్‌లో పార్లమెంట్, అధ్యక్ష పదవికి ఎన్నికలు నిర్వహిస్తామని ప్రకటించారు. వాస్తవంగా 2026లో జరగాల్సిన ఈ ఎన్నికలను రెండేళ్ల ముందే నిర్వహిస్తామని తెలిపారు. సోమవారం జాతీయ టెలివిజన్‌లో ప్రసంగిస్తూ ఆమె ఈ విషయాన్ని తెలియచేశారు. అండీస్‌లో ఇద్దరు ఈ నిరసనల్లో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందారు. మరో 16 మంది గాయపడ్డారు. వామపక్ష అనుకూల అధ్యక్షులు పెడ్రో కాస్టిల్లోను అమెరికా, పెరూలోని కార్పొరేట్ శక్తులు పార్లమెంట్ కుట్ర ద్వారా బుధవారం పదవి నుంచి తొలగించాయి.

రాజ్యసభలో ఇంధన పరిరక్షణ బిల్లు ఆమోదం


సిపిఎం ఎంపి వి.శివదాసన్

● దేశ సమాఖ్య వ్యవస్థకు వ్యతిరేకం : వి.శివదాసన్ ● లోక్‌సభలో హిందీ వివాదం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రాజ్యసభలో ఇంధన పరిరక్షణ బిల్లు ఆమోదం పొందింది. సోమవారం రాజ్యసభలో కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి ఆర్‌కె సింగ్ ఇంధన పరిరక్షణ (సవరణ) బిల్లును ప్రవేశపెట్టారు. కార్బన్ క్రెడిట్ ట్రేడింగ్ స్కీమ్‌ను పేర్కొనడానికి కేంద్రానికి అధికారం కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్న ఈబిల్లుపై రాజ్యసభలో చర్చ జరిగింది. అనంతరం మూజువాణి ఓటుతో బిల్లును ఆమోదించుకున్నారు. సిపిఎం ఎంపి వి.శివదాసన్ మాట్లాడుతూ సామాన్యులు ఎదుర్కొంటున్న సమస్యలను ఈ బిల్లులో ప్రస్తావించలేదని చెప్పారు. కేంద్రీకరణ విధానాన్ని ప్రోత్సహిస్తున్నారని, అధికారాలన్నీ కేంద్రం చేతుల్లో పెట్టారని విమర్శించారు. దేశ ప్రాథమిక సూత్రం వికేంద్రీకరణ అని, ఈ బిల్లు దేశ సమాఖ్య వ్యవస్థకు వ్యతిరేకమని అన్నారు. దేశ సమాఖ్య వ్యవస్థను పరిరక్షించాలని, వికేంద్రీకరణను ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు. ఈ బిల్లు బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీని ప్రతిబింబిస్తుందని, ఇందులో కూడా కేంద్రీకరణ విధానాన్ని అమలు చేశారని విమర్శించారు. బ్యూరో ఆఫ్ ఎనర్జీలో ఐదు రాష్ట్రాలకే ప్రాతినిధ్యం ఉంటుందని బిల్లులో పేర్కొన్నారని, దీనివల్ల మెజార్టీ రాష్ట్రాల అభిప్రాయాలు అందులో నమోదు కావని అన్నారు. దీనివల్ల రాష్ట్రాల హక్కులకు కోత పెడుతోందని విమర్శించారు. అన్ని రాష్ట్రాలు తమ అభిప్రాయాలను చెప్పడం వాటి హక్కని, కనుక అన్ని రాష్ట్రాలకు ప్రాతినిధ్యం ఉండాలని డిమాండ్ చేశారు. ఇందులో రైతుల ప్రతినిధులు కూడా లేరని చెప్పారు. దేశంలో 30 శాతం విద్యుత్ వినియోగం వ్యవసాయరంగం చేస్తోందని, ఈ బిల్లులో వ్యవసాయ రంగాన్ని పరిగణలోకి తీసుకోలేదని అన్నారు. ఈ బ్యూరో ఆఫ్ ఎనర్జీలో పారిశ్రామిక వేత్తలు, బడా ఉత్పత్తిదారులతో సహా బడా కార్పొరేట్లు కూడా ఉన్నారని, ఎందుకు రైతులు, కార్మికులను అనుమతించడం లేదని ప్రశ్నించారు. రైతులు, కార్మికుల ప్రతినిధులను కూడా బ్యూరో ఆఫ్ ఎనర్జీలో చేర్చాలని డిమాండ్ చేశారు. కార్బన్ ట్రేడింగ్, ఎనర్జీ కన్సర్వేషన్ పద్దతులు రాష్ట్రాల మధ్య వేర్వేరుగా ఉన్నాయని, రాష్ట్రాల ప్రత్యేకతను అంశాలను కూడా ఉన్నాయని తెలిపారు. దీనిలో కూడా అన్ని రాష్ట్రాలకు హక్కు కల్పించాలని కోరారు. వైసిపి ఎంపి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఈ బిల్లుకు మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. టిడిపి ఎంపి కనకమేడల రవీంద్ర కుమార్ ఈ బిల్లును సమర్ధిస్తూనే కొన్ని సూచనలు చేశారు.

లోక్‌సభలో హిందీ దుమారం

లోక్‌సభలో జబీవిలి ఉత్తరప్రదేశ్‌లోని మెయిన్‌పురి స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో గెలుపొందిన సమాజ్‌వాదీ పార్టీ ఎంపి డింపుల్ యాదవ్ ప్రమాణ స్వీకారం చేశారు. కరెన్సీ నోట్ల నుంచి మహాత్మా గాంధీ చిత్రాన్ని తొలగించే ఆలోచన లేదని లోక్‌సభలో ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. కాంగ్రెస్ తెలంగాణ ఎంపి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ దేశ కరెన్సీ రూపాయి విలువ రోజు రోజుకూ క్షీణిస్తోందని, ఒక డాలర్‌కు రూ.83 స్థాయికి పతనమైందని అన్నారు. 2013లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రభుత్వంపై అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రి, నేటి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేసిన విమర్శలను రేవంత్ రెడ్డి ప్రస్తావించారు. "నేడు రూపాయి ఐసియులో ఉంది. తమిళులు ఈ వ్యక్తిని (ఆర్థిక మంత్రి చిదంబరం) ఢిల్లీకి ఎందుకు పంపించారో నాకు అర్థం కావడం లేదు" అని మోడీ 2013 అక్టోబరులో ట్వీట్ చేశారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. రూపాయిని ఐసియు నుంచి తిరిగి ఇంటికి తీసుకురావ డానికి ప్రభుత్వం వద్ద కార్యాచరణ ప్రణాళిక ఏదైనా ఉందా? అని ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు నిర్మల సీతారామన్ సమాధానం చెప్తూ, ప్రతి కరెన్సీతోనూ భారతీయ రూపాయి బలంగా ఉందని చెప్పారు. దేశం అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ అని, ఇది ప్రతిపక్షాలకు సమస్యగా మారిందని అన్నారు. ఈ సందర్భం లోనే తెలంగాణ నుంచి వచ్చిన సభ్యు లకు హిందీ సరిగా రాదు (కమ్ జోర్ హై), నాకు కూడా సరిగా హిందీ రాదు (మేరా హిందీ భీ కమ్ జోర్ హై) సరిగా లేని హిందీ ప్రశ్నకి, సరిగా రాని హిందీలోనే జవాబు చెబు తాను అని నిర్మల అన్నారు. వెంటనే రేవంత్ రెడ్డి తాను శూద్రుడిని అని, తనకు సరిగా హిందీ రాదని, బ్రాహ్మణవాదులే సరైన హిందీ మాట్లాడ తారని ఎద్దేవా చేశారు.

గుజరాత్ సీఎంగా భూపేంద్ర పటేల్ ప్రమాణస్వీకారం

● 25 మంది మంత్రులు కూడా



గాంధీనగర్ : గుజరాత్ ముఖ్యమంత్రిగా భూపేంద్రపటేల్ ప్రమాణస్వీకారం చేశారు. సీఎంగా ఆయన వరుసగా రెండోసారి బాధ్యతలు స్వీకరించారు. గాంధీనగర్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధాని మోడీ సహా కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, పలువురు ప్రముఖులు హాజరయ్యారు. కొత్త సచివాలయం సమీపంలోని హెలిప్యాడ్ గ్రౌండ్‌లో ఈ కార్యక్రమం జరిగింది. గవర్నర్ ఆచార్య దేవవ్రత్ సిఎంగా పటేల్‌తో ప్రమాణం చేయించారు. దీంతో భూపేంద్ర పటేల్ రాష్ట్ర 18వ సిఎంగా బాధ్యతలు చేపట్టారు. గుజరాత్ క్యాబినెట్‌లో బీజేపీ నేతలు హర్ష సంఘవి, జగదీశ్ విశ్వకర్మ, నరేశ్ పటేల్, బచుభాయ్ ఖబద్, పర్షోత్తమ్ సోలంకి లు సహా మొత్తం 25 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, అసోం, ఉత్తరాఖండ్, త్రిపుర సిఎంలు యోగి ఆదిత్యనాథ్, శివరాజ్ సింగ్ చౌహాన్, బస్వరాజ్ బొమ్మై, హిమంత విశ్వ శర్మ, పుష్కర్ ధామి, మాణిక్ సాహా, పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు

ICICI Home Finance

రిజిస్టర్డ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఈస్ట్), ముంబై-400051.
కార్పొరేట్ ఆఫీస్: ఐసిఐసిఐ హెచ్ఎఫ్‌సి టవర్, జెబి నగర్, అంధేరీ కుర్లా రోడ్, అంధేరీ ఈస్ట్, ముంబయి 400059
బ్రాంచ్ ఆఫీస్: సుప్రియ టవర్స్, 1వ ఫ్లోర్, డోర్ నెం.౯37౯155, 4/15, బ్రాడీపేట, గుంటూరు ఆంధ్రప్రదేశ్ 522002

దిగువ పేర్కొనబడిన రుణగ్రహీత/లు ఐసిఐసిఐ హెూం ఫైనాన్స్ నుండి పొందిన రుణసౌకర్యానికి సంబంధించిన అసలు, వడ్డీ మొత్తాలను సకాలంలో చెల్లించటంలో విఫలమైనందున వారి రుణఖాతాలు నిరర్థక ఆస్తులు(ఎన్‌పిఎ)గా వర్గీకరింపబడ్డాయి. సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(12)తో పాటు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 3 నిబంధనల మేరకు బకాయి సొమ్మును నోటీసు అందిన 60 రోజుల్లో చెల్లించాల్సిందిగా కోరుతూ వారికి డిమాండ్ నోటీసు జారీ చేయబడినది.
అయితే రుణగ్రహీతలు తమ బకాయిలను నిర్దేశిత గడువులోగా చెల్లించటంలో విఫలమవటంతో దిగువ సంతకం దారైన ఐసిఐసిఐ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి పైన పేర్కొనబడిన చట్టంలోని సెక్షన్ 13(4)తో పాటు పైన పేర్కొనబడిన రూల్స్‌లోని రూల్ 8 నిబంధనల మేరకు సంక్రమించిన అధికారాలతో వారు తన రుణ సౌకర్యం కోసం తనఖా పెట్టిన దిగువ పేర్కొనబడిన ఆస్తులను దిగువ పేర్కొనబడిన తేదీలలో స్వాధీనం చేసుకున్నారు. ఐసిఐసిఐ హెూం ఫైనాన్స్ తనఖాలో వున్న ఆస్తులపై ఎటువంటి లావాదేవీలకు పాల్పడరాదని సాధారణ ప్రజానీకానికి, ముఖ్యంగా రుణగ్రహీతలకు తెలియచేయటమైనది.

క్ర. సం	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు/ లోను ఖాతా సంఖ్య	ఆస్థి వివరణ/ స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేదీ/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ)	శాఖ పేరు
1.	బాలరాజు కోటం రాజు (రుణగ్రహీత) LHGTR00001373619	గుంటూరు అగతవరప్పాడు సాయినగర్ 4వ లైన్ డోర్ నెం.15-16-62, అమ్మవారి గుడి 160. హద్దులు: ఉత్తరం. అనూషకు చెందిన ఆస్థి. 26.4 అడుగులు, దక్షిణం. గోడినేని స్వరాజ్యంకు చెందిన ఆస్థి 25.4 అడుగులు, తూర్పు. 25 అడుగుల రోడ్డు 24.1 అడుగులు, పశ్చిమం. నూనె వెంకట సురేష్‌కుమార్‌కు చెందిన ఆస్థి 24.1 అడుగులు. స్వాధీనతా తేదీ 08-డిసెంబర్ 2022.	08-09-2022 Rs. 26,31,382/-	గుంటూరు - బి
2.	పల్లపోతు గౌరీశంకర్ (రుణగ్రహీత) LHGTR00001420826	గుంటూరు జిల్లా తాడికొండ మండలం, తాడికొండ గ్రామం 522236 బడేపురం రోడ్ డోర్ నెం.361-1. హద్దులు: ఉత్తరం. కలువకొలను నారాయణమ్మ, దక్షిణం. కలువకొలను నారాయణమ్మ, తూర్పు. పంచాయితీ బజారు, పశ్చిమం. ఓసూరి సాంబయ్యకు చెందిన ఆస్థి. స్వాధీనతా తేదీ 08-డిసెంబర్ 2022.	08-09-2022 Rs. 46,08,035/-	గుంటూరు - బి
3.	నాయుడోల్ల వెంకటేష్ (రుణగ్రహీత) LHGTR00001395813	గుంటూరుజిల్లా సత్తెనపల్లి మండలం వావిలాల గ్రామం 522004, డోర్ నెం. 23-1-64 సమీపంలో. 73/2, 74/2. హద్దులు: ఉత్తరం. ఫ్లాట్ నెం.31 37, దక్షిణం. ఇతరుల ఆస్థి, 51, తూర్పు. 25 అడుగుల రోడ్డు 26, పశ్చిమం. ఇతరుల ఆస్థి 32. స్వాధీనతా తేదీ 09 డిసెంబర్ 2022.	08-09-2022 Rs. 29,53,474/-	గుంటూరు - బి
4.	నాయుడోల్ల వెంకటేష్ (రుణగ్రహీత) LHGTR00001398815	గుంటూరుజిల్లా సత్తెనపల్లి మండలం వావిలాల గ్రామం 522004, డోర్ నెం. 23-1-64 సమీపంలో 73/2, 74/3. హద్దులు: ఉత్తరం. ఫ్లాట్ నెం.31 37, దక్షిణం. ఇతరుల ఆస్థి, 51, తూర్పు. 25 అడుగుల రోడ్డు 26, పశ్చిమం. ఇతరుల ఆస్థి 32. స్వాధీనతా తేదీ 09 డిసెంబర్ 2022.	08-09-2022 Rs. 1,00,582/-	గుంటూరు - బి

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ లోని 8,9 నిబంధనల మేరకు ఈ నోటీసు ప్రచురితమైన 30 రోజుల్లోగా బకాయి సొమ్మును చెల్లించవలసిందిగా పైన పేర్కొనబడిన రుణగ్రహీత/లు, మరియు/లేదా వారి హామీదారులు సూచించబడుతున్నారు. లేనియెడల పైన పేర్కొన్న నిబంధనల్లోని 8,9 నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడునని తెలియచేయటమైనది.

తేదీ: డిసెంబర్ 13, 2022
స్థలం: గుంటూరు

అధీకృత అధికారి
ఐసిఐసిఐ హెూం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్.

నిర్భయ వాహనాలతో ఎమ్మెల్యేలకు సెక్యూరిటీ

● ఏక్‌నాథ్ షిండే ఎమ్మెల్యేలకు అప్పగింత
● పోలీస్ స్టేషన్లకు పంపాక.. తిరిగి విఐపిలకు

న్యూఢిల్లీ : మహిళల రక్షణకు ఉపయోగించాల్సిన 'నిర్భయ' పోలీస్ వాహనాలు మహారాష్ట్రలో ఎమ్మెల్యేల ఇండ్లకు తరలాయి. మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండేతో తిరుగుబాటు చేసిన ఎమ్మెల్యేలకు విఐపి రక్షణ కింద ఆ వాహనాల్ని అందజేసినట్టు దినపత్రికల్లో వార్తా కథనాలు వెలువడ్డాయి. ఈ అంశం ఆ రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. మహారాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి సచిన్ సావంత్ మాట్లాడుతూ, "మహిళల రక్షణ కోసం వినియోగించాల్సిన వాహనాల్ని ఎమ్మెల్యేల రక్షణకు వాడతారా? ఇది చాలా భయంకరమైన, ఆందోళన కలిగించే సంగతి" అని అన్నారు. "నిర్భయ ఫండ్‌తో సేకరించిన వాహనాల్ని ఎమ్మెల్యేలకు ఇస్తారా? ఇలా అధికార దుర్వినియోగం చేయటం షిండే-బిజెపి సర్కార్‌కు సిగ్గుచేటు" అంటూ ఎన్‌సిపి అధికార ప్రతినిధి క్లైడ్ క్రాస్టో అన్నారు. 2013లో కేంద్రం నిర్భయ చట్టం తీసుకొచ్చాక, మహిళా రక్షణ నిమిత్తం ఉపయోగించాలని ఆయా రాష్ట్రాలకు 'నిర్భయ వాహనాల్ని' సమకూరుస్తోంది. ఈ ఏడాది జూన్‌లో మహారాష్ట్రలో 220 బొలేరోలు, 35 ఎర్టిగాలు, 313 పల్సర్ బైకులు, 200 యాక్టీవాలు 'నిర్భయ' ఫండ్ కింద ముంబయి పోలీసులకు అందాయి. వీటిని జులైలో రాష్ట్రంలో అవసరమైన 97 పోలీస్ స్టేషన్లకు ఉన్నతాధికారులు పంపిణీ చేశారు. ఇందులో పదుల సంఖ్యలో వాహనాల్ని వెనక్కి తెప్పించి..వీఐపీ సెక్యూరిటీ సెక్షన్‌కు పంపారు. ఒక జాతీయ ఆంగ్ల దినపత్రిక 'నిర్భయ నిధుల' దుర్వినియోగంపై ఈ వార్తా కథనం ప్రచురించింది. దీంతో షిండే-బీజేపీ సర్కార్ తీరుపై సర్వత్రా ఆగ్రహం పెల్లుబుకుతోంది. దీనిపై సీఎం ఏక్‌నాథ్ షిండే, డిప్యూటీ సీఎం ఫడ్నవీస్ ఇప్పటివరకూ స్పందించలేదు. దీని గురించి ఓ పోలీస్ ఉన్నతాధికారి మాట్లాడుతూ, "నిర్భయ నిధులతో సేకరించిన వాహనాల్లో 47 బొలేరోలు వీఐపీ సెక్యూరిటీ సెక్షన్‌కు తరలివెళ్లాయి. వీటిని సీఎం ఏక్‌నాథ్ షిండేకు చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలకు వై-ప్లస్ సెక్యూరిటీలో భాగంగా అందజేశార"ని చెప్పారు. ఈ సంగతి వెలుగులోకి వచ్చాక ఉద్ధవ్ థాకరేకు చెందిన ఎమ్మెల్యేలు, నాయకులు, కాంగ్రెస్, ఎన్సీపీ నాయకులు బీజేపీ-షిండే సర్కార్ అధికార దుర్వినియోగంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఎస్‌సి వర్గీకరణ రిజర్వేషన్లు అమలు కోసం ఆందోళన

● ఆందోళనకారుల అరెస్టు

బెంగళూరు : షెడ్యూల్ కులాల్లో అంతర్గత రిజర్వేషన్లు అమలు చేయాలనే డిమాండ్‌తో ఆందోళన చేస్తున్న వారిపై కర్ణాటక పోలీసులు విరుచుకుపడ్డారు. వారిని చెదరగొట్టడానికి లాఠీఛార్జీ చేయడమే కాకుండా, కొంతమందిని అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో కొంతమంది ఆందోళనకారులు గాయపడ్డారు. షెడ్యూల్ కులాల్లో అంతర్గత రిజర్వేషన్లు అమలు చేయాలనే డిమాండ్‌పై ఒత్తిడి తీసుకుని వచ్చేందుకు బెంగళూరులోని ఫ్రీడమ్ పార్క్ వద్ద ఆందోళనకారులు ముందుగా సమావేశమయ్యారు. తరువాత తమ డిమాండ్‌తో మొమోరాండం అందజేసేందుకు ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై నివాసం వైపునకు మార్చ్‌గా బయలుదేరారు. వీరిని పోలీసులు అడ్డుకుని, బలవంతంగా అరెస్టు చేశారు. బిజెపి ప్రభుత్వ చర్యను కాంగ్రెస్ నాయకులు సిద్ధరామయ్య తీవ్రంగా విమర్శించారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే జస్టిస్ ఎజె సదాశివ కమిషన్ నివేదిక సిఫార్సు ప్రకారం షెడ్యూల్డ్ కులాల్లో అంతర్గత రిజర్వేషన్లు అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

ఎరుపెక్కిన త్రిసూర్

● నేటి నుంచి ఎఐకెఎస్ మహాసభ ● ప్రతినిధులు రాక



ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- త్రిసూర్ (కేరళ)

అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) 35వ ఆలిండియా మహాసభకు ఆతిథ్యమిస్తున్న కేరళ సాంస్కృతిక నగరంగా ప్రతిసిద్ధి గాంచిన త్రిసూర్ ముస్తాబైంది. ఈ నెల 13 నుంచి 16 వరకు మహాసభ నిర్వహణకు ఆహ్వానసంఘం అన్ని ఏర్పాట్లూ పూర్తి చేసింది. మహాసభకు వివిధ రాష్ట్రాల్లో రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికుల సమస్యలపై పోరాటాలకు నాయకత్వం వహించిన, ఉద్యమాల్లో భాగస్వాములైన 800 మంది ప్రతినిధులు, పరిశీలకులు హాజరవు తున్నారు. రెండు రోజుల నుంచే వివిధ రాష్ట్రాలకు నుంచి ప్రతినిధులు త్రిసూర్‌కు చేరుకుంటు న్నారు.

ఆవశ్యకత

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ వ్యవసాయ, రైతు వ్యతిరేక విధానాల వలన ఆ రంగం సంక్షోభంలో కూరుకుపోయింది. రైతుల ఆత్మహత్యల పరంపర సాగుతోంది. రైతు రక్షణ-వ్యవసాయ రంగ పరిరక్షణ నినాదంతో ప్రత్యామ్నాయ విధానాల కోసం ఎఐకెఎస్ పోరాడుతోంది. మోడీ ప్రభుత్వం తెచ్చిన మూడు నల్ల వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ సరిహద్దుల్లో ఏడాదికిపైన సాగిన రైతు పోరాటంలో ఎఐకెఎస్ కీలక పాత్ర పోషించింది. చివరికి బిజెపి సర్కారు నల్ల చట్టాలను రద్దు చేయాల్సి వచ్చింది. ఆ రోజు మోడీ ఇచ్చిన హామీల అమలుకు మలిదశ పోరాటానికి రైతు సంఘాలు సిద్ధమయ్యాయి. ఈ తరుణంలో జరుగుతున్న ఎఐకెఎస్ మహాసభకు ప్రాధాన్యత ఏర్పడింది. అంతేకాకుండా కేరళలోని వామపక్ష ప్రభుత్వం రైతు సంక్షేమంలో దేశంలోనే ఆదర్శంగా నిలవడంతో ఆ రాష్ట్రంలో ఎఐకెఎస్ మహాసభ జరగడం దేశ వ్యాప్తంగా రైతులను ఆకర్షిస్తోంది. దేశంలోని రైతు సంఘాల్లో ఎఐకెఎస్ అతి పెద్దది. దాదాపు కోటి 37 లక్షల సభ్యత్వం కలిగి ఉంది. మహాసభ సందర్భంగా దేశ వ్యాప్తంగా ప్రచార, ర్యాలీలు నిర్వహించారు.'ప్రతి గ్రామానికి సంఘం, ప్రతి రైతు సంఘంలో' అన్న నినాదంతో విస్తృత ప్రచారం చేశారు.

ఐదు జాతాలు రాక

దేశంలోని ఐదు ప్రాంతాల నుంచి బయలుదేరిన జాతాలు మహాసభ జరుగుతున్న త్రిసూర్‌కు సోమవారం చేరుకున్నాయి. తెలంగాణ కడవెండి నుంచి, తమిళనాడు కీళ్వంమణి, సేలం జైలు నుంచి, కేరళ ఉన్నప్ర-వాయలార్, కొయ్యూరు జాతాలు త్రిసూర్‌కు రాగా ఎఐకెఎస్ జాతీయ నేతలు స్వాగతం పలికారు. అమర వీరుల జ్యోతులను అందుకున్నారు. ఈ సందర్భంగా నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కేరళ సంప్రదాయ నృత్యాలు, రెడ్‌షర్ట్ వలంటీర్ల కవాతు ర్యాలీకి ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థి సెంటర్‌లో ఏర్పాటు చేసిన సభలో సంఘం నాయకులు హన్నన్ మొల్లా, విజూ కృష్ణన్, ప్రకాశన్ మాస్టారు, పి. కృష్ణ ప్రసాద్, ఎస్ దొరైరాజు, టి. సాగర్ పాల్గొన్నారు. అంతకుముందు ఎఐకెఎస్ పతాకాన్ని మహాసభ ఆహ్వానసంఘం ఛైర్మన్ కె రాధాకృష్ణన్ ఆవిష్కరించారు. మహాసభ జరుగుతున్న త్రిసూర్ నగరం ఎర్ర జెండాలు, తోరణాలతో ఎరుపెక్కింది. ప్రధాన కూడళ్లు, రోడ్లకు ఇరువైపులా ఎర్ర లైట్లతో అలంకరించారు. మహాసభ జరుగుతున్న లులు ఫంక్షన్ హాలు ప్రాంతం అందంగా ముస్తాబైంది.

భారత్‌కు భారీ ఓడల తయారీకి సాయం : రష్యా

మాస్కో : భారత్‌కు భారీ సామర్థ్యమున్న ఓడల తయారీకి సహాయం అందించనున్నట్లు రష్యా ఉప ప్రధాని అలెగ్జాండర్ నోవాక్ తెలిపారు. ఇప్పటికే చౌకగా ముడి చమురు అందించడానికి అంగీకరించిన రష్యా.. తాజా నిర్ణయం భారత్‌తో మరింత బంధం పెరగడానికి దోహదం చేయనుంది. డిసెంబర్ 9న మాస్కోలోని భారత రాయబారి పవన్ కపూర్‌తో రష్యా ఉప ప్రధాని అలెగ్జాండర్ నోవాక్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా భారత్ భారీ సామర్థ్యంతో ఓడలు నిర్మించుకోవడంలో, అద్దెకు తీసుకోవడంతో రష్యా పూర్తి సహకారం అందిస్తుందని నోవాక్ హామీ ఇచ్చారని రష్యా విదేశాంగ శాఖ వెల్లడించింది. రష్యా అమ్మే చమురు ధరలపై జి-7 దేశాలు విధించిన ఆంక్షలను భారత్ వ్యతిరేకించడాన్ని ఆ దేశ ప్రభుత్వం హర్షం వ్యక్తం చేయడంతో పాటుగా భారీ ఓడల తయారీకి మద్దతును పలికింది.

అనంతబాబుకు సుప్రీం మధ్యంతర బెయిల్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో, అమరావతి

మాజీ డ్రైవర్‌హత్య కేసులో ఎమ్మెల్సీ అనంతబాబుకు సుప్రీంకోర్టు మధ్యంతర బెయిలు మంజూరు చేసింది. ఏపి హైకోర్టు బెయిల్ నిరాకరించడంతో సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను సోమవారం జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ అభయ్ ఎస్ ఓకాలతో కూడిన ధర్మాసనం విచారించింది. పిటిషనర్ తరపు సీనియర్ న్యాయవాది కెవి విశ్వనాథ్ వాదనలు వినిపించారు. బాధితుడి తల్లి తరపున సిద్ధార్థ అగర్వాల్, మీనాక్షి అరోరా వాదనలు వినిపించారు. వాదనల అనంతరం పిటిషనర్‌ను కస్టడీలో ఉంచడం సరికాదని అభిప్రాయపడుతున్నట్లు ధర్మాసనం పేర్కొంది. ట్రయల్ కోర్టు సూచి ంచే నిబంధనలు, షరతులపై పిటిషనర్‌కు మధ్యంతర బెయిలు మంజూరు చేస్తున్నట్లు తెలిపింది. తదుపరి విచారణ 2023 మార్చి14న ప్రారంభమయ్యే వారానికి వాయిదా వేసింది.

హైకోర్టులో ముగిసిన వాదనలు

అనంతబాబు మాజీ డ్రైవర్, తమ కొడుకు సుబ్రహ్మణ్యం హత్య కేసు దర్యాప్తును సిబిఐకి అప్పగించాలంటూ తల్లిదండ్రులు దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై హైకోర్టు తీర్పు రిజర్వులో పెట్టింది. మృతుని తల్లిదండ్రులు నూకరత్నం, సత్యనారాయణ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై వాదనలు పూర్తి కావడంతో తీర్పును తర్వాత వెలువరిస్తామని జస్టిస్ ఆర్. రఘునందన్‌రావు సోమవారం వెల్లడించారు. పిటిషనర్ల తరపు లాయర్ జాడ శ్రవణ్‌కుమార్ వాదనలు వినిపిస్తూ, రాష్ట్ర పోలీసులపై నమ్మకం లేదని చెప్పారు.

బెయిల్ కోసం వైసిపి ఉత్సుకత : టిడిపి

దళిత యువకుడు సుబ్రహ్మణ్యాన్ని దారుణంగా చంపి మృతదేశాన్ని డోర్ డెలివరీ చేసిన వైసిపి ఎంఎల్‌సి అనంతబాబును రక్షించేందుకు, అతని బెయిల్‌కోసం జగన్ ప్రభుత్వం ఆదినుంచి ఎక్కడాలేని ఉత్సుకత చూపించిందని మాజీమంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్‌బాబు అన్నారు. టిడిపి కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.

HDFC WITH YOU, RIGHT THROUGH

హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్
బ్రాంచ్ ఆఫీస్: 1వ ఫ్లోర్, శ్రీహరి టవర్స్, 594ఎ-1-5/1, మేరి స్టెల్లా కాలేజ్ పక్కన, విజయవాడ 520008
CIN L70100MH1977PLC019916, Website: www.hdfc.com

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 సెక్షన్ 13(12), తోపాటు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 రూల్ 3 మేరకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుని దిగువ సంతకందారైన హెచ్‌డిఎఫ్‌సి అధీకృత అధికారి దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలు, తనఖాదారు, హామీదారులు, వారి చట్టబద్ధ వారసులు, ప్రతినిధులకు నోటీసు అందిన 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న రుణ బకాయి మొత్తము చెల్లింపు ప్రక్రియ పూర్తయ్యేవరకూ జమ అయ్యే వడ్డీ, వర్తించే ఇతర ఖర్చులు, ఛార్జీలతో కలిపి చెల్లించాల్సిందిగా కోరుతూ సెక్షన్ 2 కింద డిమాండ్ నోటీసులు జారీ చేశారు.

క్ర. సం.	రుణగ్రహీత(ల) పేర్లు,	బకాయిల చెల్లింపులు	డిమాండ్ నోటీసు తేది	స్వాధీనత తేది	స్థిరాస్తు(ల)/సెక్యూర్డ్ ఆస్తి(ల) యొక్కవివరణ
1	బావిశెట్టి చంద్రశేఖరరావు (రుణగ్రహీత), Loan A/c Nos: 640582055, 640582165, 641317803 & 641317865	Rs. 37,09,702/- as on 31-Jul-2022*	02-Sep-2022	08-Dec-2022 (లాంఛనపూర్వక స్వాధీనత)	గుంటూరుజిల్లా కొరిటెపాడు సబ్ డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, కొరిటెపాడు గ్రామం డోర్ నెం.176/2లో 78.5 చ.గజాలు లేదా 65.63 చ.మీటర్ల విస్తీర్ణంలో మున్సిపల్ అసెస్మెంట్ నెం. 41089, డోర్ నెం.4-15-39/ఎతో ఫ్లాట్ నెం.19 పడమర భాగంలో వున్న ఆర్‌సిసి భవనం (భవనం అనుమతి నెం.BPS/GUN/MO/4/5785315 dated 27/07/2015, హద్దులు: తూర్పు. మున్సిపల్ రోడ్, దక్షిణం. తన్నీరు రమణకు చెందిన ఆస్థి, మళ్లీ తూర్పున తన్నీరు రమణకు చెందిన ఆస్థి, మళ్లీ దక్షిణాన బిళ్ల వెంకటేశ్వర్లుకు చెందిన ఆస్థి, పశ్చిమం. ఫ్లాట్ నెం.16, ఉత్తరం. ఆలా సాంబశివరావుకు చెందిన ఆస్థి. ఈ హద్దుల మధ్య 78.5 చ.గజాలు లేదా 65.63 చ.మీటర్ల స్థలం, ఆర్‌సిసి భవనం, అన్ని ఈజ్‌మెంట్స్, హక్కులతో కలిపి.
2	కంచర్ల అనిల్‌కుమార్ (రుణగ్రహీత), కంచర్ల పౌల్ట్రీ ఫారమ్ (సహరుణగ్రహీత) కంచర్ల దీప్తి (సహరుణగ్రహీత), కంచర్ల అనిల్ కుమార్ (లేట్ కంచర్ల జాకబ్ (సహరుణగ్రహీత) చట్టబద్ధ వారసుడు/ప్రతినిధి, అందరూ లేట్ కంచర్ల జాకబ్ చట్టబద్ధ వారసులుగానే గుర్తింపబడ్డారు. Loan A/c Nos: 642835786 & 642835827	Rs. 13,09,049/- and Rs. 6,22,844/- in total Rs, 19,31,893/- as on 31-Jul-2022*	02-Sep-2022	08-Dec-2022 (లాంఛనపూర్వక స్వాధీనత)	గుంటూరు జిల్లా గుంటూరు మున్సిపాలిటీ పరిధిలోని రామచంద్రపుర అగ్రహారం (శ్రీనివాసరావు తోట 3వ క్రాస్‌రోడ్, 12వ లైన్‌లో డోర్ నెం. 4/1దీ కొత్త అసెస్మెంట్ నెం. 37143/DN,గత అసెస్మెంట్ నెం.108342, కొత్త డోర్ నెం.25-14-123/20, పాత మున్సిపల్ డోర్ నెం.25-17-123తో 81 చ.గజాలు లేదా 67.72 చ.మీటర్ల విస్తీర్ణంలో వున్న ఆర్‌సిసి భవనం, పరికరాలు మొత్తం. హద్దులు: తూర్పు. కంచర్ల అమృతరావుకు చెందిన ఆస్తి, దక్షిణం. షేక్ నాగూర్‌వలీకి చెందిన ఆస్థి, పశ్చిమం. పాలేటి హరికృష్ణకు చెందిన ఆస్థి, ఉత్తరం. 20 అడుగుల మున్సిపల్ కార్పొరేషన్ రోడ్.

చెల్లింపు ప్రక్రియ పూర్తయ్యే నాటికి జమ అయ్యే వడ్డీ, వర్తించే ఇతర ఖర్చులు, ఛార్జీలు కలిపి.
పైన పేర్కొనబడిన రుణగ్రహీత/లు బకాయి మొత్తాన్ని సకాలంలో చెల్లించటంలో విఫలమైనందున స్థిరాస్థి/ తనఖా ఆస్తులను పైన పేర్కొనబడిన చట్టం సెక్షన్ 13(4), రూల్ 8 ప్రకారం సంక్రమించిన అధికారాల మేరకు హెచ్‌డిఎఫ్‌సికి చెందిన అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతలు/ సాధారణ ప్రజానీకానికి తెలియచేయటమైనది.
పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్13(8) నిబంధనల ప్రకారం ఈ నోటీసు ద్వారా లభించిన గడువులోగా రుణగ్రహీత(లు), హామీదారులు బకాయి మొత్తమును పూర్తిగా చెల్లించి స్థిరాస్తులను విడిపించుకోవల్సిందిగా సూచించటమైనది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఆధీనంలో వున్న ఈ సెక్యూర్డ్ అస్సెట్స్‌తో ఎటువంటి లావాదేవీలకు పాల్పడరాదని సాధారణ ప్రజానీకానికి, ముఖ్యంగా రుణగ్రహీత(లు), తనఖాదారులకు ఈ నోటీసు ద్వారా సూచించటమైనది. ఇందుకు సంబంధించిన పంచనామా కాపీలను దిగువసంతకందారైన అధీకృత అధికారి వద్ద అన్ని పనిదినాలలో ఆఫీస్ పనిగంటల సమయంలో పొందవలసిందిగా సూచించటమైనది.

స్థలం: విజయవాడ
తేదీ: 12-12-2022

హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ తరుపున
సం/- (కె రవిశంకర్)
అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: రామన్ హౌజ్, హెచ్.టి. పరేఖ్ మార్గ్, 169, బ్యాక్‌బే రీక్లమేషన్, చర్చ్‌గేట్, ముంబాయి-400020.

Piramal Capital & Housing Finance

పిరామల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
(గతంలో దీవాన్ హౌసింగ్ ఫైనాన్స్ కార్పోరేషన్ లిమిటెడ్‌గా తెలిసినది)
CIN : L65910MH1984PLC032639

రిజిస్టర్డ్ కార్యాలయం: యూనిట్ నెం.601, 6వ అంతస్తు, పిరామల్ అమితి బిల్డింగ్, పిరామల్ అగస్త్యా కార్పొరేట్ పార్క్, కమాని జంక్షన్, ఫైర్ స్టేషన్ ఎదురుగా, ఎల్‌బిఎస్ మార్గ్, కుర్లా (వెస్ట్), ముంబయి-400070-టి+91 22 3802 4000.
బ్రాంచ్ కార్యాలయం: 7-1-615, 616 & 617/ఎ, ఇమేజ్ టవర్స్, 4వ అంతస్తు, అమీర్‌పేట్ మెయిన్ రోడ్, హైదరాబాద్-500016, తెలంగాణ.
సంప్రదించు వ్యక్తి: 1. దుర్గ విజయ ప్రసాద్ వానచర్ల-9493330003, 2. ఎల్.రమణ రావు: 9849271633, 3. రోహన్ స్వాంత్-9833143013,

ఇ- వేలం అమ్మకపు ప్రకటన- తాజా అమ్మకం

రుణగ్రహీత/ల నుండి బకాయి మొత్తాల రికవరీ కొరకు **సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002** క్రింద పిరామల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో డిహెచ్ఎఫ్ఎల్‌గా తెలిసినది) యొక్క అధీకృత అధికారిచే దిగువ పేర్కొన్న సెక్యూర్డు అసెట్ యొక్క స్వాధీనం చేసుకునేందుకు అనుగుణంగా భౌతిక స్వాధీనంలోని దిగువ వివరించినట్లుగా స్థిరాస్తి యొక్క కొనుగోలు కొరకు సీల్డు కవర్లలో **"ఎక్కడ ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే ప్రతిపాదికన"** క్రింది సంతకందారుడు ఆఫర్లను ఆహ్వానిస్తున్నారు, వివరాలు దిగువ విధంగా నాన్నాయి.

లోన్ కోడ్/ బ్రాంచ్/ రుణగ్రహీత(ల)/ సహ-రుణగ్రహీత(ల)/ హామీదారు(లు)	డిమాండ్ నోటీసు తేది & మొత్తం	ఆస్తి వివరణ ఫైనల్	రిజర్వు ధర	ధరావత్తు (ఈఎండి) (అర్‌పిలో 10%)	బాకీపడిన మొత్తం (14-07-2022)
Loan Code No. 00004900, విజయవాడ (బ్రాంచ్), వెంకట రావు కొరడాల (రుణగ్రహీత), లక్ష్మి కొరడాల (సహ-రుణగ్రహీత-1)	తేది: 21.01.2020, రూ.14,71,002/- (రూపాయలు పద్నాలుగు లక్షల డెబ్బై ఒక వేల రెండు మాత్రమే)	తిరుమల సాయి నగర్, వేంకటేశ్వర స్వామి టెంపుల్/ శ్రామిక్ నగర్, గుడివాడ రోడ్, మనికొండ గ్రామం, ఉంగుటూరు మండలం, కృష్ణా (పాత)-521260 వద్ద ఫేజ్-2, ప్లాట్ నం.75:: విస్తీర్ణం కలిగియున్న ఆస్తి యొక్క మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్లాటు నం.73 & 74, దక్షిణం: ప్లాట్ నం.76, తూర్పు: ఇతరుల స్థలం, పడమర: 40అ.ల వెడల్పు రోడ్డు.	Rs. 10,00,000/-, (రూ. పది లక్షలు మాత్రమే)	Rs. 1,00,000/-, (రూ. ఒక లక్ష మాత్రమే)	Rs. 20,36,021/-, (రూ. ఇరువై లక్షల ముప్పై ఆరు వేల ఇరువై ఒకటి మాత్రమే)
Loan Code No. 00005755, విజయవాడ (బ్రాంచి), వెంకటేశ్వర రావు వీర్ల (రుణగ్రహీత), లక్ష్మి సంధాంమ వీర్ల (సహ-రుణగ్రహీత 1)	తేది: 20.07.2018, రూ.24,47,941/- (రూపాయలు ఇరువై నాలుగు లక్షల నలభై ఏడు వేల తొమ్మిది వందల నలభై ఒకటి మాత్రమే)	కుమార్ పబ్లిక్ స్కూల్ దగ్గర, ఎల్ఐసి దీక్షితులు రోడ్, సమత నగర్, నూజివీడు, కృష్ణా-521201 వద్ద డోర్ నం.6-104, పవన్ రెసిడెన్సీ, 5వ అంతస్తు, ఫ్లాట్ నం.504 విస్తీర్ణం కలిగియున్న ఆస్తి యొక్క మొత్తం భాగం. సరిహద్దులు: ఉత్తరం: ఒపెన్ టు స్కై, దక్షిణం: ఒపెన్ టు స్కై, తూర్పు: ఉమ్మడి కారిడార్, పడమర: ఒపెన్ టు స్కై.	Rs. 6,00,000/- (రూ. ఆరు లక్షలు మాత్రమే)	Rs.60,000/-, అరువై వేల మాత్రమే)	Rs.38,40,183/-, (రూ. ముప్పై ఎనిమిది లక్షల నలబై వేల నూట ఎనబై మూడు మాత్రమే)

ఇ-వేలంతేది: 30-12-2022, ఉ॥11.00గం.ల నుండి మ.2.00గం.ల వరకు (ప్రతి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో), బిడ్ దాఖలుచేయుటకు చివరి తేది: 29.12.2022, సా.4.00గం.లకు ముందు.

వేలం యొక్క నియమ నిబంధనలు దిగువ విధంగా కలవు:

1. ఆస్తిని రిజర్వు ధరకు తక్కువకు విక్రయించబడదు.
2. సింగిల్ బిడ్డరు విషయంలో, బిడ్డరు/కొనుగోలుదారు తమ బిడ్‌ను రూ.10,000/-ల కనీస పెంపుదలతో నిర్వహించవలెను.
3. వేలం/బిడ్డింగ్ సర్వీస్ ప్రొవైడర్ అనగా., కంపెనీ పేరు: సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సైటు: https://www.bankeactions.com ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ విధానం" ద్వారా ప్రతినిధి పేరు: **శ్రీ ధరణి కృష్ణ,** సంప్రదించాల్సిన నంబరు: 9948182222,ను సంప్రదించవలెను.
4. ఇందు పై షెడ్యూలులో సెక్యూర్డ్ అసెట్స్ యొక్క సరైన వివరాలతోసహా జాగ్రత్తలు తీసుకోవలెను. ఈ ప్రకటనలో ఏవేని లోపాలు, తప్పుఒప్పులకు అధీకృత అధికారి జవాబుదారు కారు.
5. ఇ-వేలం అమ్మకం ప్రక్రియల్లో పాల్గొనుటలో మరియు వారి బిడ్స్‌ను సమర్పించుటకు ముందు ఇ-వేలం అమ్మకం కొరకు నియమాలు& నిబంధనల వివరాల కొరకు పోర్టల్ https://www.bankeactions.com ద్వారా ముందుకుసాగవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది మరియు ఇందు పేర్కొన్నట్లుగా పై ఆస్తిగా సంబంధిత ఆస్తి కొరకు సదరు అధీకృత అధికారిని సంప్రదించగలరు.
6. వేలం అనునది రిజర్వు ధరకు పై బడి ఒక ఇంక్రిమెంట్‌గా ప్రారంభమగును మరియు బిడ్డరుదారులు ఇందు పై చూపినట్లుగా కనీస పెంపుదల వారి ఆఫర్‌ను మెరుగుపరుచుకోవటం ద్వారా తమంతట తాముగా బిడ్‌ను మెరుగుపరుచుకోవచ్చును.
7. కెవైసి అనగా., ఎ) ఆసక్తిగల బిడ్డరుదారుల ఫోటోగ్రాఫ్ మరియు నివాస చిరునామా మరియు పాన్ కార్డు కలిగియున్న గుర్తింపు కార్డు యొక్క స్వంత ధృవీకరణ నిజప్రతిని, భారత ప్రభుత్వంచే జారీచేయబడిన పత్రం ఒరిజినల్ కాపీని సంబంధిత అధీకృత అధికారి ద్వారా వెరిఫికేషన్ కొరకు అందుబాటులో ఉంచుకోవలెను. బి) ఆసక్తిగల బిడ్డరుదారుల మొబైల్ నంబరు మరియు ఇ-మెయిల్ చిరునామాతోపాటు నిర్ణీత టెండరు ఫారాలలో పూర్తిగా పూరించిన టెండరు/ సీల్డ్ బిడ్/ఆఫర్ బిడ్‌తోపాటు "పిరమల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున సంబంధిత బ్రాంచికి 29.12.2022న లేదా ముందుగా, సా.4:00గం.లకు ముందు ధరావత్తులో 10% (ఇఎండి) యొక్క డి.డి.ని డిపాజిట్‌చేయవలెను.
8. లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను నెలకొల్పుట, అప్‌లోడింగ్ డేటా, బిడ్ దాఖలు, ఇ-బిడ్డింగ్ ప్రక్రియలో శిక్షణ మొ॥వాటిలో కావలసిన సహాయ సహకారాల కొరకు ఆసక్తిగల బిడ్డరుదారులు, సంప్రదించండి: **శ్రీ ధరణి కృష్ణ; సంప్రదించాల్సిన నంబరు: 9948182222.** హెల్ప్‌లైన్ ఇ-మెయిల్ ఐడి: https://www.bankeactions.com మరియు ఏవేని ఆస్తికి సంబంధించిన విచారణల కొరకు : పిసిహెచ్ఎఫ్ఎల్, అధీకృత అధికారి-**దుర్గ విజయ ప్రసాద్ వానచర్ల-9493330003** ని ఏదేని పనిదినముల్లో పనివేళల్లో సంప్రదించవచ్చును.
9. సంబంధిత ఏదేని ఉన్నత న్యాయస్థానం ద్వారా అమ్మకం లేదా రికవరీ ప్రొసిడింగ్ ఉన్న విషయంలో, ఏదేని తదుపరి నోటీసు ఇవ్వకుండానే అట్టి ఉత్తర్వు అనుసరించి వేలం వాయిదావేయుట/రద్దుచేయుట జరుగుతుంది మరియు అమ్మకంకు సంబంధించి వ్యక్తులు అట్టి వాయిదాలు/రద్దు మొ॥వాటిపై ఏదేని క్లెయిలు, నష్టపరిహారం లేదా ఖర్చులుకు హక్కులు కలిగియుండరు.
10. వాలిడ్ యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్ మరియు డిమాండ్ డ్రాఫ్టు ద్వారా ధరావత్తు చెల్లించిన ఆమోదం కలిగియున్న అట్టి బిడ్డరుదారులు మాత్రమే ఆన్‌లైన్ ఇ-వేలంలో పాల్గొనుటకు అనుమతించబడుదురు. అధీకృత అధికారి ఏదేని లేదా అన్ని బిడ్లను ఆమోదించు లేదా తిరస్కరించు అధికారాలను కలిగియుంటారు. తదుపరి, అధీకృత అధికారి ఏదేని కారణం చూపకుండానే వేలం ముగింపుకు ముందు ఏసమయమునైనా వేలంను వాయిదావేయు లేదా రద్దుచేయు లేదా నిలిపివేయు లేదా కొనసాగించపోవు లేదా వేలం నియమాలను మార్చు హక్కులను కలిగియుంటారు మరియు ఈ విషయంలో అతని నిర్ణయమే తుది నిర్ణయం.
11. గెలుపొందిన బిడ్డరుదారు పై క్లాజ్ 7లో సూచించిన విధానంలో అతని /ఆమె పేరున బిడ్ నాకింగ్ డౌన్ నుండి వెంటనే 24గంటల్లోగా (ఇప్పటికే చెల్లించిన ధరావత్తుతో కలిపి) కొనుగోలుచేసిన మొత్తాలలో 25%ను చెల్లించవలసి ఉంటుంది. కొనుగోలుచేసిన ధరలో మిగతా మొత్తాలను వారికి అమ్మకం ఆమోదించిన సమాచారం ఇచ్చిన 15 రోజుల్లోగా పై క్లాజ్ 7లో నిర్దేశించినట్లు దానిని చెల్లించవలెను. డిఫాల్టి విషయంలో, అప్పటి వరకు చెల్లించబడిన ధరావత్తుతో సహా అన్ని మొత్తాలు జప్తుచేయుట జరుగుతుంది.
12. అమ్మకం ధరలో కేవలం 25% మిగ్రే డిపాజిట్ చెల్లించినట్లైతే, గెలుపొందిన బిడ్డరుదారుగా అతని పేరున అమ్మకం ఆమోదం పొందుటకు అర్హత కలిగియుండరు. అమ్మకం అనునది ఇ-వేలంకు వర్తించబడు నియమాలు& నిబంధనల ప్రాతిపదికన ఉంటుంది మరియు ఈ విషయంలో సెక్యూర్డ్ క్రెడిటర్‌చే ఆమోదం ప్రాతిపదికన ఉంటుంది.
13. గెలుపొందని బిడ్డరుదారులకు ఇ-వేలం అమ్మకం ప్రక్రియ ముగింపు నుండి 3వ రోజున ధరావత్తు (వడ్డీలేకుండా) తిరిగి ఇచ్చివేయబడుతుంది.
14. ఇ-వేలం సమయంన, వేలం ముగింపు సమయంకు చివరి 5 నిమిషాల్లో వేలం వేయబడినచో, ముగింపు సమయం ఆటోమేటిక్‌గా మరో 5 నిమిషాలు పొడిగించబడుతుంది.
15. అమ్మకం అనునది పిసిహెచ్ఎఫ్ఎల్ వారి తుది నిర్ణయిం ప్రాతిపదికన ఉంటుంది. ఒకవేళ రుణగ్రహీత/హామీదారులు పూర్తి బకాయిని వేలం తేదీకి ముందు పిసిహెచ్ఎఫ్ఎల్‌కు చెల్లించినట్లైతే, అప్పుడు వేలం అమ్మకం అనునది, పిసిహెచ్ఎఫ్ఎల్ నిర్ణయంపై రదుద్దచేయబడుతుంది.
16. రిజిస్ట్రేషన్ చార్జీలు, స్టాంపు డ్యూటీ, పన్నులు మొ॥వంటితోసహా అన్ని చట్టబద్ధ బకాయిలు / అటెండెన్స్ చార్జీలు/ఇతర బకాయిలును కొనుగోలుదారుడు మాత్రమే భరించవలసి ఉంటుంది.
17. దాఖలుచేసిన బిడ్‌లో ఏదైతే పేరు ఉంటుందో అదే పేరున గరిష్ట గెలుపొందిన బిడ్డరుదారుగా అమ్మకం సర్టిఫికేట్ జారీచేయబడుతుంది.
18. ఆస్తి "ఏది ఎక్కడ ఎలా ఉన్నది అది అక్కడ అలాగే" ప్రాతిపదకిన ఇ-వేలం వేయబడు ఆస్తులకు సంబంధించి ఏవేని చార్జీలు, భారాలు, రుణభారాలు, లేదా ప్రభుత్వంకు లేదా ఏదేని ఇతర సంస్థకు ఏవేని ఇతర బాకీలుకు అధీకృత అధికారి లేదా పిసిహెచ్ఎఫ్ఎల్ బాధ్యులుకారు. ఆసక్తిగల బిడ్డరుదారు బిడ్ దాఖలుచేయుటకు ముందు ఆస్తి పన్ను, విద్యుత్ బకాయిలు మొ॥వాటి చట్టబద్ధ బకాయిలుతోసహా ఆస్తికి సంబంధించి ఇతర రెవన్యూ రికార్డులు మరియు సెర్చ్ ఫలితాలు, రుణభారాలు కు సంబంధించి వారు స్వంతంగా స్వతంత్ర విచారణ జరుపుకోవలెను మరియు తమంతట తాముగా సంతృప్తిచెందవలెను.
19. పై పేర్కొన్నట్లు ఆస్తులను 29.12.2022కు ముందు ఏదేని పనిదినమున ఉ.11గం.ల నుండి సా.3గం.ల వరకు, సంబంధిత బ్రాంచి మేనేజర్ లేదా అధీకృత అధికారి లేదా ఈ నిమిత్తం ఎంపికచేసిన ఏదేని ఇతర అధికారిని ముందస్తు అనుమతితో ఆసక్తిగల బిడ్డరుదారులు పరిశీలించుకోవచ్చును.
20. పిసిహెచ్ఎఫ్ఎల్ ఏ కారణం చూపకనే ఏదేని లేదా అన్ని బిడ్లను లేదా ఆఫర్లను ఆమోదించు/తిరస్కరించు లేదా అమ్మకంను రద్దుచేయు అధికారాలు కలిగియుంటారు.
21. ప్రచురించబడుతున్న ఈ తెలుగు అనువాద ప్రకటనలో ఏవేని తప్పులు దొర్లినట్లైతే, ఆంగ్ల వర్షన్ ప్రతిని లెక్కలోకి తీసుకోబడుతుంది. తుది నిమిషాలు మరియు క్షనాల్లో బిడ్డింగ్‌చేయుట వెండర్ భాద్యత పైననే ఏవేని లోపాలు/ల్యాప్స్ (పవర్ ఫేయిలూర్, ఇంటర్నెట్ ఫేయిలూర్ మొ॥వాటికి) సర్వీస్ ప్రొవైడర్ కాని పిసిహెచ్ఎఫ్ఎల్ కాని బాధ్యులు కారు. అట్టి పరిస్తితులను నివారించుట కొరకు బిడ్డరుదారులు బ్యాక్అప్ పవర్ సప్లై మొ॥వంటి అవసరమైన ఏర్పాట్లన్నింటిని చేసుకోవలసిందిగా మరియు విజయవంతంగా వేలంలో పాల్గొనవలసిందిగా బిడ్డరుదారులను కోరబడుచున్నది.
22. రూ.50 లక్షలు లేదా ఎక్కువగా అట్టి పరిణించిన మొత్తాలు క్రెడిట్‌చేసిన లేదా చెల్లించిన అట్టి సరాసరి మొత్తాలు ఉన్నట్లైతే, సెక్షన్ 194-1-ఎ క్రింద వర్తించునట్లుగా 1% టిడిఎస్‌ను గెలుపొందిన బిడ్డరుదారు చెల్లించవలసి ఉంటుంది. టిడిఎస్‌ను తప్పనిసరిగా ఫారం 16బిలో జారీచేయబడిన టిడిఎస్ సర్టిఫికేట్ & ఫారం 26క్యూబి నింపుట ద్వారా ఆన్‌లైన్ ద్వారా మాత్రమే చెల్లించవలెను. కొనుగోలుదారు ఇ-వేలం యొక్క 15 రోజుల్లోగా ప్రభుత్వ ఖాతాలోకి ఆదాయపన్ను డిపాజిట్‌చేసిన రుజువును సమర్పించవలెను.

రుణగ్రహీత/హామీదారు/తాకట్టుదారులకు షార్ఫసీ యాక్ట్ క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకపు ప్రకటన

వేలం తేదీకి ముందు తేదీ వరకు వర్తించు వడ్డీతోసహా పూర్తి గా సెక్షన్ 13(2) నోటీసులో పేర్కొన్నట్లుగా పూర్తి బకాయిని చెల్లించవలసిందిగా పై పేర్కొన్న రుణగ్రహీత/ హామీదారును కోరబడుచున్నది, విఫలం చెందిన ఏదైతే, ఆస్తి వేలంచేయబడుతుంది మరియు మిగతా బకాయిల కొరకు రుణగ్రహీత / హామీదారు నుండి వడ్డీ& ఖర్చులు ఏవేని ఉన్నట్లైతే వారి నుండే వసూలుచేయబడుతుంది.

తేది: 13.12. 2022
ప్రదేశం: ఏపి

సం/- అధీకృత అధికారి
పిరామల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్




మీకోసం

బెండకాయ కూర వండడానికి ముందు ముక్కలపై కొద్దిగా నిమ్మరసం పిండితే జిగురు ఉండదు.

జీవన సౌరభం

మర్యాదగా వినడం, వివేకంతో సమాధానమివ్వడం, ప్రశాంతంగా ఆలోచించడం, నిష్పాక్షికంగా నిర్ణయం తీసుకోవడం ప్రతి మనిషికీ అవసరం.

సాయం చేసే చేతులు మిన్న



అనగనగా ఒక అడవి. ఆ అడవిలో ఒకరోజు ఒక బుజ్జి కుందేలు స్నేహితులతో ఆడుతూ, ఒక గోతిలో పడిపోయింది. 'నన్ను రక్షించండి రక్షించండి' అంటూ అది అరుస్తోంది. దాని స్నేహితులు, తల్లి కుందేలు అక్కడికి చేరుకున్నా... గొయ్యి నుండి బుజ్జి కుందేలును రక్షించలేని పరిస్థితి వాటిది.

ఇంతలో ఆ మార్గం గుండా ఒక ఏనుగు వస్తూ కనిపించింది. దానిని చూసి, తల్లి కుందేలుకు ధైర్యం వచ్చింది. వెంటనే ఏనుగుతో 'గజరాజా! మా బుజ్జి కుందేలు గొయ్యిలో పడిపోయింది. పైకి రాలేకపోతున్నది. మేము రక్షించలేము. దయతలచి, మీరు దానిని గొయ్యి నుండి బయటకు తీసి రక్షించాలి' అంటూ ప్రాధేయపడింది. అప్పుడు ఏనుగు 'మీరేమీ దిగులు పడకండి, నేను బుజ్జి కుందేలుని బయటకు తీసుకొస్తా' అంది.

అలాగే గోతిలో ఉన్న బుజ్జి కుందేలును చూస్తూ 'భయపడకు, నేను నిన్ను రక్షిస్తాను, నా తొండంతో నిన్ను పట్టుకుని బయటకు తెస్తాను' అని ధైర్యం చెప్పింది. తొండం గొయ్యిలోకి దించి, దానితో బుజ్జి కుందేలును పొదివి పట్టుకుని బయటకు తీసుకు వచ్చింది. కుందేళ్లు చాలా సంతోషపడి, ఏనుగు చేసిన మేలుకు కృతజ్ఞతలు చెప్పాయి.

కొన్ని రోజుల తరువాత అడవిలో వేటగాళ్ళు పన్నిన బలమైన వలలో ఏనుగు చిక్కుకున్నది. తప్పించుకోలేక ఘీంకారం చేసింది. అది విన్న కుందేళ్లు, ఏనుగు ఏదో ప్రమాదంలో చిక్కుకున్నదని భావించి అక్కడికి చేరుకున్నాయి. వలలో చిక్కుకున్న ఏనుగును ఎలాగైనా రక్షించాలని అనుకున్నాయి. అతి కష్టం మీద, ఆ కుందేళ్ళు వలను కొరికి వల నుండి ఏనుగును విముక్తి చేశాయి. ఏనుగు కుందేళ్ళకు కృతజ్ఞతలు తెలుపుతూ, 'ఆరోజు నేను బుజ్జి కుందేలును కాపాడ్డం వల్ల మీతో స్నేహం కుదిరింది. ఇప్పుడు నేను వలలో చిక్కుకుంటే భయపడకుండా వచ్చి నన్ను కాపాడారు. మీ మేలు ఎన్నటికీ మర్చిపోను' అంటూ కృతజ్ఞతలు తెలియజేసింది.

అప్పుడు కుందేళ్లు 'గజరాజా! ఇతరులు ఆపదలో ఉన్నప్పుడు, మనకు చేతనైన సహాయం చేయాలి. ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న, అన్న మాటలు గుర్తు పెట్టుకొని మెలగాలి' అన్నాయి.

- మొర్రి గోపి, శ్రీకాకుళం జిల్లా.



కనిపెట్టండి

పిల్లలూ, ఇక్కడ ఒకే మాదిరిగా రెండు కూజాలు ఉన్నాయి. అవేమిటో కనిపెట్టండి..

నేను గీసిన బొమ్మ



కె.చందన,
8వ తరగతి,
రాయిలాపూర్,
మెదక్ జిల్లా.



పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

మెడికల్ కాలేజీలో అండర్ కవర్ ఆపరేషన్ ..!

చిరునవ్వులు చిందిస్తూ భుజాన పుస్తకాల సంచిని మోస్తూ ఆకర్షణీయమైన చుడీదార్‌లో తెల్లకోటు ధరించి ఆ వైద్య కాలేజీలో అడుగుపెట్టింది 24 ఏళ్ల షాలిని. చాలా తక్కువ సమయంలోనే స్నేహితులను సంపాదించుకున్న చలాకీ అమ్మాయి తను. క్లాసులో కంటే క్యాంటీన్‌లోనే 5, 6 గంటలు గడిపే షాలినీకి క్యాంటీన్ స్నేహితులు కూడా ఉన్నారు. అయితే కాలేజీ ప్రాంగణం, క్యాంటీన్ పరిసరాల్లో తిరుగుతున్నంతసేపూ ఆమె కళ్లు ఎప్పుడూ ఎవరినో వెతుకుతున్నట్లు వుండేవి. స్నేహితులతో మాట్లాడుతున్నట్లే ఉండేది కాని ఎవరి కోసమో ఎదురుచూస్తున్నట్లుగా అనిపించేది. ఇటీవలె కాలేజీలో సుదీర్ఘకాలంగా ర్యాగింగ్ చేస్తున్న ఓ పదిమంది విద్యార్థులను పోలీసులు అదుపులో తీసుకున్నారన్న వార్త సంచలనం కలిగించింది. ర్యాగింగ్ బాధిత విద్యార్థులు ప్రత్యక్షంగా ఫలానా వ్యక్తులని చెప్పకుండానే ఇదెలా సాధ్యమైందని కాలేజీ యాజమాన్యం, విద్యార్థులు ఆశ్చర్యపోయారు. అప్పుడే పోలీసు ఉన్నతాధికారుల నుంచి ఓ ప్రకటన విడుదలైంది. ర్యాగింగ్ చేస్తున్న విద్యార్థుల పుటేజీని రెడ్ హ్యాండెడ్‌గా తమకు పట్టించింది షాలినీ అని వారు ప్రకటించారు. ఆమె వైద్య విద్యార్థి కాదని, తమ పోలీసు కానిస్టేబుల్ అని స్పష్టం చేశారు. ఈ రహస్య ఇన్విస్టిగేషన్‌లో పాల్గొన్న మూడునెల్ల పాటు తమ మధ్యే తిరిగిన షాలినీ చౌహానా ఓ మహిళా కానిస్టేబుల్ అని తెలుసుకుని వారంతా అవాక్కయ్యారు.

మధ్యప్రదేశ్ ఇండోర్ 'మహాత్మా గాంధీ మెడికల్ కాలేజీ'లో జరిగిందీ సంఘటన. కాలేజీలో ర్యాగింగ్ తీవ్ర రూపం దాల్చిందని చర్యలు తీసుకోవాలని జులై నెలలో యూనివర్శిటీ గ్రాంట్ కమిషన్ (యుజిసి) హెల్ప్‌లైన్‌కి ఒక ఫిర్యాదు అందింది. ర్యాగింగ్ జరుగుతున్న ప్రాంతాలు, కొన్ని వాట్సాప్ లింక్‌లు, సందేశాలు ఆ ఫిర్యాదులో చేర్చారు. అయితే అనుమానితుల గురించి ఏ వివరాలు తెలియకుండానే పోలీసులు కేసు నమోదు చేశారు. ఫిర్యాదుదారులెవరూ తమ పేర్లు బయటపెట్టలేదు. ర్యాగింగ్ చేసిన వారి వివరాలూ పొందుపర్చలేదు. ఓ కానిస్టేబుల్‌ని పంపించి కాలేజీలో వాకబు చేసినా ఫిర్యాదుదారులమంటూ ఎవరూ ముందుకురాలేదు. ఇప్పుడెలా? కేసు పరిష్కారమవ్వాలంటే రహస్యంగా సమాచారం సేకరించాలి. ఎవరు చేస్తారు? ఒక రోజు, రెండు రోజులో.. వారమో.. నెలరోజుల్లోనో జరిగే పని కాదు ఇది. నెలల తరబడి అక్కడే ఉండాలి. విద్యార్థులను ఓ కంట కనిపెడుతుండాలి. వారితో మమేకమై బాధితులను, అనుమానితులను వేరు చేయాలి. అందుకోసం షాలిని వైద్య విద్యార్థినిగా లోపలికి పంపారు అధికారులు.







తనపై ఉన్నతాధికారులు ఉంచిన నమ్మకాన్ని ఏమాత్రం నీరుగార్చకుండా కాలేజీలోకి ప్రవేశించిన మొదటిరోజు నుంచి తన పని చేసుకుపోయింది. 'ప్రతిరోజూ ఐదారు గంటలు క్యాంటిన్‌లో గడిపేదాన్ని. విరామ సమయాల్లో కాలేజీ అంతా తిరిగేదాన్ని. ఎంతోమంది విద్యార్థులతో మాట్లాడేదాన్ని. ఆ సంభాషణల ద్వారానే బాధితులను, అనుమానితులను వేరుచేయగలిగాను' అంటుంది. 'నా పరిశోధన జరగడం ఒక ఎత్తయితే.. నన్నెవరూ గుర్తుపట్టకుండా ప్రవర్తించడం మరో ఎత్తు. నేను ఫలానా అని తెలిస్తే మా రహస్య ఆపరేషన్ విఫలమైనట్లే.. అందుకే చాలా జాగ్రత్తగా వ్యవహరించేదాన్ని. ఇది చాలా క్లిష్టమైన కేసు. సీనియర్లు, జూనియర్ల మధ్య జరిగిన వాట్సాప్ సంభాషణలు, సీనియర్లు ఉండే అపార్ట్‌మెంట్ల లొకేషన్ల స్క్రీన్‌షాట్లతో అనామక కేసు నమోదైంది. కాలేజీ లోపల, బయట మా పోలీసు బలగాలు మఫ్టీలో సందర్శించినా ఫలితం లేకపోయింది. ఈ పరిస్థితుల్లో విద్యార్థులతో మమేకమయ్యేలా నా యూనిఫాం మార్చుకుని వెళ్లాను. వారితో స్నేహం చేసేందుకు గతంలో నాకు, నా స్నేహితురాళ్లకు చాలా తీవ్ర స్థాయిలో ర్యాగింగ్ జరిగినట్లుగా పేర్లు మార్చి చెప్పేదాన్ని. ఆ మాటలను నమ్మి బాధిత విద్యార్థులు నాతో చాలా విషయాలు పంచుకునేవారు. నెమ్మదిగా వారి నుంచి అనుమానితుల పేర్లు రాబట్టేదాన్ని. ఒకసారి పేర్లు బయటికి వచ్చాక నా దృష్టి అంతా వారిపైనే కేంద్రీకరించాను. రహస్యంగా వారి ప్రవర్తనను పరిశీలించేదాన్ని. నాకు తెలిసిన పేర్లు రుజువు చేసుకునేందుకు మగ విద్యార్థుల్లో మమేకమై ఉన్న మా సహచర సిబ్బంది సహాయం చేశారు. అలా సేకరించిన వాటన్నింటిపై ప్రత్యక్ష నివేదిక తయారుచేసి మా ఉన్నతాధికారులకు అందించాను. అనుమానితులు అరెస్టు అవ్వడంతో నా పని పూర్తయ్యింది' అంటున్న షాలినీ, తండ్రి స్ఫూర్తితో పోలీసు శాఖలో చేరానంటుంది.

మధ్యప్రదేశ్ దేవాస్ జిల్లా బగ్లీ ప్రాంత నివాసి అయిన షాలినీ తండ్రి కూడా పోలీసు ఉద్యోగి. 2010లో ఆయన చనిపోయారు. కామర్స్ డిగ్రీ తీసుకున్న షాలినీ ఈ కేసు పరిశోధన కోసం మళ్లీ ఓ సాధారణ విద్యార్థి వలె నటించింది. ఎంతో మంది విద్యార్థులకు కొండంత అండగా నిలబడింది.

ర్యాగింగ్ వంటి విషసంస్కృతిపై ఫిర్యాదులు రావడం, చర్యలు తీసుకోవడం చాలా అరుదు. భయపడో.. బెదిరింపులకు గురయ్యో చాలామంది ఫిర్యాదు ఇచ్చేందుకు ముందుకురారు. అటువంటి క్లిష్ట సమస్యను ఎంతో చాకచక్యంగా పరిష్కరించడంలో షాలినీ చూపిన తెగువ, చొరవపై ఇప్పుడు ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

చలికాలంలో స్నానం ..



శీతాకాలంలో చాలామంది వేడినీళ్లతోనే స్నానం చేస్తారు. చల్లటి నీళ్లతో స్నానం చేయడాన్ని ఇబ్బందిగా భావిస్తారు. అయితే చలికాలంలో వేడినీటితో స్నానం చేయటం కంటే చల్లటి నీళ్లతో స్నానం చేయడమే ఉత్తమం అని నిపుణులు చెబుతున్నారు.

- శరీరంపై పడే చల్లని నీటి జల్లులు రక్తాన్ని వివిధ అవయవాలకు తరలించేలా చేస్తాయి. ధమనులు బలంగా తయారవుతాయి, రక్తపోటు తగ్గుతుంది.
- చలికాలంలో వేడి నీటి స్నానం చేస్తే చర్మం పొడిబారుతుంది. చర్మంపై మొటిమలు, దద్దుర్లు కూడా ఏర్పడతాయి. చుండ్రు సమస్యలతో కూడా ఇబ్బంది పడతారు.
- చల్లని నీరు రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. తెల్ల రక్త కణాల శాతం పెరుగుతుంది, జీవక్రియ రేటు మెరుగవుతుంది. చల్లటి నీళ్ల స్నానం శరీరాన్ని దానంతటదే వేడెక్కడానికి ప్రయత్నిస్తుంది, ఆ ప్రక్రియలో తెల్ల రక్త కణాలను విడుదల చేస్తుంది.
- అయితే చల్లటి నీళ్ల స్నానం ఆరోగ్యానికి మంచిదే అయినప్పటికీ కొంతమంది మాత్రం చల్లటి నీళ్లతో స్నానం చేయకూడదని నిపుణులు చెబుతున్నారు.
- ఎవరికైనా రోగనిరోధక శక్తి తక్కువగా ఉంటే, చల్లటి నీటితో స్నానం చేయడం మంచిది కాదు. అలాంటి వారు చల్లటి నీటితో స్నానం చేస్తే జలుబు, దగ్గు, న్యుమోనియా, గొంతులో చికాకు, జ్వరం వంటి అనేక అనారోగ్య సమస్యలకు దారితీస్తుంది. కాబట్టి, దీర్ఘకాలిక వ్యాధులు కలిగి ఉన్నవారు చల్లటి నీళ్లతో స్నానం చేయకూడదు.




విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు జులుం

- ఎంఎఎన్ఎఫ్ రద్దుపై విద్యా మంత్రిత్వ శాఖ కార్యాలయం వద్ద ధర్నా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

మౌలానా ఆజాద్ నేషనల్ ఫెలోషిప్‌ల రద్దుకు వ్యతిరేకంగా ఆందోళన చేసిన ఎస్ఎఫ్ఐ కార్యకర్తలపై ఢిల్లీ పోలీసులు జులుం ప్రదర్శించారు. వందలాది మంది విద్యార్థులను అరెస్టు చేసి, మందిర్ మార్గ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విద్యార్థులను రోడ్డుపై ఈడ్చుకుంటూ బస్సుల్లో, పోలీస్ వ్యానుల్లో కుక్కారు. విద్యార్థినుల పట్ల మగ పోలీసులు అసభ్యంగా ప్రవర్తించారు. చాలా మంది తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల చర్యలతో కొంత మంది విద్యార్థులు అక్కడికక్కడే స్పృహతప్పి పడిపోయారు. మౌలానా ఆజాద్ నేషనల్ ఫెలోషిప్ (ఎంఎఎన్ఎఫ్) పథకాన్ని రద్దు చేయడాన్ని వ్యతిరేకిస్తూ సోమవారం ఎస్ఎఫ్ఐతో పాటు ఇతర విద్యార్థి సంఘాలు విద్యా మంత్రిత్వ శాఖ ముందు ప్రదర్శన నిర్వహించాయి. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ మైనార్టీ వర్గాల విద్యార్థులు ఇతర పథకాల పరిధిలోకి వచ్చినందున ఎంఎఎన్ఎఫ్ స్కాలర్‌షిప్‌ను ఉపసంహరించుకోనున్నట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపిందని పేర్కొన్నారు. ఎంఎఎన్ఎఫ్ 2008లో బౌద్ధ, క్రిస్టియన్, ముస్లిం, పార్సీ, సిక్కు, జైన్ వంటి ఆరు నోటిఫైడ్ మైనార్టీ వర్గాల విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడానికి ప్రవేశపెట్టబడిందని, దాన్ని రద్దు చేయడంతో వారి ఉన్నత విద్య ఆశలు నాశనమవుతాయని అన్నారు. ఎంఎఎన్ఎఫ్ రద్దును వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నేతలు డిమాండ్ చేశారు. అనంతరం విద్యార్థులకు, పోలీసులకు మధ్య వాగ్వాదం జరిగింది. విద్యార్థినులతో సహా అనేక మంది విద్యార్థులను బలవంతంగా ఈడ్చుకెళ్లి పోలీసులు అరెస్టు చేశారు.



'వాల్తేరు ..'లో రవితేజ లుక్

చిరంజీవి నటిస్తున్న 'వాల్తేరు వీరయ్య' నుండి రవితేజ లుక్ విడుదలైంది. ఈ చిత్రంలో రవితేజ్ క్యారెక్టర్ పేరు విక్రమ్ సాగర్‌గా తెలుస్తోంది. బాబీ కొల్లి (కె.ఎస్. రవీంద్ర) దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్నారు. శృతి హాసన్ కథానాయికగా నటిస్తున్నారు. దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం సంక్రాంతిని కానుకగా 13 జనవరి, 2023న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

'ఆశా'లను ప్రభుత్వోద్యోగులుగా గుర్తించాలి

- 'నవరత్నాలు' ఎందుకు వర్తింపజేయడం లేదు?
- ఆశా వర్కర్స్ యూనియన్ 4వ రాష్ట్ర మహాసభలో వక్తలు

ప్రజాశక్తి- విజయనగరం ప్రతినిధి

ఆశా వర్కర్లను ప్రభుత్వోద్యోగులుగా గుర్తించాలని, ఈలోగా ఏడో వేతన సంఘం సిఫార్సుల ప్రకారం రూ.26 వేలు కనీస వేతనం చెల్లించాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. రెండు రోజుల పాటు జరగనున్న ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ 4వ రాష్ట్ర మహాసభ విజయనగరంలోని నిరంజనా నిరూలా నగర్ మల్లు స్వరాజ్యం (ఎస్.కన్వెక్షన్) ప్రాంగణంలో సోమవారం ప్రారంభమైంది. తొలుత యూనియన్ జెండాను రాష్ట్ర అధ్యక్షులు కె.పోసమ్మ ఎగురవేశారు. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద నాయకులు, ప్రతినిధులు శ్రద్ధాంజలి ఘటించారు. ఆ తర్వాత ప్రారంభమైన ప్రతినిధుల సభలో ముందుగా మల్లు స్వరాజ్యం, ఆలిండియా ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు రంజానా నిరూలా మృతికి, కరోనాతో చనిపోయిన ఆశా కార్యకర్తల మృతికి నివాళు లర్పించారు. మహాసభలో ఎపి అంగన్‌వాడీ వర్కర్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల ఆర్థిక అసమానతలు, ఆకలి చావులు రోజురోజుకూ పెరుగుతున్నాయన్నారు. కార్పొరేట్లకు పన్నులను 30 శాతం నుంచి 20 శాతానికి తగ్గించారని తెలిపారు. మరోవైపు సామాన్యులకు అందని స్థాయిలో నిత్యావసర సరుకుల ధరలు పెంచారన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఆశా కార్యకర్తలకు చెల్లిస్తున్న రూ.10 వేలు ఏ మూలకూ సరిపోయే పరిస్థితి లేదని తెలిపారు. నూతన విద్యావిధానంలో భాగంగా పాఠశాలల విలీనం అంగన్‌వాడీలను తగ్గించేందుకు దారితీస్తోందన్నారు. శ్రమ దోపిడీలోనూ, ఉద్యోగులు, కార్మికుల హక్కులు కాలరాయడంలోనూ ప్రధాని మోడీ, సిఎం జగన్ కలిసికట్టుగా పనిచేస్తున్నారని విమర్శించారు. ఈ నేపథ్యంలో కార్మికులు, ఉద్యోగులు ఐక్యంగా ఉద్యమించి వాటికి అడ్డుకట్టవేయాలని పిలుపునిచ్చారు. తొలుత పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి నవరత్నాలు తప్ప, మరేమీ పట్టడం లేదని విమర్శించారు. ఆశా, అంగన్‌వాడీ తదితర స్కీమ్ వర్కర్లకు ఆ రత్నాల్లో ఒక్కటి కూడా అమలు చేయకపోవడం దారుణమన్నారు. అభివృద్ధిని పట్టించుకోవడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు, సాగునీటి ప్రాజెక్టులు తగినన్ని ఏర్పాటు చేయడం లేదని, ఉన్న పరిశ్రమలు కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల మూతపడుతున్నాయని తెలిపారు. విద్య, వైద్య రంగాల ప్రయివేటీకరణ వల్ల పేదలు విద్య, వైద్యానికి దూరమవుతున్నారన్నారు. సిఎం జగన్ పాలనలో ప్రజాస్వామ్యధోరణి లోపించిందని, ప్రధాని మోడీ ఏకంగా రాజ్యాంగాన్ని తుంగలోకి తొక్కుతున్నారని విమర్శించారు. సభలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మి, ఉపాధ్యక్షులు బి.సుధారాణి, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.



యూనియన్ జెండాను ఎగుర వేస్తున్న ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.పోసమ్మ

ఎకరాకు రూ.10 వేల నష్టపరిహారం

- తడిసిన ధాన్యం మొత్తం కొనాలి : ఎపి రైతు సంఘం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మాండూస్ తుపానుకు దెబ్బతిన్న పంటలకు ఎకరానికి పదివేల రూపాయలు చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని, తడిసిన ధాన్యం మొత్తం ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఎపి రైతు సంఘం డిమాండ్ చేసింది. ఈమేరకు సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.కృష్ణయ్య, కె.ప్రభాకరరెడ్డి సోమవారం ప్రకటన విడుదల చేశారు. మాండూస్ తుపాను వల్ల రాష్ట్రంలో వరి, మిర్చి, పత్తి, పప్పుసెనగ, కంది, వాము, జొన్న వంటి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని తెలిపారు. అసలే వాతావరణ పరిస్థితులు, కల్తీ విత్తనాలతో ఇప్పటికే దెబ్బతిన్న రైతాంగంపై గోరుచుట్టుపై రోకటిపోటులా తుపాను నష్టం కలిగించిందని వివరించారు. కల్లాల్లో ఉన్న వరిధాన్యం తడిసిపోయిందని, అసలే తేమశాతం గోనెసంచుల కొరత, రవాణా సమస్యలతో ధాన్యం అమ్మకాలు జరగక రైతాంగం ఇబ్బంది పడుతోందని వివరించారు. తడిచిన ధాన్యం మొత్తాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

పౌరసరఫరాల కార్యాలయం వద్ద ధర్నా

వాతావరణ అననుకూల పరిస్థితుల్లో ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించి ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులు, కౌలు రైతులకు న్యాయం చేయాలని కోరుతూ ఎపి రైతు సంఘం, కౌలు రైతు సంఘం ఆధ్వర్యాన కానూరులోని పౌరసరఫరాల కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు.

జగన్ పాలనతో దెబ్బతిన్న రైతాంగం : టిడిపి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో: జగన్ పాలన ప్రారంభం కాగానే రాష్ట్ర రైతాంగం, వ్యవసాయ రంగం కోలుకోలేని విధంగా దెబ్బతిన్నాయని మాజీమంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. తుపానుతో దెబ్బతిన్న రైతులను ఆదుకోవడం చేతకాని వ్యవసాయశాఖ మంత్రి, వ్యవసాయం తెలియని ముఖ్యమంత్రే ఈ రాష్ట్రానికి పట్టిన పెద్ద దరిద్రమని వ్యాఖ్యానించారు. జూమ్ యాప్ ద్వారా సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జగన్ హయాంలో రైతుల ఆత్మహత్యల్లో రాష్ట్రం మూడోస్థానంలో ఎందుకుందని ప్రశ్నించారు.

సంకల్ప సిద్ధిపై సిఐడి మౌనం : పట్టాభి

సంకల్పసిద్ధి కుంభకోణంపై ఎపి సిఐడి విభాగం ఎందుకు స్పందించడం లేదని టిడిపి అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ప్రశ్నించారు. తెలుగు రాష్ట్రాలతో పాటు, కర్ణాటకలో ప్రకంపనలు సృష్టించిన సంకల్పసిద్ధి కుంభకోణంపై పోలీస్‌శాఖ కంటే ముందే సిఐడికి ఫిర్యాదు అందిందని విలేకరుల సమావేశంలో తెలిపారు. అయినా సిఐడి స్పందించలేదని, తనకేమీ పట్టనట్టు ప్రేక్షకపాత్రకే పరిమితమైందని పేర్కొన్నారు. సకాలంలో స్పందించి ఉంటే వేల మంది పేదలు కోట్ల రూపాయలు నష్టపోయి ఉండేవారు కాదని తెలిపారు. డిపాజిటర్లకు సిఐడి చీఫ్ సునీల్ కుమార్ సమాధానం చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు. మూడున్నరేళ్లల్లో ప్రజలకు ఉపయోగపడే ఒక్క కేసు అయినా సిఐడి ఛేదించిందా అని నిలదీశారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉందని చెప్పుకునే సిఐడి ఆర్థిక నేరస్తులను ఎందుకు కట్టడిచేయలేకపోతోందని ప్రశ్నించారు.

రుషికొండపై విషప్రచారం తగదు : గుడివాడ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో : రుషికొండలో అక్రమ నిర్మాణాలు అంటూ తెలుగుదేశంపార్టీ రోజుకొకరిని తెచ్చి దుష్ప్రచారం చేయిస్తోందని రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ విమర్శించారు. సోమవారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రుషికొండలో అక్రమ నిర్మాణాలంటూ రాష్ట్రంతో సంబంధం లేనివాళ్లతో చెప్పిస్తున్నారని అన్నారు.

పిఎల్ఎతో ఘర్షణ : భారత సైనికులకు గాయాలు

న్యూఢిల్లీ : చైనాకు చెందిన పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ(పిఎల్ఎ)తో ఈ నెల 9న జరిగిన ఘర్షణలో అనేక మంది భారతీయ సైనికులు గాయపడినట్లు సమాచారం. అరుణాచల్ ప్రదేశ్‌లోని తవంగ్‌లోని యాంగస్తే వద్ద ఈ ఘర్షణ జరిగినట్లు ది హిందూ సోమవారం వెల్లడించింది. ఈ ఘర్షణను ఒక రక్షణాధికారి కూడా ధృవీకరించారని, భారత సైనికుల కంటే చైనా సైనికులు అధిక సంఖ్యలో గాయపడ్డారని చెప్పారని పేర్కొంది. 2020 జూన్ 15న గాల్వాన్ లోయలో భారత్, చైనా సైనికుల మధ్య ఘర్షణ తరువాత ఇలాంటి సంఘటన జరగడం ఇదే మొదటిసారని తెలిపింది. ఈ ఘర్షణలో గాయపడిన వారిని గౌహతిలోని ఒక ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్లు హిందూ తెలిపింది. ఘర్షణ సమయంలో ఆ ప్రాంతంలో సుమారు 600 మంది పిఎల్ఎ సైనికులు ఉన్నట్లు సమాచారం. అరుణాచల్ ప్రదేశ్‌లో భారత్-చైనా సైనికులు మధ్య ఉద్రిక్తతలు తలెత్తడం ఇదే మొదటిసారి కాదు. అక్టోబర్ 2021లో పెట్రోలింగ్ చేస్తున్న చైనా బృందంలో కొంతమందిని భారత సైనికులు కొన్ని గంటలపాటు నిర్బంధించారు.

పాలస్తీనా టీనేజర్ కాల్చివేత

జెరూసలెం : పాలస్తీనాకు చెందిన ఒక టీనేజ్ బాలికను ఇజ్రాయిల్ దళాలు ఆదివారం కాల్చిచంపాయి. వెస్ట్‌బ్యాంక్‌లోని జెనిన్ నగరంలో 16 ఏళ్లను బాలికను ఇజ్రాయిల్ దళాలు కాల్చి చంపాయని పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వ శాఖ సోమవారం తెలిపింది. మరోవైపు, తమ దళాలు పాలస్తీనా టీనేజ్ బాలికను కాల్చిచంపిన విషయం తమకు తెలుసునని, దీనిపై సమీక్ష చేస్తున్నామని ఇజ్రాయిల్ మిలటరీ ఒక ప్రకటనలో తెలిపింది.

లాయర్ల బహిష్కరణ కోర్టు ధిక్కరణే

ప్రజాశక్తి అమరావతి

న్యాయవాదులు కోర్టు విధుల్ని బహిష్కరించడం కోర్టు ధిక్కార చర్యే అవుతుందని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు సుప్రీంకోర్టు జారీ చేసిన మార్గదర్శలను అమలు చేయాల్సివస్తుందని హెచ్చరించింది. కోర్టు విధులను బహిష్కరించే వారిపై కోర్టు ధిక్కార చర్యలు తీసుకుంటామని చెప్పింది. కోర్టు విధుల్ని బహిష్కరించబోమని రాబోయే జనవరిలో తీర్మానం చేస్తామని గుంటూరు కోర్టు న్యాయవాదుల సంఘం అడ్వొకేట్ హామీ ఇవ్వడంతో హైకోర్టు శాంతించింది.

ఎపిలో లక్షా 90 వేల వీధి వర్తకులకు స్వనిధి రుణాలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ప్రధానమంత్రి స్వనిధి పథకం కింద ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటి వరకు 1,90,433 మంది వీధి వర్తకులకు రుణాలు మంజూరు చేసినట్లు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి తెలిపారు. రాజ్యసభలో విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి బదులిస్తూ 2020-21లో 1,12,744 మందికి, 2021-22 లో 70,415 మందికి, 2022-23 లో 7,274 మందికి మొదటి దశ కింద ఒక్కొక్కరికి రూ.10 వేల రుణం మంజూరు చేసినట్లు తెలిపారు. మొదటి తీసుకున్న రుణం సక్రమంగా చెల్లించిన వారికి రెండవ దఫా రుణం కింద రూ.20 వేలు మంజూరు చేసినట్లు చెప్పారు. మూడవ దశ కింద 251 మందికి రూ.50 వేల రుణం అందించినట్లు మంత్రి తెలిపారు. వడ్డీ సబ్సిడీ కింద రూ.3 కోట్లు, క్యాష్ బ్యాక్ కింద రూ.1.65 కోట్లు లబ్ధిదారులకు అందజేసినట్లు తెలిపారు. ఈ ఏడాది డిసెంబర్ 4 నాటికి పిఎం స్వనిధి పథకం కింద రుణాల కోసం ఏపి నుంచి 4 లక్షల దరఖాస్తులు అందగా అందులో 67,404 దరఖాస్తులు అర్హత లేనివిగా గుర్తించి తిరస్కరించినట్లు తెలిపారు. 16,118 దరఖాస్తులు మంజూరు దశలో ఉన్నాయని, 29,853 మంది బ్యాంకులకు అందుబాటులో లేని కారణంగా రుణాల పంపిణీ పెండింగ్‌లో ఉన్నట్లు మంత్రి వివరించారు. పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్‌ను మిశ్రమం చేయాలన్న లక్ష్య సాధనలో 2జి (రెండో తరం) ఇథనాల్ కీలకం కానున్నట్లు పెట్రోలియం శాఖ సహాయ మంత్రి రామేశ్వర్ తెలీ వెల్లడించారు. అందుకోసం 2జి బయో ఇథనాల్ రిఫైనరీల ఏర్పాటుకు కేంద్రం ఆర్థిక సహాయం అందిస్తుందని వైసిపి ఎంపి విజయసాయి రెడ్డి ప్రశ్నకు రాతపూర్వకంగా బదులిస్తూ చెప్పారు. జన్యుపరంగా తయారైన (జిఈ) కొన్ని పంటలకే ప్రాధాన్యం ఎందుకిస్తున్నారని కేంద్రాన్ని వైసిపి ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రశ్నించారు. సోమవారం లోక్‌సభలో ఆయన మాట్లాడుతూ.. కొన్ని పంటలకే అనుమతి ఇవ్వడం వల్ల ఇతర దేశాలతో వాణిజ్య ఒప్పందాలు నిలిచిపోతున్నాయని పేర్కొన్నారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68